


నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

గురువారం
19-10-2023
పేజీలు 16

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం
శ్రీకాకుళం


## అచ్చెన్నా..అబద్ధాలు కట్టిపెట్టు!

### -నిజమేంటో అందరికీ తెలుసు-మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్



**పోలాకి, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఇకనైనా అబద్దాలు కట్టిపెడితే మంచిదని మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ హితవు పలికారు. బుధవారం ఉదయం ఆయన పోలాకిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టిడిపి కి 160 సీట్లు ఖాయం అంటూ అచ్చెన్న పెద్ద ఆశతోనే ఉన్నారని అవి గాలిలో మేడలని తేట తెల్లం కానుందన్నారు. అవినీతి కి పితామహుడు జగనే అంటూ ప్రేలాపనలు చేస్తున్న అచ్చెన్న చంద్రబాబు అవినీతిని కప్పిపుచ్చుడానికే బురద జల్లుతున్నారన్నారు. రూ.45 వేల కోట్లు దోచేసిన వ్యక్తి జగన్ అంటూ ఎల్లోమీడియా ప్రచారానే చిలకపలుకులుగా చెబుతూ మాయ చేయాలని చూస్తున్న అచ్చెన్న తీరు అందరికీ అర్థమౌతోందన్నారు. చంద్రబాబు రిమాండ్ ఖైదీగా జైలు గోడల మధ్యన ఉంటే దానికి, ప్రభుత్వానికి సంబంధమేంటని (మిగతా 2వ పేజీలో)

## విశాఖను చేజిక్కించుకునేందుకు వైసీపీ ఆరాటం?

### ఇంటింటికీ తిరుగుతున్న అధికార పార్టీ నేతలు-కార్యకర్తల ఇళ్లలో నిద్రిస్తున్న వైసీపీ నాయకులు

(యు.వి.భాస్కరరావు)



గత ఎన్నికల్లో విశాఖ సిటీని టీడీపీ పట్టుకుపోగా ఈసారైనా నగరాన్ని చేజిక్కించుకోవాలంటూ వైసీపీ ఆరాట పడుతోంది. ఎన్నికలు సమీపిస్తుండడంతో విశాఖలో పాగా వేసేందుకు అధికార వైసీపీ నేతలు ఇప్పటి నుంచే వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. గత ఎన్నికల్లో టీడీపీకి కంచుకోటగా మారిన విశాఖ జిల్లాలో వైసీపీ జెండా ఎగుర వేసేందుకు నేతలు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. 2024 ఎన్నికల్లో విశాఖ జిల్లాలోని ఏడు నియోజకవర్గాలతో పాటు ఎంపీ సీటును కూడా దక్కించుకోవాలని వైసీపీ అధినేత, సీఎం జగన్ ఎప్పటికప్పుడు సూచిస్తుండడంతో నాయకులు కూడా గట్టిగానే ప్రయత్నిస్తున్నారు. 2014, 2019 ఎన్నికల్లో విశాఖలో టీడీపీ హవాయే కొనసాగింది. ఈసారి 2024ఎన్నికల్లో అది రిపీట్ కాకుండా ఉండేందుకు నేతలు ఇంటింటికీ వెళ్తూ అధికార వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాల్ని వివరిస్తున్నారు. కొందరు నేతల్కైతే కార్యకర్తల ఇళ్లలో కూడా నిద్రిస్తూ ఈ సారి ఎలాగైనా వైసీపీనే గెలిపించాలని జనాన్ని వేడుకుంటున్నారు. వాస్తవానికి విశాఖకు సంబంధించి జగన్ ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నారు. దానికి అనుగుణంగా పార్టీ పెద్దలే స్వయంగా రంగంలోకి దిగి కేడర్‌ను ఉత్తేజ పరుస్తున్నారు.వచ్చే ఎన్నికల్లో అధికార వైసీపీ ఒంటరిగా పోటీ చేసేందుకు సిద్ధపడుతోంది. వాస్తవానికి కూడా ఆ పార్టీకి ఎవరి మద్దతూ అక్కర్లేదు. ఎందుకంటే గత ఎన్నికల్లో 175సీట్లకు గాను 151అసెంబ్లీ, 25సీట్లకు గాను 22సీట్లు సాధించి ఆధిఖ్యత సాధించింది. దీంతో (మిగతా 2వ పేజీలో)

## విశాఖలో వివాహిత హత్య

### మూడేళ్లుగా భర్తతో విబేధాలు-మరో వ్యక్తితో సాన్నిహిత్యం-హత్య అనంతరం తానూ పొడుచుకుని, కత్తిని మృతురాలి చేతిలో పెట్టేసిన నిందితుడు-కేజీహెచ్ లో చికిత్స-సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్ రవిశంకర్



**విశాఖపట్నం, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** వేరొక వ్యక్తితో సాన్నిహిత్యంగా ఉంటోందని, సహజీవనం చేస్తున్న మహిళను ప్రియుడు హత్య చేసిన ఘటన మరువక ముందే విశాఖలో దాదాపు అలాంటి సంఘటనే మరొకటి చోటు చేసుకుంది. మూడేళ్లుగా భర్తతో విభేదాలతో ఉన్న మహిళను చేరదీసి, ఆ తర్వాత కొన్ని కారణాల వల్ల (మిగతా 2వ పేజీలో)

'గ్రేటర్'లో ఇష్టానుసారం..!

## వాళ్లు అవునంటారు.. వీళ్లు కాదంటారు..!

### వాళ్లు అవునంటారు.. వీరు కాదంటారు!-నేడు జీవీఎంసీ కౌన్సిల్ 57అంశాలతో పాటు 14అనుబంధాలు కూడా-అయిన వారికే అందలం అంటున్న ప్రతిపక్షాలు-పార్టీ నేతలకు 'టీడీఆర్' అందలం!-స్థల మార్పిడి... పారిశుధ్య కార్మికులపై వైసీపీ షాడో సమావేశంలో సభ్యుల తిరుగుబాటు!ఔ-కౌన్సిల్‌లో అవునంటారా? కాదూ? అంటారా?

సూర్య ప్రతినిధి-విశాఖపట్నం)

'గ్రేటర్' కౌన్సిల్‌లో అత్యధికంగా అధికార వైసీపీ సభ్యులే... ఏమనుకున్నా, చేసేయడానికి అవసరమైన మేజార్టీ.. ఇంకేముంది? ఆ ముగ్గురు అనుకుంటే చాలు... అధికార సభ్యుల్లో మిగిలిన సభ్యులకు చెప్పకుండానే చేసేయవచ్చునట. ఎందుకంటే ఆ ముగ్గురికి పెద్దాయన అండ వుందనే (మిగతా 3వ పేజీలో)



కోర్టు ఫీజు స్టాంపు

## ధరలు తగ్గించాలి

### - న్యాయవాదులకు అందించే నిధిని పెంచాలి
### - ముక్తకంఠంతో నినదించిన లాయర్లు-శ్రీకాకుళం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ని సూర్యారావు




**శ్రీకాకుళం, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్ :** సంక్షేమ స్టాంపు నిధి రుసుం పెంపు ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో న్యాయవాదుల సంక్షేమం (మిగతా 2వ పేజీలో)

ఏటీఎంను కొల్లగొట్టిన

## అంతరాష్ట్ర ముఠా అరెస్టు

### మాటు వేసి పట్టుకున్న అనకాపల్లి టౌన్ పోలీసులు
### గంజాయిని తరలిస్తూ కొత్తూరులో చిక్కిన దుండగులు



**అనకాపల్లి రూరల్, అక్టోబర్ 18, మేజర్ న్యూస్:** ఎట్టకేలకు అనకాపల్లి పుడిమడక రోడ్లోని ఏటీఎంను చోరీ చేసిన అంతరాష్ట్ర దొంగలను అనకాపల్లి పోలీసులు బుదవారం (మిగతా 2వ పేజీలో)

టీడీపీలో బయటపడుతున్న

## అంతర్గత విభేదాలు

### -బహిరంగంగా బాహాబాహికి దిగుతున్న వైనం
### -జిల్లా స్థాయి సభ సాక్షిగా నువ్వా..నేనా?
### -మాజీ ఎమ్మెల్సీ జగదీష్ చొరవతో సద్దుమణిగిన



పార్వతీపురం, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్: మన్యం జిల్లా పార్వతీపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో అంతర్గత విభేదాలు, వర్గ పోరు రోజురోజుకు రంజుగా (మిగతా 2వ పేజీలో)

## అక్కడ అడ్మినే అన్ని పనులు!

### -సచివాలయం ఉద్యోగుల్ని డమ్మీ చేసిన అడ్మిన్
### -ఇంటి నిర్మాణానికి ప్లానింగ్ ఇప్పించేది, ఇచ్చేది అడ్మినే
### -సచివాలయం ఉద్యోగా రియల్ ఎస్టేట్ ఏజెంటా ?

**గాజువాక ,అక్టోబర్ 18, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సచివాలయాల్లో అవినీతికి అడ్డాగా నిలుస్తుంది.అక్కడ ఇంటి నిర్మాణాలు చేసుకోవాలన్న జీవీఎంసీ అనుమతి అక్కర్లేదు, సచివాలయం ప్లానింగ్ సెక్రెటరీ అనుమతులు అసలు అక్కర్లేదు ఆ అడ్మిన్ అనుమతులు ఉంటే (మిగతా 8వ పేజీలో)



# అచ్చెన్నా..అబద్ధాలు కట్టిపెట్టు!

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నించారు. చంద్రబాబును సీఐడీ అరెస్టు చేసిందని, ఈ కేసులో అంతకుముందే ఈడీ, జీఎస్టీ, ఆదాయపన్ను శాఖ విచారణ చేపట్టి అవినీతి జరిగిందని తేల్చిన తర్వాతే సీఐడీ తన విచారణను చేపట్టిందని గుర్తుచేశారు. ఆ క్రమంలో సీఐడీ చంద్రబాబును అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెడితే.. ఏసీబీ న్యాయస్థానం రిమాండ్ విధించిందని తెలిపారు. ఏ తప్పు చేయకపోయినా అక్రమంగా అరెస్ట్ చేశారు అంతా చెబుతున్న అచ్చెన్నకు బాబు కేసులు ఏసీబీ కోర్టుల్లో, హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో ఉన్నాయని, అక్కడ విచారణ సాగుతోందని వివరించారు. అసలు ఏ ఆధారాలూ లేకుండా బాబుని జైలులో ఎందుకు ఉంచుతారని ప్రశ్నించారు. ఎన్ని చేస్తున్నా బెయిల్ రాకపోవడానికి కారణం వెనుక టీడీపీ నేతలు ఆలోచించాలని ఆయన సూచించారు. ఏ ఆధారాలు లేకుండా బాబుని జైలులో ఎందుకు ఉంచుతారని ప్రశ్నించారు. వాస్తవాలు అన్నీ ఇలా ఉంటే చంద్రబాబు మీద వైసీపీ కక్ష అంటూ అచ్చెన్న, మిగిలిన టీడీపీ నేతలు అర్థంపర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని కృష్ణదాస్ మండిపడ్డారు. పేదలకు మేలు చేసే ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమని, ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసిన ఏకైక ప్రభుత్వం తమదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ముద్దాడ బైరాగి నాయుడు, కనితి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# విశాఖను చేజిక్కించుకునేందుకు వైసీపీ ఆరాటం?

(మొదటి పేజీ తరువాయి)

ఆ పార్టీ నేతలు తరచూ తాము ఎవరి మద్దతూ లేకుండానే ఒంటిరిగానే బరిలోకి దిగుతామని చెబుతూ వచ్చారు. రాష్ట్రంలోని అన్ని స్థానాల్నీ ఎందుకు గెలవలేం (వైనాట్ 175) అనుకుంటూ 175 నినాదాన్ని సీఎం జగన్ తెరమీదకు తెచ్చారు. నేతలు కూడా అదే నినాదంతో ముందుకు వెళ్తున్నారు. వాస్తవానికి సీఎం జగన్ దసరా నుంచి విశాఖ నుంచే పరిపాలన సాగించాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ తర్వాత డిసెంబర్‌కు వాయిదా వేసుకున్నారు. ఈ నేపథ్యంలో విశాఖ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో వైసీపీ జెండా ఎగురవేయాలని గట్టి పట్టుదలతో ఉన్నారు. ఇందులో భాగంగానే ఇప్పటికే ఉత్తరాంధ్రా రీజినల్ కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి తరచూ ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ విశాఖ పట్ల శ్రద్ధ వహిస్తున్నారు. ఏ నియోజకవర్గాన్నీ వదలకుండా విస్తృత పర్యటనలు చేస్తూ సలహాలు, సూచనలు ఇస్తూ వస్తున్నారు. కార్యకర్తల్ని ఉత్తేజ పరుస్తున్నారు.

స్పష్టమైన ఆదేశాలు

ఏపీలో ఇప్పటికే 'గడప%--%గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంతో గత కొద్ది నెలలుగా ప్రజల మధ్యనే ఉంటూ వైసీపీ నియోజకవర్గం ఇన్‌చార్జులు వివిధ ప్రచార కార్యక్రమాలు చేస్తున్నారు. పార్టీ నుంచి కూడా స్పష్టమైన ఆదేశాలొచ్చాయంటున్నారు. ప్రజల మధ్య ఉన్నవారికే సీట్లు అంటూ ఆ పార్టీ అధినేత కూడా చెబుతూ వస్తున్నారు. ప్రజా ప్రతినిధులంతా ప్రజల్లోనే ఉంటూ వారి సమస్యలు, ఇబ్బందుల్ని తెలుసుకుంటేనే మనపై నమ్మకం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి జగన్ చెబుతున్న మాట. ఇందుకోసం అనేక కార్యక్రమాల్ని కూడా రూపొందించారు. ఈ కారణంగా ఎవరు జనంలో తిరుగుతున్నారు? మరెవరు పార్టీ కార్యక్రమాల పట్ల అనాసక్తి ప్రదర్శిస్తున్నారన్నది నివేదికల ఆధారంగా సీఎం జగన్ తెలుసుకుంటున్నారు. పక్కా ప్రణాళికతో అమలు చేస్తున్న గడప%--%గడపకు కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసుకుని చివరి దశకు చేరుకుంది. ఇప్పుడు ఏపీలో తాజాగా మరో రెండు కార్యక్రమాల ద్వారా నేతలంతా ప్రజల్లోకి వెళ్లి వారితో మమేకమయ్యేలా ప్లాన్ చేశారు. వీటిలో ఇప్పటికే 'జగనన్న సురక్ష' కార్యక్రమం మొదలైంది. ఈ కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య కార్యకర్తలు 45రోజుల పాటు ఉచితంగా వైద్య పరీక్షలు చేస్తారు. అంతే కాకుండా ఈ నెల 11 నుంచి 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని రూపొందించారు. వీటి విధి విధానాలు కూడా దాదాపుగా పూర్తయ్యాయి. ఇందుకోసం వలంటీర్లు, వార్డు కన్వీనర్లు, గృహ సారథుల్ని కూడా సిద్ధం చేస్తున్నారు. వీరితో పాటు నియోజకవర్గంలోని నాయకులంతా కూడా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలతో పాటు వాటి ప్రయోజనాల్ని, ప్రతిపక్ష పార్టీ చేస్తున్న దుష్ప్రచారాల్ని కూడా ప్రజలకు వివరించాలని వైసీపీ నిర్ణయించింది. రానున్న ఎన్నికల్ని దృష్టిలో పెట్టుకుని విశాఖతో పాటు ఉత్తరాంధ్రలోని అన్ని జిల్లాల్లోనూ వైసీపీ జెండా ఎగుర వేసేందుకు పార్టీ అధిష్టానంతో పాటు ఉత్తరాంధ్ర రీజనల్ కో%--% ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి విస్తృతంగా కృషి చేస్తున్నారు. ప్రతి నియోజకవర్గంలోనూ సమన్వయకర్తలతో సమావేశాలు నిర్వహించి ఆయా నియోజకవర్గాల్లోని వార్డ్ కార్పొరేటర్లు, లోకల్ లీడర్లను కలుస్తూ వ్యూహాలు రచిస్తున్నారు. ఈసారి ఎలాగైనా విజయం దక్కించుకోవడానికి క్యాడర్‌ను ఆయన అన్ని రకాలుగా సమాయత్తపరుస్తున్నారు.

# విశాఖలో వివాహిత హత్య

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం హత్య చేసిన ఘటన ఇది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అరిలోవలోని టీఎస్ఆర్ కాలనీకి చెందిన ఎస్.సుజాత (35)నగరంలోని ద్వారకానగర్ థర్డ్ లైన్ లో ఉన్న ఓ విద్యా సంస్థలో అటెండర్ గా పనిచేస్తోంది. ఆమెకు భర్త, బాబు, పాప ఉన్నారు. మూడేళ్లుగా భర్తతో వేరుగా ఉంటోంది. ఈ క్రమంలో పిన్నింటి ఉమా మహేశ్వరరావు (30) అనే వ్యక్తితో సాన్నిహిత్యంగా ఉంటోంది. వీరిద్దరి మధ్య ఏమైందో ఏమో కానీ బుధవారం సాయంత్రం సుజాత పనిచేస్తున్న కార్యాలయానికి ఉమామహేశ్వర రావు వచ్చి నీతో మాట్లాడాలి బయటకు రా అని ఆమెను పిలిచాడు. ఆమె బయటకు వచ్చిన కొద్ది సేపటికే ఆయన తన వెంట తెచ్చుకున్న కత్తితో సుజాతను పొడిచి చంపేశాడు. ప్రైవేట్ విద్యాసంస్థ ఐదో అంతస్తులో జరిగిన ఈ సంఘటనలో సుజాత అక్కడికక్కడే మృతి చెందింది. అనంతరం ఉమా మహేశ్వర రావు కూడా కత్తితో కాస్త పొడుచుకున్నాడు. అనంతరం కత్తిని ఆమె చేతిలో పెట్టినట్టు పోలీసులు గుర్తించారు. ఉమామహేశ్వరవును కేజీహెచ్ కు తరలించగా ప్రస్తుతం ఆయన పరిస్థితి బాగానే ఉందని వైద్యులు తెలిపారు. అయితే ఉమా సుజాతను ఎందుకు హత్య చేయాల్సి వచ్చింది అన్నది ఇంకా తెలియరాలేదు. ఉమా పూర్వాపరాల్ని కూడా ద్వారకా పోలీసులు ఆరా తీస్తున్నారు. సంఘటనా స్థలానికి నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ రవి శంకర్ అయ్యనార్ సందర్శించి స్థానికులతో మాట్లాడారు. సుజాత మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కేజీహెచ్ కు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్టు ద్వారకా పోలీసులు తెలిపారు.

## కోర్టు ఫీజు స్టాంపు ధరలు తగ్గించాలి

(మొదటి పేజీ తరువాయి)

విషయంలో రాజీలేని పోరాటం చేస్తామని జిల్లాలోని బార్ అసోసియేషన్ల న్యాయవాదుల ప్రతినిధులు ముక్తకంఠంతో నినదించారు. జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు, న్యాయశ్రీ అవార్డు గ్రహీత ఎన్ని సూర్యారావు ఆధ్వర్యాన బుధవారం జిల్లాలోని బార్ అసోసియేషన్ల న్యాయవాద ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ సంక్షేమ నిధి స్టాంపు రుసుం పెంపును వ్యతిరేకించారు. ప్రస్తుతం న్యాయవాదులకు ఆపద సమయంలో చెల్లిస్తున్న రూ.నాలుగు లక్షలను కనీసం రూ.20 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ మొత్తాన్ని పెంచకుండా ఒక్క సంక్షేమ నిధి స్టాంపు రుసుము పెంపు సరికాదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో న్యాయవాదులు విధులు బహిష్కరించి ఉద్యమాలు చేస్తున్నారన్నారు. సంక్షేమ నిధి స్టాంపు రుసుము పెంపుతో పాటు న్యాయవాదులకు ఇస్తున్న ఆపత్కాల పరిహారాన్ని పెంచాలని కోరారు. సంక్షేమ నిధి స్టాంపు రుసుము పెంపు న్యాయవాదులకు ఆర్థిక భారంగా బారుతుందన్నారు. అలాగే రాష్ట్ర బార్ కౌన్సిల్ లావాదేవీలను ఎప్పటికప్పుడు జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులకు తెలపాలని డిమాండ్ చేశారు. అనంతరం రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ గేదెల వాసుదేవరావు మాట్లాడుతూ వివిధ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సూచనలను, డిమాండ్‌ను ఈ నెల 21న జరగనున్న రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్లతో నిర్వహించిన సమావేశంలో చర్చిస్తానన్నారు. ఈ సమావేశంలో టెక్కలి బార్ అసోసియేషన్ అధ్యక్షులు వివేకానంద, కోటబొమ్మాళి అధ్యక్షులు డి నర్సింహమూర్తి, ఆమదాలవలస అధ్యక్షులు కె. విజయలక్ష్మీ, పాలకొండ అధ్యక్షులు టి సత్యంనాయుడు, రాజాం బార్ కార్యదర్శి రవి, శ్రీకాకుళం బార్ అసోసియేషన్ ప్రతినిధులు పొన్నాడ రాము, గంగుల భాస్కరరావు, హరిప్రియ, ఎ లక్ష్మీనారాయణ, భవానీ ప్రసాద్, సీనియర్ న్యాయవాదులు బి ఫల్గునరావు, కె. వానకష్ణచంద్, కూన అన్నంనాయుడు, సనపల హరి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో బయటపడుతున్న అంతర్గత విభేదాలు

(మొదటి పేజీ తరువాయి)

తయారవుతుంది. గత రెండు దశాబ్దాలుగా పార్టీ కార్యాలయం మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ ఆధ్వర్యంలో కొనసాగుతూ అధికారంలో ఉన్న, విపక్షంలో ఉన్న ఇన్చార్జులు ఆయన కనుసన్నలోనే కార్యక్రమాలు చేస్తూ ముందుకు పోతుండడం పరిపాటి. ఆ క్రమంలో జగదీష్ మాట హీరోదారింగా ఉంటూ కార్యక్రమాలు జరిగేవి ఇటీవల ఆయన పట్ల వ్యతిరేక భావం కలిగిన కొంతమంది పార్టీ ఆఫీసుకు దూరంగా ఉంటూ కార్యక్రమాలకు తుమ్మ కొట్టడం తెలిసిన విషయమే. అందులో పార్టీ సీనియర్లు కొంతమంది కౌన్సిల్ సభ్యులు కూడా ఉండటం గమనార్హం. పరిస్థితి ఇలా ఉండగా నియోజకవర్గానికి టిడిపి ఇన్చార్జిగా కొత్త వ్యక్తి బోనాల విజయ్ చంద్రను అధిష్టానం నియమించింది. అదే అదునుగా అప్పటివరకు ఎమ్మెల్సీకి దూరంగా ఉన్న కొంత క్యాడర్ అనుకోకుండా ఇన్చార్జి చెంతకు చేరి పార్టీ కార్యక్రమాల్లో హుషారుగా పాల్గొనడం పనిలో పనిగా ఆధిపత్య పోరుకు ప్రయత్నించడం జరిగింది. బయటపడినప్పటికీ దీన్ని ఎమ్మెల్సీ వర్గీయులు జీర్ణించుకోలేకపోవడం అవకాశం దొరికినప్పుడల్లా పెద్దలు చెవిలో జోరీగల్లా అటు ఇటు మాటలు చెబుతూ ఇరు వర్గాల మధ్య దూరం పెంచుకు రావడం సహజంగా మారింది. ఇదే విషయమై ఇటీవల ఇన్చార్జి వెనుక ఉన్న నాయక త్రయం, మరో వర్గం మధ్య కార్యాలయం సాక్షిగా తాడోపేడో వరకు వాదోపవాదాలు వెళ్లడం పార్టీలో అంతర్గత విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి అన్న సంకేతాలను స్పష్టం చేశాయి.ఆ సందర్భంగా పార్టీ ఇంచార్జ్ కార్యాలయం రాకుండా తన నివాసం నుండి కార్యక్రమాలను హాజరు కావడంపై గతంలో ఉన్న సాంప్రదాయానికి అతీతులు కారని కొంతమంది నాయకులు నిలదీయడం తెలిసిందే. అప్పుడు కూడా మాజీ ఎమ్మెల్సీ పార్టీ పెద్ద ఇరు వర్గాలను సముదాయించి విభేదాలను పక్కన పెట్టాలని పార్టీ అభివృద్ధికి అధికారంలోకి రావడానికి కృషి చేయాలని పిలుపునివ్వడంతో సద్దుమణిగింది. అంతా బాగుంటుందన్న తరుణంలో బుధవారం టిడిపి జిల్లా స్థాయి విస్తృత సమావేశం వేదికగా మరోమారు ఇరువర్గాల మధ్య విభేదాలు బహిర్గతమయ్యాయి. గత నుండి పార్టీ పట్ల చిత్తశుద్ధితో ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం కష్టపడ్డ వారికి కొత్తగా వచ్చిన నాయకులు విలువనివ్వడం లేదని కనీసం పట్టించుకోవడం లేదన్న అక్కతో బహిరంగంగానే విమర్శల చేయడంతో ఒకసారిగా పరిస్థితి ఉద్రిక్తతకు దారితీసింది. ఒకానొక దశలో నువ్వు ఎంత అంటే నువ్వు ఎంత అన్న స్థితికి రావడంతో మళ్లీ మరో మారు మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ జ్వరం తీసుకుని ఇరువర్గాల వారిని సముదాయించడంతో విభేదాలు టీ కప్పులో తుఫాను మాదిరి సద్దుమణిగాయి.

# అంతరాష్ట్ర ముఠా అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

మాటు వేసి పట్టుకున్నారు. గంజాయి రవాణా చేస్తూ పట్టుబడి మరో ఏటీఎం కొల్ల గొట్టేందుకు సిద్ధమై పోలీసుల తనిఖీలో పట్టుబడి నేరాన్ని ఒప్పుకున్నారు. వివరాల్లోకి వెళితే... ఈ ఏడాది మే నెల 27 వ తేదీ రాత్రి అనకాపల్లి - పూడిమడక రోడ్ లో ఉన్న ఎస్బిఐ ఏటీఎంను గుర్తు తెలియని వ్యక్తులు గ్యాస్ కట్టర్ తో కట్ చేసి ఏటీఎం లో ఉన్న రూ.15,17,300/- ను అపహరించారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా సాంకేతిక పరమైన సాక్ష్యాలను, దేశవ్యాప్తంగా ఈ తరహా దొంగతనాలు చేసే నేరస్తుల వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తూ ఉండగా, దర్యాప్తు అధికారికి రాబడిన సమాచారం ఆధారంగా బుధవారం ఉదయం 11 గంటల సమయంలో కొత్తూరు జంక్షన్ వద్ద దర్యాప్తు అధికారి, తమ పోలీస్ సిబ్బందితో మధ్యవర్తుల సమక్షంలో వాహన తనిఖీలు చేస్తుండగా ఎలమంచిలి వైపు నుండి అనకాపల్లి వైపు వస్తున్న హెచ్ ఆర్ 73 ఏ 3526 నెంబరు గల లారీ ను అనుమానంతో ఆపి అందులో ఉన్న 5 గురు వ్యక్తులను పట్టుకుని వారిని మధ్యవర్తుల సమక్షములో వివరములు అడుగగా భయపడుతూ వారు తమ లారీలో గంజాయిను తరలిస్తున్నామని చెప్పగా అంతట లారీ ను క్షుణ్ణముగా తనిఖీ చేయగా సదరు లారీ లో ఏటీఎం కొల్ల గొట్టేందుకు అవసరమైన సామాగ్రిని గుర్తించారు. అవి ఒక ఆక్సిజన్ సిలిండర్, ఒక చిన్న గ్యాస్ సిలిండర్, ఒక గ్యాస్ కట్టర్, సుమారు 16 మీటర్ల పొడవు కలిగిన నీలం ఎరుపు రంగు గల గ్యాస్ పైప్, రీడింగ్ మీటర్‌తో ఉన్న ఒక గ్యాస్ రెగ్యులేటర్, ఒక చిన్న గ్యాస్ రెగ్యులేటర్, ఒక ఐరన్ కట్టింగ్%ఞ% గ్రైండింగ్ మెషిన్, ఒక ఆరెంజ్ కలర్ సేఫ్టీ బెల్ట్, పిస్టల్ ను పోలిన లైటర్-1, ఒక సుత్తి, ఒక బ్లాక్ స్ప్రే బాటిల్, 5 సెల్ ఫోన్లు, ఖాళీ బ్యాంక్ చెక్కులు-2, పేపర్ లోడు ఉన్న లారీ బేరింగ్ నెం. హెచ్ ఆర్ 73 ఏ 3526,

నగదు-26,000, గంజాయి 22 కేజీ లు ఉన్నాయి. పోలీసుల విచారణలో సుమారు ఇప్పటికీ 6 నెలల క్రితం అనకాపల్లి లో ఏటీఎం ను పై గ్యాస్ కట్టర్స్ ఇతర సామాన్లతో బ్రేక్ చేసి అందులో ఉన్న రూ.15,17,300/- ను దొంగలించుకు పోయినట్లు, దానికి గాను ఎవ్వరికీ అనుమానం రాకుండా ఎలమంచిలిలో ఒక తవేర వాహనమును దొంగిలించి దాని ద్వారా అనకాపల్లి వచ్చి ఏటీఎం ను బ్రేక్ చేసి దొంగతనం చేసి అక్కడ నుండి నక్కపల్లి దగ్గర లో టోల్ గెట్ వద్దకు వెళ్ళి అక్కడ తవేరా వాహనమును వదిలేసి అక్కడ నుండి వెళ్లిపోయామని ఒప్పుకున్నారని మీడియా సమావేశంలో పోలీసులు తెలిపారు. విశాఖ ఏజెన్సీ కు చెందిన గంజాయిను గుర్తు తెలియని వ్యక్తుల ద్వారా 22 కే జీ లు కొని, దగ్గరలో ఏదైనా ఏటీఎం దొంగతనము చేద్దామని వస్తుండగా పోలీస్ వారికి దొరికిపోయామని తమ నేరాన్ని అంగీకరించారని తెలిపారు. అనంతరం అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టు కు తరలించారు.

నేరస్తుల వివరములు.

ఆరిఫ్ ఖాన్ %S/O% ఫజరుద్దీన్, 28 సంవత్సరాలు, ముస్లిం, లారీ డ్రైవర్, ఇంటి నెం-123, బురాకా, హతిన్(251), హతిన్, వార్డ్ నం. 5, పల్వాల్ జిల్లా, హర్యానా రాష్ట్రం. మొహమ్మద్ ముస్తఫా %S/O% నూర్ మహ్మద్, 23 సంవత్సరాలు, ముస్లిం, లారీ డ్రైవర్, %H.No%.34, మెయోలీ విలేజ్, ఖుర్ద్, నుహ్ తహసిల్, %చీఖం% పోలీస్ స్టేషన్ పరిధి. మేవాత్, హర్యానా రాష్ట్రం. షారుఖ్ ఖాన్ %S/O% సహబుద్దీన్, 23 సంవత్సరాలు, ముస్లిం, ముఖేష్ డెయిరి %R/O% పినంగ్వా విలేజ్, ఎన్యూహెచ్ తహసిల్, మేవాట్, హర్యానా రాష్ట్రం. ఆఖిల్ ఖాన్ %S/O% హుస్సేన్ ఖాన్, 22 సంవత్సరాలు, ముస్లిం, హోటల్ సర్వర్, మోహల్లా అద్వారి, ఉటావర్ (278) పల్వాల్ జిల్లా, హర్యానా రాష్ట్రం. శంషేర్ S/O% ఫజురుద్దీన్, 45 సంవత్సరాలు, ముస్లిం, మేవాత్ ధాభా యజమాని కమ్ డ్రైవర్, గుర్నర్ గ్రామం, హతిన్ తహశీల్, పల్వాల్ జిల్లా, హర్యానా రాష్ట్రం.

# రాష్ట్ర ప్రభుత్వం అములు చేసిన జగనన్న ఆరోగ్య సురక్షను ప్రజలు సద్వినియోగం

ఎం.పి.పి.రాంబాబు.

పద్మనాభం, అక్టోబర్18,మేజర్,న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అములు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని పద్మనాభం ఎంపీపీ.కె.రాంబాబు అన్నారు. మండల వైసీపీ అధ్యక్షుడు కె.లక్ష్మణరావు ఆధ్వర్యంలో కోరాడ గ్రామంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో రాంబాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సురక్ష ద్వారా ప్రముఖ వైద్యులను పల్లెలకు తీసుకొచ్చి కార్పొరేట్ వైద్యసేవలను అందించిన ఘనత జగనకే దక్కుతుందని ఆయన అన్నారు. పార్టీ అధ్యక్షుడు లక్ష్మణరావు మాట్లాడుతూ సమాజంలో అత్యంత విలువైన ,వైద్య,విద్య రంగాలను ప్రజల ముంగిటకు సి.ఎం.జగన్ తీసుకొచ్చారని ఆయన అన్నారు. ఈ సురుక్ష వల్ల పేదప్రజలు ఆరోగ్యం బాగుపడుతుందని ఆయన అన్నారు. అయితే భీమిలి ఎమ్మెల్యే



అవంతి శ్రీనివాసరావు కార్యక్రమానికి హాజరు కాకపోవడంతో నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు నిరుత్సాహ పడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ మంజుభార్గవి, రేవిడి ఎం.పి.టీ.సీ.సూరప్పడు, నాయకులు, ఎంపిడిఒ.విజయకుమార్, వైద్యులు , ఆశా కార్యకర్తలు, కార్యదర్శి శ్రీనివాసరావు అంగనవాడీ సింబ్బది పాల్గొన్నారు.

# క్రీడా స్ఫూర్తికి నిలయంగా భీమిలి కేజీబివి పాఠశాల

- ప్రిన్సిపాల్ గంగా కుమారి



భీమునిపట్నం, అక్టోబర్ 18, మేజర్ న్యూస్ : భీమిలి కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాల క్రీడా స్ఫూర్తికి నిలయంగా నిలుస్తుందని, విద్యార్థులకు క్రీడలలో ప్రత్యేక తర్ఫీదు నివ్వడంతో అనేక విజయాలు పాఠశాల సొంతం చేసుకుందని ప్రిన్సిపాల్ గంగా కుమారి తెలియజేసారు. గుంటూరు జిల్లా, మేడికొండూరు మండలం, జిల్లా పరిషత్ పాఠశాలలో ఈనెల 16,17 తేదీలలో జరిగిన అండర్ 14 సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి టెన్నీస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ లో భీమిలి కస్తూరిభా గాంధీ బాలికలు విన్నర్ గా నిలిచి పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చారని అన్నారు. ఈ సందర్భంగా పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు ప్రిన్సిపాల్ గంగా కుమారి అభినందనలు తెలియజేసారు. బెస్ట్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ గా ఇదే పాఠశాలకు చెందిన బి. ప్రవల్లిక ఎంపిక కావడం మరొక విశేషమని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలలో కూడా పిఈటి వై. వరలక్ష్మి ఆధ్వర్యంలో ప్రత్యేక కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో క్రీడలు ద్వారా కూడా మంచి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. అందుకే విద్యార్థులకు స్పోర్ట్స్ లో ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసి పిఈటి పర్యవేక్షణలో పెడుతున్నామని అన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో పాఠశాల ఉపాధ్యాయులు కూడా ఉన్నారు.

# ప్రజలు అందరూ ఆరోగ్యంగా ఉండాలనే సి ఎం జగన్ ధ్యేయం

యలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు



అచ్యుతాపురం అక్టోబర్ 18 మేజర్న్యూస్:యలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం మండలం నునపర్తి సచివాలయం పరిధిలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమని శాసనసభ్యులు యు.వి రమణమూర్తి రాజు (కన్నబాబు) మరియు మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ) ప్రారంభించారు ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రాథమిక వైద్య పరీక్షల ద్వారా అనారోగ్య సమస్యల్ని గుర్తించి వారికి ఉచితంగా వైద్యం మరియు మందులు అందించడంతో పాటు రోగులకు సలహాలు సూచనలు ఇస్తారు కావున ప్రజలు అందరూ ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ లు డాక్టర్ విజయ్ ఎమ్ ఓ సి హెచ్ సి యలమంచిలి, డాక్టర్ కళ్యాణి వి ఎమ్ ఓ పి హెచ్ సి హరిపాలెం, డాక్టర్ బావాని జనరల్,మండల ప్రజా ప్రతినిధులు మండల ఎమ్ పి పి కోన సంధ్యా బుజ్జి, జెడ్ పి టి సి లు లాలం రాంబాబు, నర్మల కుమార్, దేశంశెట్టి శంకర్రావు, పి ఎ సి ఎస్ శెట్టి నాగేశ్వరరావు, సర్పంచ్ చుక్కా అనురాధ,యాండ్రా పైడిరాజు, అధికారులు ఎమ్ ఆర్ ఓ శ్రీనువాసరావు, ఎమ్ పి డి ఓ విజయలక్ష్మి,ఎఓ కృష్ణ, ఎస్ఐ సన్యాసి నాయుడు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోండి.



దుంబ్రిగుడ అక్టోబర్18,మేజర్,న్యూస్: - రాష్ట్ర ప్రభుత్వం అములు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగ పరుచుకోవాలని స్థానిక ఎమ్మెల్యే ఫాల్గుణ చెప్పారు. మండలంలోని కించుమండ ఆశ్రమ పాఠశాలలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంప్ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మెడికల్ క్యాంప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నిరుపేదలైన ప్రతి ఒక్కరికి మంచి వైద్యం అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ మెడికల్ క్యాంపులో వ్యాధులతో బాధపడుతున్న వారు పాల్గొని వైద్య సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జడ్పిటిసిలు బి ఈశ్వరి, సిహెచ్ జానకమ్మ, స్థానిక సర్పంచ్, ఎంపిటీసీ, వైద్యాధికారులు విజయ్ కుమార్, ప్రేమ, పి రాంబాబు, హెల్త్ అసిస్టెంట్ సంజీవ్ ,వైసిపి సీనియర్ నాయకులు ఎం శ్రీరాములు, బి సింహాచలం మండల అధ్యక్షుడు మల్లేశ్వరరావు, సర్పంచ్ నాగేశ్వరరావు, వైసీపీ మండల కన్వీనర్ గణపతి , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా 200 మందికి వైద్యం



వి మాడుగుల అక్టోబర్ 18 మేజర్ న్యూస్: మాడుగుల మండలంలోని పొంగలిపాక గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో కేజే పురం కింతలి పీ.హెచ్.సి లకు సంబంధించిన వైద్యులు ఆరోగ్య సిబ్బంది అంగన్వాడి సిబ్బంది పాల్గొని వైద్యశాల అందించారు. అలాగే మాడుగుల వైస్ ఎంపీపీ రాజారాం ,పొంగలి పాక సర్పంచ్ నాయిని సత్యనారాయణ ,మాజీ ఎంపీటీసీ ఉందూరు దేవుడు తదితరులు పాల్గొని పర్యవేక్షించారు.

# వాళ్లు అవునంటారు.. వీళ్లు కాదంటారు..!

(మొదటి పేజీ తరువాయి)

వుండట. కొన్ని అంశాలపై తెరవెనుక ఎన్ని బేరాలు పెట్టుకున్నా... ఆ బేరాలు నేపధ్యంలో కౌన్సిల్ ఆమోదింపుచేసేందుకు ఉవ్విళ్ళూరుతున్నట్లు స్వపక్షంలో వున్న పలువురు చెప్పుకోవడం విశేషం. కౌన్సిల్‌కు ముందు అధికార వైసీపీ ఏర్పాటు చేసుకున్న షాడో సమావేశంలో పలువురు సభ్యులు ఆ ముగ్గురికి ఎదురుతిరిగారట. ఇష్టానుసారంగా చేస్తున్న పలు వ్యవహారాలపై ఎదురు ప్రశ్నలు వేయడమే కాదు... ఇలాగైతే కౌన్సిల్‌లో తామే విపక్షంగా మారుతామంటూ కొందరు సభ్యులు స్పష్టంచేశారట. షాడో సమావేశంలో ఎదురుతిరగడంతో.. ఎదురుతిరిగిన సభ్యులను బుజ్జగించేందుకు ఆ ముగ్గురు నానా తిప్పలు పడినట్టు తెలుస్తోంది. బుధవారం ఉదయం నుంచీ కూడా ఆ బుజ్జగింపుల పర్వం కొనసాగినట్టు తెలుస్తోంది. అయితే... గురువారం జరిగిన స్థలం మార్పిడి అంశంతో పాటు పారిశుధ్య కార్మికులను దొడ్డిదారిన నియామకం చేయడంపై 'ఊ.. అంటారా? కాదంటారా?' అనేది తెలియాల్సి వుంది. ఒకవేళ.. ఆ కౌన్సిల్ సమావేశంలో ఆ ముగ్గురు నడిపిన వ్యవహారాన్ని సమర్ధిస్తే... షాడో సమావేశంలో ప్రశ్నించిన సభ్యులు కూడా అవినీతి మరకలు అంటించుకున్నట్లేనని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**కొన్ని వార్డులకే నిధుల కేటాయింపా?**

అన్ని వార్డులకూ సమాన ప్రాధాన్యతిస్తామంటున్నా, కొన్ని వార్డులకే నిధుల కేటాయింపు. కొంతమంది కార్పొరేటర్లకే వారడిగే పనులకు అనుమతులు. ప్రభుత్వ స్థలాలు ప్రైవేట్ పరమైపోతున్నా పట్టించుకోని అధికారులు. ఇదీ ప్రస్తుతం జీవీఎంసీలోని పరిస్థితి. గురువారం నిర్వహించనున్న కౌన్సిల్‌లో అధికార పార్టీ నేతల అక్రమాల్ని ప్రశ్నించేందుకు ప్రతిపక్షాలు సిద్ధమైపోతే, తాము తలపెట్టే 'పనుల'కు తీర్మానం పొందేందుకు వైసీపీ కార్పొరేటర్లు సిద్ధమైపోయారు. 57అంశాలతో పాటు 14అనుబంధ అంశాల్ని చేర్చి తీర్మానం పొందేందుకు గురువారం జీవీఎంసీలోని కౌన్సిల్ హాల్‌ను సిద్ధం చేసేశారు. మూడ్నెళ్ల తరువాత నిర్వహించనున్న ఈ కౌన్సిల్‌లో తమకూ ప్రాధాన్యత పెంచాలని ప్రతిపక్ష కార్పొరేటర్లు డిమాండ్ చేస్తున్నారు.

**వార్డుల్ని పట్టించుకోరా?..**

అన్ని వార్డుల్నీ సమనంగా చూస్తామంటూనే అధికార పార్టీ కార్పొరేటర్ల ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డుల్లోనే పనులు జరుగుతున్నాయంటూ ప్రతిపక్ష టీడీపీ, జనసేన, సీపీఎం సభ్యులు వివరిస్తున్నారు.

అధికార పార్టీ నేతలకు లబ్ధి చేకూరేలా టీడీఆర్‌లు కట్టబెట్టేందుకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారంటూ జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఇటీవల ఆరోపించారు. షాపింగ్ కాంప్లెక్సులు, కళ్యాణ మండపాల్ని అధికార పార్టీ నేతల అనుయాయులే దక్కించుకుంటున్నారని, జీవీఎంసీకి నష్టం వాటిల్లేలా వ్యవహరిస్తున్నారంటూ టీడీపీ కూడా ఈ మధ్య ఆరోపించింది. వీటన్నింటికీ కౌన్సిల్ ద్వారా సమాధానం చెప్పాల్సి అవసరముందని పలువురు వాదన.

**ఆస్తుల్ని రక్షించుకోలేమా?**

జీవీఎంసీకి చెందిన కోట్లాది రూపాయల విలువైన స్థలాలు చేజారిపోతున్నాయి. తాజాగా భీమిలి బీచ్‌రోడ్డులో ఉన్న ఓ స్థలం ప్రైవేట్ వ్యక్తి చేతికి వెళ్లిపోయింది. కోర్టులో ఇరువర్గాల మధ్య లావాదేవీలు నడిచినా జీవీఎంసీ తరఫున సరైన వాదనలు వినిపించకపోవడం వల్లే ఖరీదైన ఆ స్థలం పరుల చెంతకు వెళ్లిపోయిందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి జీవీఎంసీ ఆస్తులెన్ని, ఎవరి ఆధీనంలో ఉన్నాయి, వాటివల్ల జీవీఎంసీకి ఎంత మేరకు నిధులు జమవుతున్నాయన్న విషయమై సమాధానం చెప్పాల్సి ఉంది.

# మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

మాధవధార, మేజర్ న్యూస్: ప్రజలకు విద్య వైద్యం ఉపాధితో పాటుగా మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు అన్నారు ఈ మేరకు జీవీఎంసీ 50 ఒకటవ వార్డు పరిధి మాధవధార హుడా కాలనీ వద్ద 48.98 లక్షల వ్యాయామంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు సంబంధించి వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణతో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, ZAINAB SALIM ABDUL W/o Abdul Salim, R/o.D.No.11-17-15/1, Shivajee Nagar, Navab nagar,Gajuwaka, Visakhapatnam.AP- 530026 Changing my name from ZAINAB (Old Name) to ZAINAB SALIM ABDUL (New Name) Henceforth I am being called as ZAINAB SALIM ABDUL (New Name) for all purpose.

# ప్రతి ఇంటా ఆరోగ్య మహాభాగ్యమే జగన్ లక్ష్యం

**పేరాపురం జగనన్న ఆరోగ్య శిబిరంలో ఎమ్మెల్యే బడ్డుకొండ వెల్లడి**

పూసపాటిరేగ: రాష్ట్రంలో ప్రతి ఇంటా అందరూ ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతోనే జగన్ ప్రభుత్వం జగనన్న ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తుందని, ఈ శిబిరాలకు అనూహ్యస్పందన లభిస్తుందంటూ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని పేరాపురం జగనన్న ఆరోగ్య శిబిరాన్ని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు తో కలిసి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ పేదలందరికీ వైద్య సేవలు అందాలని, ప్రతి ఇంట ఆరోగ్యమే మహాభాగ్యం అన్న సంకల్పంతో సీఎం జగన్ మోహన్ రెడ్డి పల్లి సీమలకే వైద్యులను పంపించి ఏడు రకాల టెస్టులను చేయడమే కాకుండా తనిఖీలు చేయించుకున్న వారందరికీ ఉచితంగా మందులను కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. దేశంలో ఏ ప్రభుత్వము



ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించలేదని, ఆంధ్రప్రదేశ్లో మాత్రం ఇన్ని కార్యక్రమాలు చేయడం ద్వారా ప్రజలంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇటువంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేస్తున్న జగన్మోహన్రెడ్డిని మరలా ముఖ్యమంత్రిని చేస్తే రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పదంలో నడిపిస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అంతకుముందు ఆరోగ్య శిబిరంలో వైద్య సేవలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. పౌష్టికాహార శిబిరాలను కూడా సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురేష్ బాబు, మండల వైకాపా అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు,, జేపీసీ మండల కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు జడ్పిటిసి ప్రతినిధి మహంతి జనార్ధన రావు, సర్పంచ్ రౌతు శ్రీరామ్మూర్తి ఎంపీడీవో రాధిక తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి



తెర్లాం,అక్టోబర్18(మేజర్న్యూస్)దసరా సెలవులు స్థానిక గ్రంథాలయాన్ని విద్యార్థులు సద్విని చేసుకోవాలని గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి ఒక ప్రకటనలో కోరారు. దసరాసెలవులలో విద్యార్థులు కాలాన్ని వృధా చేయకుండా తరగతులకు సంబంధించి పుస్తక పఠనం తదితర పుస్తకాలను గ్రంథాలయంలో వచ్చి వినియోగించుకోవాలన్నారు ముఖ్యంగా విద్యార్థులు పోటీ పరీక్షలకు తగిన పుస్తకాలు గ్రంథాలయంలో లభ్యం కానున్నాయని నిరుద్యోగులు కూడా సమయాన్ని వృధా చేసుకోకుండా పోటీ పరీక్షలకు కావలసిన మెటీరియల్ సమకూర్చమని అందుకు నిరుద్యోగులు కూడా గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం చేసుకోవాలని ఆయన సూచించారు .అలాగే లోకజ్ఞానం కోసం రకరకాల పుస్తకాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఖాళీగా ఉన్న ప్రతి ఒక్కరు గ్రంథాలయానికి వచ్చి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆయన కోరారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష శ్రీ రామ రక్షా

బాడంగి. అక్టోబర్ 18. మేజర్ న్యూస్:జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు శ్రీరామరక్ష అని మండల ప్రత్యేక అధికారి సిహెచ్ సూర్య చంద్ర రావు అన్నారు బుధవారం కోడూరు వన్ సచివాలయ పరిధిలో ఎంపీపీ భోగి గౌరీ




ఆధ్వర్యంలో తాసిల్దార్ అజు రఫీ జాన్ టీం కోడూరు గ్రామంలో జడ్పీ హై స్కూల్ లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ శిబిరంను బాడంగి స్పెషల్ ఆఫీసర్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన తో పాటు ఎంపీపీ బోగి గౌరీ జడ్పిటిసి పెద్దింటి రామారావు తాసిల్దార్ అజు రఫీ జాన్. ఎంపీపీ ప్రతినిధి తెంటు మధుసూదనరావు జే సి ఎస్ మండల కన్వీనర్ మరిపి శంకరా రావు ఆ గ్రామ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ ప్రజలంతా ఆరోగ్యవంతులుగా ఉండాలనేదిఈ ప్రభుత్వం ధ్యేయం అని కావున ప్రజలందరూ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరమును సద్వినియోగం చేసుకొని ప్రజలంతా ఆరోగ్యవంతులుగా ఉండాలని వారు అన్నారుఈ శిబిరంలో 640మందికి వైద్యులు తనిఖీలు నిర్వహించారు సిడిపిఓ కే రాజ్యలక్ష్మి ఆదేశాల మేరకు ఈ శిబిరంలో అంగన్వాడి సూపర్వైజర్లు వర్కర్స్ సిబ్బంది కలిసి పౌష్టిక ఆహారము స్టాల్స్ ను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో వారు తో పాటు ఎంపీడీవో ఆంజనేయులు అధికారులు వైద్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు ప్రజలనుండి అనూహ్య స్పందన

**ఎమ్మెల్యే శంబంగి**



బొబ్బిలి,అక్టోబర్18(మేజర్న్యూస్):గడపగడపకు కార్యక్రమంలో భాగంగా బుధవారం బొబ్బిలి మండలం చింతాడ గ్రామంలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే శంబంగి తెలిపారు. అలాగే సచివాలయం వ్యవస్థ ద్వారా ప్రజలకు పరిపాలన అందుబాటులో ఉందని తెలిపారు. రైతు భరోసా కేంద్రం ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువులు నేరుగా అందుతున్నాయని తెలిపారు. ఆయన వెంట ఎమ్మెల్యే సోదరులు వేణుగోపాలనాయుడు, ఎంపీపీ లక్ష్మీ, జెడ్పీటీస సంకిలి శాంతి కుమారి, గృహ సారథి దామోదర్ , ఎంపిడిఓ రవికుమార్, ఈఓపిఆర్డి అల్లు భాస్కరరావు, సర్పంచ్, ఎంపీటీసీలు, ప్రభుత్వ అధికారులు, వైద్యులు, వైసీపీ నాయకులు హాజరయ్యారు.

# అగ్రిసెట్ ఫలితాల్లో ఝూన్సీకి 60 ర్యాంకు

**పలువురు హర్షం**

తెర్లం,అక్టోబర్18(మేజర్న్యూస్)మండల పరిధిలోని టీ . చిన్నయ్య పేట గ్రామానికి చెందిన మర్రాపు ఝూన్సీ కి అగ్రిసెట్లో 60వ ర్యాంకు సాధించినందుకు పలువురు హర్ష %శీ%ప్రకటించారు ఎన్జీ రంగా యూనివర్సిటీ వారు నిర్వహించిన అగ్రిసెట్ పరీక్షలలో ఝూన్సీ 60 వ ర్యాంక్ సాధించింది. ఈనెల 13వ తేదీన అగ్రిసెట్ ఫలితాల్లో ఝూన్సీ 60 ర్యాంకు సాధించి ఇంటికి వచ్చిన ఆ అమ్మాయిని గ్రామస్తులు అభినందించారు. గ్రామానికి చెందిన మర్రాపు శంకరరావు లక్ష్మణ దంపతుల సుపుత్రిక ఝూన్సీ అనకాపల్లిలో అగ్రికల్చర్ పాలిటెక్నికల్ డిగ్రీ కళాశాలలో బిఎస్సి చదివి అగ్రిసెట్ 2023 పరీక్ష ఫలితాల్లో 60 ర్యాంకు సాధించి కాలేజీకి వన్నె తెచ్చినట్టు కుటుంబీకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల



18 నుంచి 21 వరకు జరిగే కౌన్సిలింగ్లో ఆమెకు మంచి యూనివర్సిటీ లో సీటు రావాలని ఆమె ఇంకా ఉన్నతమైన చదువుల చదవాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. మర్రాపు శంకర్రావు సామాన్య రైతు కుటుంబంలోపుట్టి పొలం పని చేసుకుంటూ జీవితాన్ని సాగిస్తున్న తరుణంలో తన కుమార్తెకు ఎలాంటి కోచింగ్ లేకుండా ఈ ఘనత సాధించినందుకు చాలా గర్వంగా ఉందనీ తల్లిదండ్రులు పేర్కొన్నారు. అయితే ఝూన్సీ పదవ తరగతి స్థానిక గౌతమ పబ్లిక్ స్కూల్లో చదివి ఫస్ట్ ర్యాంక్ సాధించి మరల అగ్రిసెట్లో 66 ర్యాంకు సాధించినందుకు గౌతమి పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ రావి పల్లి రమణ ఝూన్సీ కి అభినందనలు అందజేశారు. మరి ఆ అమ్మాయికి మంచి

## మహాలక్ష్మి దేవిగా అమ్మవారికి ప్రత్యేక పూజలు

పూసపాటిరేగ:మండలంలోని శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతూనే ఉన్నాయి. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు మహాలక్ష్మి దేవిగా అవతారం దర్శనం ఇవ్వడంతో పేరాపురంలో ఉన్న పీఠానికి చెందిన భవానీలు అమ్మవారికి నీరాజనం మంత్రపుష్పంతో పాటు దేవి ఖడ్గమాల,లలితా సహస్రనామాలతో కూడిన ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజలలో ఎమ్మెల్యే బొడ్డుకొండ అప్పలనాయుడు కూడా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. దుర్గాదేవి మహాలక్ష్మి అమ్మవారుగా దర్శనం ఇవ్వడంతో కరెన్సీ నోట్లతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించడం ఆకట్టుకుంది. సాయంత్రం అమ్మవారికి భవాని భక్తుల ఆధ్వర్యంలో ఊరేగింపు కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. కుమిలి ద్వాదశ దేవాలయంలో ఉన్న కాళికాదేవి అమ్మవారిని కూడా ప్రత్యేక పూజలను నిర్వహించారు. అమ్మవారికి శుద్ధోధిక స్నానంతో పాటు వివిధ రకాల పుష్పాలతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి దేవి ఖడ్గమాల,లలితా సహస్రనామాలతో కూడిన కుంకుమ పూజలను నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో లోక కళ్యాణార్థం ప్రత్యేక హోమాలను కూడా నిర్వహించారు. పూసపాటిరేగలో ఉన్న దుర్గాదేవి ఆలయంలో దుర్గాదేవికి కుంకుమ పూజల



## సర్వే టీములు రైతులు సమక్షంలో
# భూ రికార్డులను తయారు చేయాలి

**తహశీల్దార్ రాజేశ్వరరావు**

బొబ్బిలి,అక్టోబర్18(మేజర్న్యూస్):భూ రికార్డులు తయారు చేసేటప్పుడు రైతులు అభిప్రాయం తీసుకోవాలని తహశీల్దార్ రాజేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు బుధవారంతహసిల్దార్ వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష పథకం'లో భాగంగా బొబ్బిలి మండలము గోపాలరాయుడు పేట రెవెన్యూ



గ్రామ పరిధిలో జరుగుతున్నటువంటి గ్రౌండ్ ట్రూతింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దారు మాటాడుతూ సర్వే టీములు ప్రభుత్వ భూములను రికార్డుల ప్రాప్తికై స్పష్టంగా కచ్చితంగా కొలతలు తీసుకొని భూ రికార్డులను తయారు చేయాలని తెలియజేయడం జరిగింది. సర్వే టీములు తప్పకుండా రైతుల సమక్షంలోనే వారి వారి పొలాలను కొలతలు తీసుకో వాలని మరియు అప్పగించిన పనిని ప్రభుత్వ నిబంధన మేరకు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రతీ రైతు కూడ తమ పొలాలు దగ్గరకు సర్వే టీమ్ వచ్చినప్పుడు వారి యొక్క ఆధార్ నెంబర్ మరియు మొబైల్ నెంబర్ తీసుకువచ్చి సర్వే టీమ్ కు అందచేసి సహకరించ వలసిందిగా రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికా రులు , సర్వే సిబ్బంది,

# పెట్రోల్ బంక్ లో కల్తీ

**ఫిర్యాదు వస్తేగాని తనిఖీ చేయని అధికారులు**

బొబ్బిలి,అక్టోబర్18(మేజర్న్యూస్):పెట్రోల్ బంక్లో కల్తీపై ఫిర్యాదు వస్తేగాని తనిఖీ చేయని అధికారులు తీరుపై వినియోగదారులు అసహనం వ్యక్తం



చేస్తున్నారు. ఈ మేరకు బుధవారం బొబ్బిలి తహసీల్దార్ కి బొబ్బిలి మున్సిపల్ 13వ వార్డ్ కొత్త ఎరుకుల వీధి యందు (%ప్రజా%) పెట్రోల్ బంకు నుండి పెట్రోల్ తెలుపు రంగులో వున్నదని మాజీ కౌన్సిలర్ గొర్లి అంకులుఫిర్యాదు చేశారు. పెట్రోల్ ఎందుకు తెలుపు రంగులో వుంది అడిగాను వారి నుండి సమాధానం సరిగా ఇవ్వడం లేదు కనుక మీరు పెట్రోల్ బంకును పరిశీలించి వినియోగుదారులకు మేలు చేయవలసినది గా కోరుకుంటున్నాను. అలాంటి బొబ్బిలిలో ఉన్న అన్ని పెట్రోల్ బంక్ లో తనిఖీలు చేస్తే నిజాలు బయట

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్



సాలూరు,అక్టోబర్18(మేజర్‌న్యూస్)సాలూరు పట్టణము పారిశుద్య పనులను మున్సిపల్ కమిషనర్ జయరాం మంగళవారం ఉదయం పనులను పరిశీలించారు పెద్ద మార్కెట్ పరిధిలో రోడ్లు కాలువలు రహదారులు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమము నిర్వహించారు రోడ్డుకు అడ్డంగా ఉన్న బడ్డీలు మురికిని క్లీన్ చేశారు అంటూ రోగాలు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్ వేశారు దోమలు నివారణకు పురుగుమందు పిచ్చకారి చేశారు మార్కెట్ అంతా శుభ్రం చేశారు స్వయంగా కమిషనర్ దగ్గర ఉండి పనులను చేయించారు.

## ముసాయిదాలోని అభ్యంతరాలను తెలియజేయండి

పార్వతీపురం, అక్టోబరు 18 : ఓటరు జాబితా ముసాయిదా ప్రచురణ ఈ నెల 27న జరగనుందని, వాటిలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ఓటర్ల పునశ్చరణ అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవిఎం గొడాములో బుధవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబరు 27న ఓటర్ల జాబితా ముసాయిదా వస్తుందని, అందులో తొలగింపులు, చేర్పులు వంటి అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలన్నారు. ఫారం 7, 8 ద్వారా వాటిని సరిచేసుకునే అవకాశం ఉందని, ముసాయిదాలోని క్లైములు, అభ్యంతరాలను అక్టోబర్ 27 నుండి డిసెంబరు 9 వరకు స్వీకరించడం జరుగు తుందన్నారు. డిసెంబరు 26 నాటికి వాటిని పరిష్కరించడం జరుగుతుందని, 2024 జనవరి 5న తుది జాబితా ప్రచురణ సిద్ధం అవుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకట రావు, భారతీయ జనతా పార్టీ ప్రతినిధి ఆర్. ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి జి. గిరిధరరావు, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి వి. రాఘవేంద్ర రావు, వై.ఎస్.ఆర్. సి.పి పార్టీ ప్రతినిధి సిహెచ్. సంతోష్ కుమార్, జనసేన పార్టీ ప్రతినిధి పైల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్క కుటుంభానికి ఉచితంగా వైద్య సేవలు

### ఎమ్మెల్యే: అలజంగి జోగారావు

పార్వతిపురం రూరల్ అక్టోబర్18(మేజర్‌న్యూస్): ప్రతి ఒక్క కుటుంబానికి ప్రభుత్వ వైద్యం ఉచితంగా అందాలను ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జగన్ అన్న సురక్ష కార్యక్రమం చేపట్టిందని దీన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. మండలంలోని శివారు పంచాయతీ అయినా డీకే పట్నం పంచాయతీలో పరిధిలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. అన్ని సందర్శించిన అనంతరం ఎమ్మెల్యే స్వయంగా వైద్య పరీక్షలను చేయించుకుని వైద్యుల సూచనలు తీసుకున్నారు. అనంతరం సచివాలయం పరిధిలో ఉన్న ప్రజలు అందరికీ ప్రభుత్వం ఉచితంగా వైద్య పరీక్షలతో పాటు మందులు అందజేయడం జరుగుతుంది అని, ఇక్కడ నయంకానీ పెద్ద పెద్ద ఆనారోగ్య సమస్యలకు జిల్లా ఉన్నత ఆసుపత్రులకు రిఫర్ చేసి ఎంత కర్చు అయినా సరే పూర్తిగా ప్రభుత్వమే భరించి ఉచిత వైద్యము అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్ద మనసుతో రాష్ట్ర ప్రజలు అందరికీ ప్రతీ కుటుంబానికి కూడా ఉచితంగా ఇంటి ఇంటికీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పెట్టడం జరిగింది అని ఇది నిరంతరం కొనసాగే ప్రక్రియ అని తెలిపారు.ఏ ఒక్కరూ కూడా వైద్యం కోసం అప్పులు పాలు కాకుండా, అందరికీ అందుబాటులో ప్రభుత్వ వైద్యం అనే సరికొత్త ఆలోచనతో ఇప్పటికే రాష్ట్రంలో కుటుంబ డాక్టర్



విధానం అమలు చేయడం జరిగినది అని అలానే నేడు ఈ కార్యక్రమం ద్వారా గ్రామాలలో గల అన్ని కుటుంబాలకు పూర్తి స్థాయిలో వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది అని ఈ కార్యక్రమం ద్వారా 7 రకాల వైద్య పరీక్షలు చేయడంతో పాటుగా 172 రకాల మందులను కూడా రోగులకు ఉచితంగా అందజేయడం జరుగుతుంది అని తెలిపారు. అయితే ఈ ప్రక్రియ ఒక్క రోజులో ముగిసేది కాదని, ఇది నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే ప్రజలకు తెలియజేస్తూ అక్కడికి విచ్చేసిన ప్రజలను కలిసి వారికి గల సమస్యలను అడిగి తెలుసుకున్నారు, వారికి డాక్టర్లు చే పరీక్షలు చేయించుకుని మందులు సరిగా వాడాలని, మీ అందరి యోగ క్షేమాలు చూసుకుంటున్న ప్రభుత్వానికి పూర్తి మద్దతు ఇచ్చి వచ్చే ఎన్నికల్లో మళ్లీ సీఎంగా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరుతూ అందరూ కూడా వైద్య సేవలను చక్కగా సద్వినియోగం చేసుకోవాలని పిలుపు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ప్రతినిధి బలగ నాగేశ్వరావు, స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, జిల్లా పార్టీ వైస్ ప్రెసిడెంట్ బి కృష్ణమూర్తి, ఆత్మ చైర్మన్ వై తిరుపతి రావు, వైసీపీ సీనియర్ నాయకులు, సర్పంచ్లు, ఎంపీటీసీసభ్యులు,మండల అధికారులు ఎమ్మార్వో, ఈఓపిఆర్డి, వైద్య శాఖ అధికారులు, వైద్యులు, వైద్య సిబ్బంది,సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్ధలి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష

పాలకొండ(మేజర్‌న్యూస్) మండలంలో అర్ధలి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు విశ్వాసరాయి కళావతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు మాట్లాడుతూపేద ప్రజలందరికీ నాణ్యమైన వైద్యసేవలు ఉచితంగా అందించాలన్న ఏకైక లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క వినియోగించుకోవాలని ఎమ్మెల్యే విశ్వాసరాయి.కళావతి అన్నారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రతి సచివాలయం పరిధిలోని ప్రజలందరి ఆరోగ్య వివరాలు నమోదు చేసి, అవసరమైన వారికి సంబంధిత వైద్య నిపుణులతో ఉచిత వైద్య సేవలు, మందులు అందిస్తామని అన్నారు. మెరుగైన వైద్యం అవసరమైన వారికి ఇతర పెద్ద ఆస్పత్రులకు సిఫారసు చేస్తారని అన్నారు. కంటి పరీక్షలు చేసిన అనంతరం వృద్ధురాలికి కళ్లజోడును అందించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరమని, ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని శాసనసభ్యులు వారు కోరారు..ప్రతీ గ్రామంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఇదివరకే వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. రోగులకు వైద్య నిపుణులు పూర్తిస్థాయి వైద్యం ఉచితంగా అందజేస్తారని ఆమె అన్నారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వైద్య పరీక్షలు చేసి, వారి ఆరోగ్య సమస్యలు నమోదు చేసుకున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో



శాసనసభ్యులు వారితో పాటు పాలకొండ మండల ఎంపీపీ. బొమ్మాళి భాను, వైస్ ఎంపీపీ కనపాక.సూర్యప్రకాష్, నాగవంశపు కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ నల్లి శివ ప్రసాద్,అర్ధలి సర్పంచ్ గునుపూరు శివ, వీ. పి.రాజుపేట సర్పంచ్ ప్రతినిధి కరుణాకర్, సంఘం నాయుడు, జనార్ధన్ రావు, చంద్రమౌళి, గురునాయుడు, ఇతర పాలకొండ మండల ఎంపీటీసీలు, సర్పంచులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు పోదాం

**–అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా మరిన్ని కార్యక్రమాలు**

**–అధికార వైసీపీని ప్రజలు చేతరించుకుంటున్నారు**

**–పార్టీ పెద్దలు గుమ్మడి, ద్వారపు రెడ్డి, బేబీ నయన లు**

పార్వతీపురం అక్టోబర్ 18 మేజర్ న్యూస్... రానున్న సార్వత్రిక ఎన్నికలు తెలుగుదేశం పార్టీకి అత్యంత కీలకమని ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా అధికారం వైఎస్ఆర్ పార్టీకి బుద్ధి చెప్పడంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి నాంది పలకాలని తెలుగుదేశం పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. పార్టీ ఆవిర్భావం సమయంలో ప్రజల నుండి పార్టీ కున్న ఆదరణ మరలా నేటి పరిస్థితుల్లో కనిపిస్తుందని దాన్ని ఎన్నికలవేళ అనుకూలంగా మలుచుకుని మరో మారు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావలసిన ఆవశ్యకతను అవసరాన్ని నొక్కి చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ద్వారా రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్న భావంలో ప్రజలు ఉన్నారని దాన్ని నిజం చేసే దిశగా కార్యకర్తలు శ్రేణులు కృషి చేయాలని పార్టీ పెద్దలు అరకు పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణి,పార్టీ అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, సీనియర్ నాయకులు బేబీ నయన లు పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జిల్లాస్థాయి విస్తృత సమావేశం పార్వతిపురం నియోజకవర్గ ఇన్చార్జ్ గోనెల విజయ్ చంద్ర అధ్యక్షతన జరిగింది. ముందుగా మాట్లాడిన బోనెల విజయ్ చంద్ర పార్టీలో వర్గ విభేదాలకు తావు లేకుండా అన్ని వర్గాలను కలుపుకొని పోయి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పదవులు వ్యవస్థలోని దిశా నిర్దేశం మేరకు ఉంటాయని పదవులతో పని లేకుండా అందరూ కలిసికట్టుగా పోయి పార్టీ ఉద్దేశాన్ని నిలబెట్టాలని మరోమారు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తేవడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ పెద్దలు మాట్లాడుతూ సంక్షేమము అభివృద్ధి దిశగా అడుగులు వేయడంలో తెలుగుదేశం పార్టీది నాయకులది ప్రత్యేక స్థానమని ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు గత




ఎన్నికల్లో చేసిన చిన్నపాటి పొరపాటుకు ప్రస్తుతం అంతా అనుభవిస్తున్నామని మరోమారు ప్రజలు వైసీపీకి పట్టంకటే ఆలోచనలో లేరని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలుగుదేశం పార్టీకి అండగా ఉంటారన్న ఆలోచనతో ఉన్నారని దాన్ని ఎన్నికలవేళ నాయకులు కార్యకర్తలు శ్రేణులు పార్టీకి అనుకూలంగా మలుచుకొని స్నేహపూర్వక వాతావరణం లో ముందుకు వెళితే రాబోయేది మన ప్రభుత్వమేనని ఆకాంక్షించారు. రాష్ట్రానికి ఏం చేశారని అధికార వైసిపి బస్సు యాత్రలకు పోనుకుంటుందని ఉపాధి అవకాశాలు ఇచ్చారన్న ఉద్యోగ అవకాశాలు కల్పించారనా రాష్ట్రానికి పరిశ్రమలు తెచ్చారని లేదా ఉన్న పరిశ్రమలను పక్క రాష్ట్రాలకు వెళ్ళగొట్టారని విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటు కురిస్తే అడ్డుగా నిలిచి ఆపమని గిరిజన యూనివర్సిటీని ఇంతవరకు దాల్చడంలో మీనా వేషాలు లెక్కించమని ఏమి చెప్పుకోవడానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బస్సు యాత్రలకు వస్తుందని అడుగడుగునా నాయకులు కార్యకర్తలు ప్రశ్నించాలని అన్నారు. తమ అధినేత చంద్రబాబు పట్ల రాజకీయ కక్షల కారణంతో సీఎం జగన్ రెడ్డి సైకో పాలనకు నిదర్శనంగా అక్రమ అరెస్టులకు పూనుకున్నారని గత 40 రోజులుగా జైల్లో పెట్టి ఉంచారని న్యాయం ధర్మం ఒకరోజు లేటయితే అవుతుంది కానీ తప్పక విజయం సాధిస్తాయి అన్న ధీమా వ్యక్తం చేశారు ఆయన అక్రమ అరెస్టులు పట్ల మరిన్ని కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి అధికార పార్టీ పైశాచిక ఆనందాన్ని స్పష్టం చేయాలని ప్రజల నుండి మద్దతు పొందేందుకు అన్ని కార్యక్రమాలను నిరాటంకంగా కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఇష్ట సమయంలోనే నాయకత్వం శ్రేణులు, కార్యకర్తలు పార్టీకి అండగా నిలిచి చేదోడు వాదోడుగా ఉండటం సంతోషించదగ్గ పరిణామం ఆ బాధ్యత తెలుగుదేశం పార్టీలో పుష్కలంగా ఉంటుందని ఈరోజు రుజువు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగు నియోజకవర్గాలు ఇంచార్జీలు, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యానికి పెద్దపీట

### వైద్య శిబిరమును పరిశీలించిన ఎంపీపీ రామారావు,జడ్పీ వైస్ ఛైర్మన్ బాపూజీనాయుడులు...



గరుగుబిల్లి,అక్టోబర్ 18,మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తోందని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడులుఅన్నారు. మండల పరిధిలోని సంతోషపురం గ్రామంలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీపీ రామారావు,జడ్పీ వైస్ ఛైర్మన్ బాపూజీనాయడులు మాట్లాడుతూఅందరూ సుఖంగా, సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని జగనన్న ఆరోగ్య సురక్ష (జె.ఏ.ఎస్)ను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారనిపేర్కొన్నారు.అందరూ ఆనందంగా,ఆరోగ్యంగా ఉండాలని జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసిన వివిధ విభాగాలను పరిశీలించారు.శిబిరాలకు వచ్చిన వ్యక్తులతో మాట్లాడి వైద్యం అందుతున్న విధానము పై ఆరా తీశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న వైద్యశిబిరాలు పేదలకువరంఅనిఅన్నారు.ఇంటింటి సర్వేలో భాగంగా వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి శిబిరాలకు పంపించడం జరిగిందని, శిబిరాల్లో నిపుణులైన వైద్యులు పరీక్షలు నిర్వహించి తగిన మందులు ఇస్తారని చెప్పారు.వైద్య సహాయం పొందుతున్న వారికి ప్రత్యేక గుర్తింపు సంఖ్య (ఐడి)ను జారీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరికీ మంచి వైద్య సేవలు అందించాలని, ఎంత ఖర్చుఅయినప్పటికీ భరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వివరించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంని విజయవంతం చేయాలని కోరారు. పేదలకు వైద్య సేవలు అందించడంలో ఎంతో సంతృప్తి లభిస్తుందనిపేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ జి పైడితల్లి, ఈవోపీఆర్ డి గోపాలరావు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులుఅంబటి గౌరు నాయుడు,అశోక్ బ్రహ్మ, బంకురుఅప్పలనాయుడు,తదితరులుపాల్గొన్నారు.

# గ్రంథాలయములో ప్రత్యేక కార్యక్రమాలు



గరుగుబిల్లి,అక్టోబర్ 18,మేజర్ న్యూస్:రాష్ట్రపౌరగ్రంథాలయ సంస్థ సంచాలకులుప్రసన్న కుమార్ ఆదేశాలమేరకు గ్రంథాలయములో విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని గరుగుబిల్లి శాఖ గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావుతెలిపారు. మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు దసరా సెలవులుసందర్భముగా బుధవారంపలుకార్యక్రమాలనునిర్వహించారు.ఈసందర్భముగాశాఖ గ్రంథాలయం నిర్వాహకులుమధుసూదనరావుమాట్లాడుతూఈనెల24వతేదీ వరకు విద్యార్థులకుపుస్తక పఠనం,స్టోరీటెల్లింగ్,తో పాటు ఆటలపోటీలను నిర్వహించడంజరుగుతుందన్నారు.గ్రంథాలయంలోపోటీ పరీక్షలకుఉపయోగపడేపలు రకాలపుస్తకాలనుసిద్ధంగా ఉంచామని పేర్కొన్నారు.శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న పలుకార్యక్రమాలను విద్యార్థులుసద్వినియోగంచేసుకోవాలని పేర్కొన్నారు.

# గర్భిణీలకు సామూహిక సీమంతాలు

### ఐ.సి.డి.ఎస్.ఆధ్వర్యంలో కార్యక్రమం



గరుగుబిల్లి అక్టోబర్ 18మేజర్ న్యూస్: గర్భిణీలు,బాలింతల్లో రక్తహీన తనునివారణ నివారించేందుకు అంగన్వాడీ కేంద్రాల ద్వారాఅందజేస్తున్న పౌష్టికాహారమును విధిగాతీసుకోవాలని మండలపరిషత్ అధ్యక్షులుఉరిటి.రామారావు, ఉమ్మడిజిల్లాల జిల్లాపరిషత్ వైస్ ఛైర్మన్ మరిశర్ల.బాపూజీ నాయుడులుఅన్నారు.మండల పరిధిలోనిసంతోషపురంగ్రా మంలో బుధవారంఐ. సి.డి.ఎస్. ఆధ్వర్యంలోగర్భిణీలకు సామూహికసీమంతాలుకార్యక్రమమునునిర్వహించారు. ఈసం దర్భంగాఎంపీడీవోజి. పైడితల్లితో పాటు సూపర్వైజర్లురౌతు. లక్ష్మీలుగర్భి ణీస్త్రీలకు గాజులు,జాకెట్టుముక్కలు,పళ్ళు,స్వీట్లు, అందజేశారు. అనంతరంజరిగిన సమావేశంలో ఎంపీపీరామారావు,జడ్పీవైస్ ఛైర్మన్ బాపూజీనాయుడులు మాట్లాడుతూగర్భిణీలు, బాలింతలు,పిల్లలకుసంబంధించి పోషకాహార లోపంమరియు రక్తహీనతతో బాధపడకుండా అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాలతోకూడిన బలవర్ధకమైనపోషకా హారమునుఅందించడమే వైయస్సార్ సంపూర్ణపోషణ పథకంముఖ్యఉద్దేశమని పేర్కొన్నారు.ఈకార్యక్రమములోమండలపరిషత్ అభివృద్ధిఅధికారిని జి పైడితల్లి, ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణకుమారి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబటి గౌరునాయుడు,అశోక్ బ్రహ్మ, బంకురు అప్పలనాయుడుతదితరులుపాల్గొన్నారు.

# చట్ట ప్రకారం బోనస్ చెల్లించాలని బ్రాండ్ఎక్స్ గేటు వద్ద నిరసన సీఐటీయూ



**అచ్యుతాపురం అక్టోబర్ 18 మేజర్న్యూస్:**.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ .రాము మాట్లాడుతూ అక్రమంగా తొలగించిన సీడ్స్ కార్మికులకు 4000 నుండి 7000 వరకు అతి తక్కువ ఇవ్వడం అన్యాయం బోనస్ చట్టం ప్రకారం యాజమాన్యం బకాయిపడ్డ వేతనం ప్రతినెలా తన జీతంలో కొంత మొత్తాన్ని పక్కనపెట్టి సంవత్సరానికి ఒకసారి చెల్లించేదే బోనస్ బ్రాండ్ ఎక్స్ యాజమాన్యం ప్రకటించిన 18700 రూపాయల బోనస్ అందరికీ ఇవ్వాలని కోరారు ఆర్డర్లు లేవని కొంతమంది కార్మికులకు తొలగించారు ఆ సందర్భంగా బోనస్ చేసినప్పుడు అందరికీ సమానంగా ఇస్తామని చెప్పి హామీ ఇచ్చారు కానీ నేడు యాజమాన్యం ఇచ్చిన హామీ అమలు చేయకుండా అతి తక్కువ బోనస్ వేశారు ఇది అత్యంత దుర్మార్గం వెంటనే బ్రాండ్ ఎక్స్ యాజమాన్యం అందరికీ సమానంగా బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మోహన్ కాసుబాబు లోకేష్ బాధిత కార్మికులు పాల్గొన్నారు

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం ప్రదర్శన



గరుగుబిల్లి,అక్టోబర్ 18,మేజర్ న్యూస్: కొమరాడఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్ఆధ్వర్యంలోమండలపరిదిలోనిసంతోషపురం గ్రామంలోబుధవారం అంగన్వాడీవర్కర్లుఏర్పాటుచేసిన పౌష్టికాహారంస్టాల్ ను మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు,ఉమ్మడి జిల్లాలు జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడు,ఎంపీడీవో జి పైడితల్లి,తది తరులుపరి శీలించారు.ఈసందర్భంగా స్టాల్ లోప్రదర్శించినపౌష్టికాహార ముకుసంబంధించినవేనగచక్కీలు,బెల్లంఅరిసెలు,బాలామృతం తో చేసినలడ్డూలు,నువ్వు ఉండలు,కూరగాయలు, ఆకుకూరలనుపరిశీలించారు. అనంతరం ఎంపీపీ రామారావు, జడ్పీ వైస్ ఛైర్మన్ బాపూజీనాయుడులు మాట్లాడుతూ గర్భిణీలు,బాలింతల్లోరక్తహీనతను నివారించేందుకు అంగన్వాడీ కేంద్రాల ద్వారాఅందజేస్తున్నపౌష్టికాహారమును ప్రతిఒక్కరు తీసుకోవాలని కోరారు. అంగన్వాడికేంద్రాలద్వారా వైయస్సార్ సంపూర్ణపోషణ మరియు వైయస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ కార్యక్రమ%శీ%కింద గర్భిణీలు బాలింతలకు ఇంటింటికి రేషన్ పంపిణీచేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో జీ.పైడితల్లి, ఈ.ఓ.పి.ఆర్.డి.ఎల్.గోపాలరావు, ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్అరుణకుమారి, కార్యాలయ సిబ్బంది గుంట్రెడ్డి కృష్ణప్రసాద్, రావివలస ప్రాదమికఆరోగ్య కేంద్రంసిబ్బందిగుంట్రెడ్డిసురేష్ కుమార్, తదితరులుపాల్గొన్నారు.

# సాదాసీదాగా సాగిన సర్వసభ్య సమావేశం



కొత్తవలస మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ నీలం శెట్టి గోపమ్మ అధ్యక్షతన ఎంపీడీవో వై పద్మజ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కడుగు బండి శ్రీనివాసరావు. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పాల్గొన్నారు ముఖ్య నేతలు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి వాటిపై సుదీర్ఘంగా చర్చించి పరిష్కారానికి చక్కటి వేదిక ఈ సర్వసభ సమావేశం వచ్చేవారం కొత్తవలస మండల కేంద్రంలో సామూహిక గృహప్రవేశాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు అలాగే గ్రామాల్లో ప్రస్తుతం నిర్వహిస్తున్న జగనన్న రి సర్వే పనుల్లో లోపాలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చాయని అయితే ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టి తీసుకు వెళ్లినట్లు వారు తెలియజేశారు ఈ విషయంపై రెవెన్యూ అధికారులు సమావేశాలు నిర్వహించి రీ సర్వే జరుగు లోటుపాటులను పరిష్కారానికి కృషి చేయాలని వారు తెలియజేశారు ముందుగా ఈ సర్వసభ్య సమావేశంలో శాఖల వారీగా మండల స్థాయి అధికారులు వారి యొక్క శాఖలకు సంబంధించి ప్రగతి నివేదికను వివరించి గత సమావేశంలో చర్చికి వచ్చిన అంశాలపై పరిశీలించారు వారి చేతుల మీదుగా కొంతమంది రైతులకు మొక్కలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ నెక్కల నాయుడు బాబు. జడ్పిటిసి శ్రీదేవి వైస్ ఎంపీపీ కర్రీ శ్రీను పిఎసిఎస్ ఛైర్మన్ గొ రపల్లి శివ మేలా శ్రీ సరస్వతి పలు పంచాయతీ నుంచి వచ్చిన సర్పంచులు. ఎంపీటీసీలు పలు శాఖల నుంచి వచ్చిన అధికారులు తదితరులు పాల్గొన్నారు

# చేపల పెంపకం లాభదాయకం



గరుగుబిల్లి,అక్టోబరు18, మేజర్ న్యూస్: చేపల పెంపకం లాభదాయకం అని మండల పరిషత్ అధ్యక్షులుఉరిటి రామారావు,ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడులు అన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద మండల పరిధిలోని పెదగుడబ గ్రామంలోని గంగసాగరం చెరువులో లక్షా 40వేలచేపపిల్లలనుగురువారం విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ రామారావు,జడ్పీవైస్ ఛైర్మన్ బాపూజీనాయుడులు మాట్లాడుతూ చేపల పెంపకం పట్ల మత్స్యకారులుదృష్టి సారించాలని కోరారు. అదేవిధంగా మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం పలు పథకాలను అమలు చేయడం జరుగుతుందని,అదేవిధంగా అవసరమైన వలలు, వాహనాలను ,ప్రభుత్వం రాయితీపై అందించడం జరుగుతుందన్నారు.చేపల పెంపకంలాభదాయకమనిచెప్పారు.ఈకార్యక్రమంలోగ్రామపంచాయతీ సర్పంచ్ జాగానసరస్వతి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీనాయ కులుజాగాన తిరుపతి రావు,మూడడ్లఅప్పారావు, బత్తలపకీరు నాయుడు తదితరులుపాల్గొన్నారు.

## కళ్యాణ మండప నిర్మాణ పనులు పరిశీలన



గాజువాక, అక్టోబరు18, మేజర్ న్యూస్:నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపం పనులను 74 వార్డ్ కార్పొరేటర్ తిప్పల వంశి రెడ్డి పరిశీలించారు .జీవీఎంసీ 74వ వార్డు పరిధి దయాల్ నగర్ క్వారీ రోడ్డు మార్గంలో కొలువైయున్న స్వర్ణ నూకాంబిక ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మాణం అవుతున్న కళ్యాణ మండపం పనులను 74వ వార్డు కార్పొరేటర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశి రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వంశిరెడ్డి మాట్లాడుతూ కళ్యాణ మండప నిర్మాణ పనులు జాప్యం చేయవద్దని అన్నారు. ముఖ్యంగా నాణ్యతా లోపం రాకూడదన్నారు. ఈ ప్రాంతం వారు అందరూ పేదవాలే అందరికీ ఉపయోగపడేలాగా అన్ని శుభకార్యాలు చేసుకునేలాగా కళ్యాణ మండపం ఉపయోగపడాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి త్రినాథ్, సీకు రమణ, మండల గోవిందా,కోరాడ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య ఆంధ్రాపదేశే మన ముఖ్యమంత్రి లక్ష్యం

అక్కయ్యపాలెం మేజర్ న్యూస్:ఆరోగ్య ఆంధ్రప్రదేశే మన ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేయబడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఈ రోజు విశాఖ ఉత్తర నియోజకవర్గం 51వార్డు మాధవస్వామి కల్యాణమండపంలో 51వార్డు1086288 సచివాలయం పరిధికి సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో ముఖ్య అతిథిగా శ్రీ కె.కె రాజు గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి అనేక విధాలుగా కృషి చేస్తున్నారని అన్నారు. వై.యస్.ఆర్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా అనేక వ్యాధులను ఈ పథకంలోకి చేర్చడం జరిగిందని ఒక్క రూపాయి నుంచి ఎంత ఖర్చైన కూడా అమలయ్యే విధంగా సమూల మార్పులు తీసుకు రావడం జరిగింది ఆయన అన్నారు.ఒకవేళ ఆ వైద్యం ఆరోగ్యశ్రీ లోకి రాని ఎడల హాస్పిటల్ లో వైద్యం చేయించుకుని దానికి సంబంధించిన బిల్ప్ సీఎం కార్యాలయానికి సబ్మిట్ చేస్తే సి.యం.ఆర్.ఎఫ్ ద్వారా ఆ ఖర్చులు రియంబర్స్మెంట్ పెట్టుకునే విధంగా కూడా ఈ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో 51వార్డు కార్పొరేటర్ రెయ్యి



వెంకటరమణ,జోనల్ కమిషన్ ఆర్.జి.వి కృష్ణ సునీల్,పద్మావతి,మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారావు మాస్టర్,సీనియర్ మహిళ నాయకురాలు పేడాడ రమణికుమారి,డైరెక్టర్లు పైడి శ్రీను,దిడ్డి రమేష్,ప్రసన్న రెడ్డి, మండల కన్వీనర్ వసంతల అప్పారావు,51వార్డు నాయకులు పైడి ప్రతాప్,బి తిరుమలరావు,మెట్ట దమయంతి,కరిమిరెడ్డి శ్యామ్, పొన్నాడ అప్పారావు మాస్టర్,రత్నం, వరలక్ష్మి,రాణి, రెడ్డి,భాను,వినోద్, అప్పలనాయుడు, రంజిత్,జీవీఎంసీ అధికారులు,సచివాలయం సిబ్బంది,మెడికల్ సిబ్బంది,వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 20 లక్షలతో లక్ష్మీదేవి అలంకరణ

### -ఐదు వేల రూపాయల విరాళం అందించిన నర్సింగరావు



గాజువాక, అక్టోబరు18, మేజర్ న్యూస్: శరన్నవరాత్రులు నాలుగవ రోజైన బుధవారం నాడు లక్ష్మీదేవి అలంకరణలో దుర్గాదేవిని అలంకరించారు. గాజువాక చినగంట్యాడ నాయుడోరు వీధిలో బాలగణపతి దుర్గాదేవి యూత్ ఆధ్వర్యంలో దుర్గాదేవి శరన్నవరాత్రుల పూజలు ఘణంగా నిర్వహిస్తున్నారు. బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ముఖ్య అతిథిగా పాల్గొని ఇరవై లక్షల రూపాయలతో అలంకరించిన లక్ష్మీదేవి రూపంలో వున్న అమ్మవారిని దర్శించుకుని ఐదువేల రూపాయలను విరాళంగా అందజేశారు. అనంతరం జరిగిన ఐదు వేల మంది భక్తులకు అన్న సమారాధన కార్యక్రమాన్ని కేఎన్ఆర్ ప్రారంబించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఐదు వేల రూపాయల నగదు విరాళం కే ఎన్ ఆర్ అందజేసారని ప్రతి సంవత్సరం నరసింగరావు అన్ని విదాల సహాయ సహకారాలు అందజేస్తున్నారని నిర్వాహకులు పృధ్వీ తెలిపారు. కార్యక్రమంలో దిలీప్,నాగేస్,స్వామి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## తానాంలో జగనన్న ఆరోగ్య సురక్ష



పరవాడ, అక్టోబర్ 18, మేజర్న్యూస్: జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా గ్రామాల్లో ప్రజలకు ప్రత్యేక వైద్య సేవలు అందించేందుకు గాను శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పెందుర్తి ఎమ్మెల్యే అదిప్ రాజ్ అన్నారు. బుధవారం గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అదిప్ రాజ్ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న ప్రత్యేక ఆలోచనతో గ్రామాల్లో ప్రజలు ఆసుపత్రులకు రాకుండానే వారు ఉంటున్న ప్రదేశాల్లో వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేకంగా వైద్యులు ,సిబ్బందితో శిబిరాలు నిర్వహిస్తూ అక్కడికక్కడే వారికి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసిపి సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు , జె డ్పిటిసి పైల సన్యాసిరాజు,పెందుర్తి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పైల అప్పల నాయుడు, వై.సి.పి నాయకులు కావలి రాజు, కావలి వాసు, బత్తి అప్పారావు, గోరుపుటి శ్రీను, గోరుపుటి అప్పారావు, అశోక్, మొల్లి వెంకట్, కావలి అప్పలరాజు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ లు, స్పెషలిస్ట్ లు, వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది, ప్రజలు , తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ సింహాద్రి సందర్శించిన ఎన్ ఈ ఎఫ్ ఐ చైర్మన్



పరవాడ అక్టోబర్ 18 మేజర్ న్యూస్:ఇటీవల న్యూ ఢిల్లీ లో జరిగిన ఎన్ టి పి సి ఎగ్జిక్యూటివ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎన్ ఈ ఎఫ్ ఐ ఏన్నికలలో చైర్మన్ గా ఎన్నికైన సురేష్ బాబు చైర్మన్ హోదాలో మొదటిసారిగా సింహాద్రి ఎన్టీపీసీ ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్ టి పి సి మజ్దూర్ యూనియన్ అధ్వర్యంలో ఎన్ ఈ ఎఫ్ ఐ చైర్మన్ సురేష్ బాబు కు ఐ ఎన్ టి సి తరఫున యూనియన్ సభ్యులు ఘనంగా సత్కరించారు .అనంతరం వారు చైర్మన్ హోదాలో సురేష్ బాబు ఎంప్లాయిస్ విషయంలొ మరిన్ని మెరుగైన కార్యక్రమాల చెయ్యాలని, మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని యూనియన్ సభ్యులు ఆకాంక్షించారు. అనంతరం జరిగిన సన్మాన కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ ఎం జె పి లెనిన్ , ప్రధాన కార్యదర్శి బి.భీమరాజు మరియు ఎన్ టి పి సి సింహాద్రి ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సెంథిల్ , యూనియన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఉక్కు ఉద్యోగులకు 60బోనస్ ఇవ్వాలి



గాజువాక, అక్టోబరు 18, మేజర్ న్యూస్:ఉక్కు ఉద్యోగులకు ఆరవై వేలకు తగ్గకుండా బోనస్ ను యాజమన్యాం తక్షణమే ప్రకటించాలని స్టీల్ ఇంటక్ అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు డిమాండ్ చేశారు. కార్మికులకు బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ప్లాంట్ పరిపాలన భవనం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్లాంట్ ఉద్యోగులకు వేతన ఒప్పందం అమలు చేయాలని, బీఎఫ్ -3ను ప్రారంభించాలని, ఇన్సెంటీవు పాతపద్ధతిలో ఇవ్వాలని, గత ఏడాది పెండిం గ్లో ఉన్న 9500బోనస్ నగదును ఇవ్వాలని, కార్మికులకు న్యాయంగ రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలను కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కారు రమణ, బీఎన్.రాజు, కొవిరి అవతారం, ఎంఎస్ఆర్.ప్రసాద్, పీవీ.నగేష్, బీఎంకె. నాయక్, నాయుడు, పీవీ. రమణమూర్తి, జీవీ, సుబ్బయ్య, కొమ్ము ప్రసాద్, కరణం సత్యారావు, బొడ్డు రమణ, ప్రగడ వేణుబాబు, మంత్రి గోపినారాయణ పాల్గొ న్నారు

ఋఋఋఋఋ

## నృత్య అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం



విశాఖపట్నం, అక్టోబర్ 18, మేజర్ న్యూస్:శివపార్వతులు నృత్య అవతారంలో అమ్మవారు భక్తులకు బుధవారం దర్శనమిచ్చారు. సీతమ్మధారలో గల శ్రీ మహాగణపతి ప్రసన్న వెంకటేశ్వర శ్రీ అయ్యప్ప శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీదేవి నవరాత్రి శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అమ్మవారు శివ పార్వతి నృత్య అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. వేకువ జాము నుండి దుర్గా హోమం, శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి అభిషేకము నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం



నారాయణ సేవలో భాగంగా సుమారు 1200 మందికి ప్రసాదాన్ని అందజేశారు. సాయంత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తిరువీధోత్సవాన్ని నిర్వహించారు. అమ్మవారిని స్వామివారిని భక్తులు దర్శించుకుని ప్రసాదాన్ని స్వీకరించారు. ఎక్కడ ఎవరికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గం మండలం-1 సమీక్ష సమావేశం



అక్కయ్యపాలెం మేజర్ న్యూస్:విశాఖ ఉత్తర నియోజకవర్గం సీతమ్మదార కె ఎస్ పి ఫంక్షన్ హాల్లో మండలం-1(14,24,25 వార్డులుకు) సంబంధించి సమీక్ష సమావేశం విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్,పార్టీ మండల అధ్యక్షులు కటుమూరి సతీష్,ఫ్లోర్ లీడర్,మండల పార్టీ అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు,కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు,సాడి పద్మారెడ్డి,సారిపిల్లి గోవింద్, రాష్ట్ర యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత,మండల ఇంచార్జ్ లు జి.వి రమణి,మురళీక్రిష్ణ రెడ్డి,మాజీ కార్పొరేటర్ బాక్సర్ రాజు,సింహాచలం దేవస్థానం బోర్డు సభ్యులు సంపగి శ్రీనివాసరావు,జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఆళ్ల శివగణేష్,సీనియర్ నాయకులు తాడి జగనాదరెడ్డి,గుడ్ల భాస్కర రెడ్డి,బల్లా శ్రీనివాస్,బోగవల్లి గోవింద్,ప్రవీణ్ రాజు,కోడూరి సుశీల,గుడ్ల అశోక్ రెడ్డి,కె.సత్యనారాయణ సీతాకుమారి,బొచ్చు క్రిష్ణ, కామేశ్వరరెడ్డి,దల్లి రామకృష్ణ,మువ్వల సంతోష్,వెంకటేష్, గురు,చిన్న, ప్రకాష్,శేఖర్,శ్రీధర్,రామిరెడ్డి,రాజ్ కుమారి,లింగేశ్వరరావు, నవీన్,అప్పన్న,సన్నీ,జయ,పద్మావతి,వానపల్లి బాబు,సచివాలయం కన్వీనర్లు,గృహ సారథులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం- ధర్మాన కృష్ణ దాస్

పోలాకి,మేజర్‌న్యూస్: సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ దిశగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అడుగులు వేస్తున్నారని , అందులో భాగంగానే ప్రజల ముంగిటకు మెరుగైన వైద్యం అందించే ఈ జగనన్న సురక్ష కార్యక్రమం అని మాజీ ఉప ముఖ్య మంత్రివర్యులు జిల్లా పార్టీ అధ్యక్షులు నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణ దాస్ పేర్కొన్నారు. బుధవారం పోలాకి మండలం తలసముద్రం సచివాలయం పరిధిలో జగనన్న



ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఉచిత వైద్య పరీక్షలు, వైద్యం, మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. వైద్యాన్ని మన ఇంటి వద్దకే నేరుగా తీసుకువచ్చిన ఘనత మనసున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో సుమారు 63 రకాల వైద్య పరీక్షలు, 112 రకాల మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో అవసరానికి ఒక అంబులెన్స్ ను కూడా అందుబాటులో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపీపీ ముద్దాడ బైరాగి నాయుడు, మండల నాయకులు కణితి కృష్ణారావు ఎం పి డి ఒ ఉషశ్రీ డి టి శ్రీనివాసరావు ఇ ఒ రవికుమార్ డా. శ్రీనాథరావు బావన వరదరాజులు ఎం పి టి సి బావన వైకుంఠరావు బావన వరదరాజులు బి గడ్డయ్య తూలుగు అశోక్ చింతాడ ఉమా బెండి శ్రీనివాసరావు వ్యాపడ ధర్మారావు జె సి ఎస్ కన్వీనర్ కణితి సత్తిబాబు ఎస్ సి సెల్ అధ్యక్షులు కె లక్ష్మణరావు మండల యువజన నాయకులు ఆర్ త్రినాథరావు పోలాకి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, డాక్టర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు సచివాలయ సిబ్బంది అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలకు ప్రత్యేక రైళ్లు నడపాలి

**-విశాఖ-వారణాసి రైలును కాశీ అన్నపూర్ణ ఎక్సప్రెస్ గా పేరు మార్చాలి**

**-వాల్తేర్ డీఆర్ఎంకు ఎంపీ రామ్మోహన్ నాయుడు లేఖ**

శ్రీకాకుళం మేజర్ న్యూస్ అక్టోబర్ 18:శ్రీకాకుళం: ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన వేలాది మంది భక్తులు ఏటా అత్యంత నియమ నిష్టలతో చేపట్టే అయ్యప్ప దీక్షలను దృష్టిలో పెట్టుకుని శబరిమలకు ప్రత్యేక రైళ్లు నడపాలని శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు కోరారు. ఈ మేరకు తూర్పుకోస్తా రైల్వే వాల్తేర్ డివిజనల్ మేనేజర్ సౌరభ్ ప్రసాద్ కు బుధవారం లేఖ రాశారు. ఈ సందర్భంగా... 41 రోజులు భక్తిశ్రద్ధలతో పూజలు చేసే దీక్షాధరులు ఇరుముడితో శబరిమలేశుని దర్శించుకునేందుకు వెళ్తుంటారని గుర్తు చేశారు. ధార్మికతలో ఎంతో ప్రత్యేకత ఉన్న ఈ యాత్రకు సరిపడ రైళు లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికే దీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో, నవంబర్ 15 నుంచి సంక్రాంతి వరకు ఎర్నాకులం / కొల్లం మధ్య ప్రత్యేక రైళ్లు నడపాలని పేర్కొన్నారు.



**త్వరితగతిన ప్రారంభించాలి..**

రైల్వే శాఖ ఇటీవల ప్రకటించిన విశాఖ – వారణాసి (18311 / 18312) ఎక్స్ ప్రెస్ రైలు సేవలను వీలయినంత త్వరగా ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని విన్నవించారు. అలాగే.. ఈ రైలుకు "కాశీ అన్నపూర్ణ ఎక్స్ ప్రెస్" గా నామకరణం చేయాలని సూచించారు. దీని కారణంగా భక్తులు సులభంగా రైలును గుర్తించడంతో పాటు ఆధ్యాత్మికత భావన సైతం నెలకొంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఆరోగ్య సురక్షలో వైద్యుల సేవలు మరువలేనివి

కొత్తూరు అక్టోబర్18(మేజర్ న్యూస్)వైసీపీ ప్రభుత్వంఅమలు చేస్తున్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న వైద్యాసేవలు అంది స్తున్న డాక్టర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది సేవలు ఎన్నటికీ మరువ లేనివి పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డిశాంతి అన్నారు.బుధవారం కొత్తూరు 2సచివాల యంలో నిర్వహించిన ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఆమె వైద్య సిబ్బందికి కితాబిచ్చారు. ముఖ్యమంత్రి అమలు చేస్తున్న ఆరోగ్య సురక్ష ప్రజలందరికీ రక్షని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐసి డియస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు తమ స్వంత నిధులతో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను ఎమ్మెల్యే శాంతి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐ సి డి యస్ ఆధ్వర్యంలోగర్భిణులకు సీమంతం చేశారు. కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ పడాల కృష్ణవేణి అధ్యక్షత వహించారు. తహసీల్దార్ యం



చక్రవర్తి , యంపిడిఓ పావని, ఇ ఓ పి ఆర్ డి కృష్ణారావు, డాక్టర్లు రాంబాబు , తేజస్విని, రామకృష్ణ, గైనకాలజస్ట్ డాక్టర్ శ్రావని, చిన్న పిల్లలు వైద్యనిపుణులు డాక్టర్ దివ్య, హెల్త్ ఆఫీసర్లు బుజ్జి బాబు, కృష్ణమూర్తి, ఐ సి డి యస్ ప్రాజక్ట్ అధికారిని విమల కుమారి, సూపర్ వైజర్ లింగాల శాంతి కుమారి, వైసిపి జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు , కొత్తూరు కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు సిహెచ్ సూర్యనారాయణ,మండల పార్టీ అధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు, జె యస్ కే మండల కన్వీనర్ గండివలస ఆనందరవు, జడ్య పి టి సి కామక భాగ్యావతి , యల్ తిరుపతి రావు, సర్పంచ్ లు పెదకోట సాదుబాబు , వై ధర్మారావు, యంపిటిసిలు జి రత్నకుమారి, లక్ష్మీనారాయణ, పంకజ దాసు తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు ఫిర్యాదులపై కేసులు నమోదు చేయాలి

**-ఓటర్ల జాబితాలు క్షుణ్ణంగా పరిశీలించాలి**

**-జిల్లా రెవెన్యూ అధికారి ఎం గణపతి రావు**

శ్రీకాకుళం, అక్టోబర్ 18 :ఒకే వ్యక్తి ఐదు అంతకుమించి ఆన్లైన్లో నమోదు చేసుకునే రిజిస్ట్రేషన్ల పట్ల కఠినంగా వ్యవహరించాలని, తప్పుడు ధ్రువీకరణ పత్రాలు అప్లోడ్ చేసే వారిపై కేసులు నమోదు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం గణపతి రావు పేర్కొన్నారు. భారత ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన పలు రాజకీయ పార్టీల వినతులు, ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించాలని సిబ్బందిని ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని రెవెన్యూ అధికారి వారి కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో 15వ వారపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్లను తొలగించాలంటూ వచ్చే తప్పుడు ఫిర్యాదుల విషయంలో కూడా ఒకే వ్యక్తి 5 కంటే ఎక్కువ తప్పుడు ఫిర్యాదులు చేసినట్లయితే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఈసిఐ సూచనల ప్రకారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు స్థానిక బీ.ఎల్.వోకి ఒకేసారి, ఒకేరోజులో 10 దరఖాస్తులను బల్క్‌లో ఫైల్ చేయవచ్చని, క్లెయిమ్‌లు అభ్యంతరాలను దాఖలు చేసే మొత్తం వ్యవధిలో బూత్ లెవెల్ ఏజెంట్ 30 కంటే ఎక్కువ దరఖాస్తులు ఫైల్ చేసినట్లయితే, క్రాస్ వెరిఫికేషన్ తప్పనిసరిగా ఈఆర్వో లేదా ఏ ఈ ఆర్ వో ద్వారానే చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రౌతు శంకర్రావు, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పీఎంజే బాబు, భారతీయ జనతా పార్టీ నుంచి ఇప్పిలి సీతా రాజు, కాంగ్రెస్ పార్టీ నుంచి దేసెళ్ల గోవింద మల్లి బాబు, బి.ఎస్.పి నుంచి రామా రావు, సి సెక్షన్ సుపరెడెంట్ ప్రకాష రావు తదితరులు పాల్గొన్నారు.



## బోర్డు బంగ్లా స్థలం ప్రభుత్వానిదే...

**జడ్పీ సీఈఓ ఆర్. వెంకట్రామన్.**



నరసన్నపేట అక్టోబర్ 18 (మేజర్ న్యూస్): నరసన్నపేట పట్టణ పరిధిలో ఉన్న బోర్డు బంగ్లా స్థలం ప్రభుత్వానిదేనని, ఇతరులు ఆ స్థలాన్ని ఆక్రమించకుండా పరిరక్షించాలని,జడ్పీ సీఈఓ ఆర్.వెంకట్రామన్ అధికారుల ఆదేశించారు. ఆస్థలంలో వాణిజ్య సముదాయాల నిర్మాణం చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ స్థలాలను పరిరక్షించవలసిన బాధ్యత అధికారులపై ఉన్నా, చూసి చూడనట్టు వ్యవహరించడంతో ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నాయి.అనధికార ఆక్రమణలు,నిర్మాణాలు పట్టణంలో జరుగుతున్నాయి.

## బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా ఆదినారాయణ

రణస్థలం,మేజర్‌న్యూస్:బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా దుక్క ఆదినారాయణను నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి, నేను పార్టీకి చేసిన సేవలను గుర్తించి నన్ను బీజేపీ ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యదర్శి గా బాధ్యతలు కల్పించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరికి, ఎస్సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్ కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జి తపన చౌదరికి, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పి వి ఎన్ మాధవ్ కి, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అయ్యాజీ వేమాకి, విజయనగరం జిల్లా ఇంచార్జి రామరాజుకి, జిల్లా అధ్యక్షులు నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఈఆర్)కి రాష్ట్ర,జిల్లా నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను. నా ఈ బాధ్యతను నిరంతరం నెరవేర్చుతూ, పూర్తి స్థాయిలో పార్టీ అభివృద్ధికి అవిరాళంగా కృషి చేస్తానని మనవి చేస్తూ ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.



## జైల్లో ఉన్న ముద్దాయిల కేసుల్లో పోలీసులు చార్జిషీట్లు త్వరగా ఫైల్ చేయాలి

**జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా**

శ్రీకాకుళం, అక్టోబర్ 18: జైల్లో ఉన్న ముద్దాయిల కేసుల్లో పోలీసులు చార్జిషీట్లు త్వరగా ఫైల్ చేయాలి అని జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా అన్నారు. గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ వారి ఆదేశాల మేరకు శ్రీకాకుళం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు అధ్యక్షులు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జునైద్ అహ్మద్ మౌలానా నేడు జిల్లా కోర్టు ప్రాంగణంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అండర్ ట్రయల్ ప్రిజనేర్స్ రివ్యూ కమిటీ మీటింగ్ ను నిర్వహించారు ఈ కార్యక్రమంలో జడ్జిగారు మాట్లాడుతూ జైల్లో ఉన్న ముద్దాయిల కేసులు విషయంలో పోలీసులు త్వరిత గతిన చార్జీ ఫైల్ చేయాలని జైల్లో ఉన్న ముద్దాయిల కేసులు పై వ్యక్తిగత శ్రద్ధ పెట్టి వారి కేసులు త్వరగా పరిష్కారం చేయటానికి పోలీసులు ఎక్సైజ్ యంత్రాంగము వ్యక్తిగత శ్రద్ధ పెట్టి సమిష్టిగా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లాలోని మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తులు భాస్కరరావు ఫణికుమార్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఆర్ సన్యాసినాయుడు డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీసర్ గణపతి అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విఠలేశ్వర రావు జిల్లా జైలు సూపరింటెండెంట్ నబి ఖాన్ పోలీస్ అధికారులు ఎక్సైజ్ అధికారులు జైలు అధికారులు డెప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ మెట్ట మల్లేశ్వరరావు పాల్గొన్నారు.



### ఆరోగ్య సురక్షలో నాణ్యమైన వైద్యం అందేలా
# కృషి చేస్తున్నా అన్నా బత్తుల హేమంత్



**మునగపాక, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా మేలైన నాణ్యమైన వైద్య సేవలు అందే విధంగా చర్యలు తీసు కోవడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అన్నాబత్తుల హేమం త్ అన్నారు మండలంలోని గంటవానిపాలెం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని బుధవారం స్థానిక ఎంపీపీ మల జయలక్ష్మి రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ ప్రారంభించారు ఈ శిబిరాన్ని డాక్టర్ హేమంత్ పరిశీలించి గ్రామంలో అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు అనంతరం ఎమ్మెల్యే కన్నబాబురాజు డీసీసీబీ మాజీ చైర్మన్ ఉప్పలపాటి సుకుమార్ వర్మ జెడ్పిటిసి పెంటకోట సోంబాబు వైసిపి మండల కన్వీనర్ ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు స్థానిక ప్రజాప్రతినిధులు వైద్య శిబిరాన్ని పరిశీలించ ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో స్థానిక డాక్టర్లు డాక్టర్ విమలగిరి డాక్టర్ వినోద్ కుమార్ ప్రముఖ స్పెషలిస్ట్ డాక్టర్లు రాజ్ కుమార్ సుంకర ఇస్తారు వైద్య సిబ్బంది సి హెచ్ ఓ దేవకాంత హెల్త్ సూపర్వైజర్లు మహేష్ వి ఎస్ ఎం లక్ష్మి వైద్య సేవలు అందించారు.

# జగనన్న ఆరోగ్య సురక్షతో అందరికీ అందుబాటులో వైద్యం

**- ఉమ్మడి జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ బాపూజీనాయుడు వెల్లడి**



**గరుగుబిల్లి, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** జగనన్నఆరోగ్య సురక్ష కార్యక్ర మముతో అందరికీ అందుబాటులో వైద్యంతో పాటు ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యముగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మానికి శ్రీకారం చుట్టారని ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరి శర్ల. బాపూజీనాయుడు అన్నారు. మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను సందర్శిం చారు. ఈ సందర్భముగా వైద్య శిబిరాలను పరిశీలించి వైద్య సహాయముని మిత్తంవచ్చే పలువురిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య ఆంధ్రప్ర దేశ్ లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం చేపట్టిన బృహత్తర కార్యక్రమంపై అవగా హన కల్పించారు. అనంతరం జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీనాయుడు మాట్లాడు తూ ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిజగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తల పెట్టారన్నారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైయస్సార్ కాంగ్రె స్ పార్టీ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రభుత్వమని పేదవారికి నాణ్య మైన వైద్యం ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగ న్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమును ప్రారంభించడం జరిగిందన్నారు. వైద్య సహాయం నిమిత్తం వచ్చే వారికి వైద్య పరీక్షలు నిర్వ హించడంతో పాటుతద్వార నాణ్యమైన మందులు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా నిర్వ హించిన వైద్య శిబిరంలో వైద్యాధికారులు డాక్టర్ పి.ఏ ప్రియాంక, తదితరు లు వైద్యసేవలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి. పైడితల్లి, మండలఇన్చార్జి తహసిల్దార్ పెల్లూరి. సత్యలక్ష్మికు మార్, ఎంపీడీవో కార్యాలయం ఏవో నాలి. అర్జునరావు, గులిపల్లి. ప్రవీణ్ కుమార్ గ్రామపంచాయతీ కార్యదర్శులుసూరు. శ్రీనివాసరావు, నీరస. రవికు మార్, వైద్య సిబ్బంది గుంట్రెడ్డి. సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న ఉపా ఎన్ఐఏ చట్టాలను రద్దుచేయాలి

**- పౌర, ప్రజా సంఘాల నేతలు డిమాండ్**
**- జర్నలిస్టులు, పౌరప్రజాస్వామిక సంఘాలు, న్యాయవాదులపై బనాయించిన కేసులను ఎత్తివేయాలి**

**విశాఖపట్నం, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** భావ స్వేచ్ఛ ప్రకటనను హరిస్తూ ప్రజా స్వామ్యాక, జర్నలిస్టుల, లాయర్లు మీదా అక్రమంగా బనాయించిన ఉపా కేసులను, ఎన్ ఐ ఏ దాడులను వెంటనే ఎత్తివేయాలని పౌర ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేశారు. జర్నలిస్టులు, పౌర ప్రజాస్వామిక హక్కుల సంఘాల పై న్యాయవాదులపై ఎన్ ఐ ఎ దాడులకు వ్యతిరేకంగా బుధవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం ముందు పౌర ప్రజా సంఘాల నేతలు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ భారతదేశం జి 20 దేశాల సమావేశాలు జరిపి న్యూఢిల్లీ తీర్మానం ఎకగ్రీవంగా ఆమోదింప చేసిందని అందులో శాంతిని కోరుకొంటున్నట్లు ప్రజల ప్రజాస్వామిక హక్కులకు పూచి పడుతున్నట్లు కూడా తీర్మానం. చేసిందని పేర్కొన్నారు. ఆచరణలో సర్వసత్తాక సార్వభౌమ లౌకిక గణతంత్ర ప్రజ స్వామిక రాజుంగాన్ని తుంగలో తొక్కి భిన్నత్యాన్ని నిరసనను తీవ్రంగా పరిగణిస్తూ నిరంకుశ దాడులకు పాల్పడిందని ఆవేదన




వ్యక్తం చేశారు. ఉపా క్రింద అరెస్ట్ చేసిన వారందరినీ భేషరుతూ విడుదల చేయాలని, న్యూస్ క్లిక్ కార్యాలయంపైన, పాత్రికేయులు పైన ఢిల్లీ పోలీసులు చేసిన దాడిని ఖండించారు. రాజ్యంగ వ్యతిరేక, చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడుతున్న ఎన్ ఐ ఏ పైన విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పౌర ప్రజా సంఘాల నేతలు పి చంద్రశేఖర్, ఎం లక్ష్మీ, వెంకటలక్ష్మి, అనురాధ, లలిత, పద్మ, అన్నపూర్ణ, బి వెంకట్రావు, సలీం, సీతారాం, గోవింద్, నాగభూషణం, శ్రీను, అప్పలరాజు, సూరప్పడు, ఎస్ కె రెహమాన్, రవి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతయ పవర్ లిఫ్టింగ్ లో బంగారు పతకాన్ని కైవసం చేసుకున్న విశాఖ వాసి..

**- నేపాల్ లో పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ లో గోల్డ్ మెడల్ సాధించిన గణేష్**




**మద్రిపాలెం అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** విశాఖ 53 వ వార్డు మద్రిపా లెం, జాకీర్ హుస్సేన్ నగర్ గ్రామానికి చెందిన రాయి గణేష్ (27) నిరుపేద కుటుంబం నుంచి వచ్చి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని నేడు అంతర్జా తీయ పవర్ లిఫ్టింగ్ లో బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఈ నెల 5,6,7,8 తేదీల్లో నేపాల్ పొకరోలో జరిగిన ఎస్ బి కే ఎఫ్ 8 వ అంతర్జా తయ పోటీలో పాల్గొన్న గణేష్ గోల్డ్ మెడల్ సాధించి తన కీర్తిని దేశానికి చాటి చెప్పారు. తన చిన్న వయస్సు నుండి పవర్ లిఫ్టింగ్ వైపు ఉన్నా ఆసక్తితో మద్రిపాలెం అర్.కే జిమ్ లో ట్రైనర్ రామకృష్ణ చేత శిక్షణ పొంది అనేక పతకాలు తన సొంతం చేసుకున్నారు. మాధవధర లో మ్యాక్స్ ఫిట్నెస్ జిమ్ లో ట్రైనర్ గా ఉంటూ జిల్లా, రాష్ట్ర, దేశ స్థాయిలో నే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపును తెచ్చుకున్నారు. గణేష్ తండ్రి తన చిన్న వయసులోనే మరణించడంతో కుటుంబ బారం తన తల్లి ముత్యాలమ్మ మీద పడింది. కుటుంబ ఆర్థిక పరిస్థతుల నేపథ్యం లో కేవలం 10 వ తరగతి వరకు చదువుకున్నా గణేష్, మొదటి నుంచి పవర్ లిఫ్టింగ్ వైపు ఆసక్తి కనబరిచి నేడు రాష్ట్రస్థాయిలో 10 సార్లు బంగారు పతకాలు సాధించారు. రాష్ట్ర, దేశ స్థాయిలో పతకాలు సాధించిన గణేష్ ను ఇప్పటి వరకు ప్రభుత్వం గుర్తించకపోవడం గమనర్హం. అయితే ప్రభుత్వ సహకారం తనకు అందితే ఏసియన్, కామన్వెల్త్ పోటీల్లో బంగారు పతకాన్ని సాధించింది, భారత దేశ కీర్తిని ప్రపంచానికి చాటి చెబుతానని, అదే తన అంతిమ లక్ష్యమని గణేష్ అంటున్నారు.

# శ్రీకృష్ణ కాలేజీలో జాబ్ మేళా..



**తగరపువలస, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** శ్రీకృష్ణ డిగ్రీ కాలేజ్ లో మంగళవారం నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలో 40 కి పైగా విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ ఇంటర్వ్యూస్ యారియా సంస్థ ద్వారా శ్రీకృష్ణ కాలేజీ చైర్మన్ బి నర్సింగ్ రావు ఆధ్వర్యంలోనిర్వహించబడినవి. ఇంటర్వ్యూలో భాగంగా పలు కంపెనీలు అనగా వరుణ్,బజాజ్, పెప్,కాన్సట్రిక్స్, కేపీ,జన్పాక్ట్ వంటి సాఫ్ట్వేర్ సంస్థల యొక్క ప్రతినిధులు పాల్గొని ఎంపి కార్యక్రమాలు నిర్వహించారు. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులను చైర్మన్ నర్సింగరావు ప్రిన్సిపల్ జై సతీష్ కుమార్ వాయిస్ ప్రిన్సిపాల్ కె చిట్టి రెడ్డి అధ్యాపకులు తదితరులు అభినందించారు.

# గంభీరంలో జగనన్న ఆరోగ్య సురక్ష



**ఆనందపురం, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఈ రోజు ఆనందపురం మండలం గంభీరం పంచాయతీ లో జగనన్న ప్రవశపెట్టిన ఆరోగ్య సురక్ష భాగంలో పంచాయతీ నుంచి వచ్చిన ప్రజలకు వివిధ రకాల ఆరోగ్య సమస్యలను వైద్య సిబ్బంది చూడటం జరిగింది. వారికి మందులు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిది గా మాజీ మంత్రివర్యులు బీమిలి నియోజకవర్గం శాసనస భ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసు జడ్పీటీసీ కోరాడ వెంకటరావు, పార్టీ అధ్యక్షు డు బంక సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, మహంతి శివాజీ, వైస్ ఎంపీపీ బొట్టా ధనలక్ష్మి రామకృష్ణ, వైస్ ఎంపీపీ పాండ్రకి శ్రీను మాజీ వైస్ ఎంపీపీ ఉప్పాడ సూరిరెడ్డి గంభీరం మాజీ సర్పంచ్ బోయి వెంకట రమణ, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ లు, పార్టీ నాయకులు కార్యకర్తలు కన్వీనర్లు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం స్టాల్ ను పరిశీలించిన అధికారులు



**గరుగుబిల్లి, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** కొమరాడ ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మండల పరిదిలోని తోటపల్లి గ్రామంలో బుధ వారం అంగన్వాడీ వర్కర్లు ఏర్పాటు చేసిన పౌష్టికాహారం స్టాల్ నుమండల పరిషత్ అభివృద్ధి అధికారినిజి. పైడితల్లితో పాటు, మండల ఇ.ఓ.పి.ఆర్.డి.ఎల్ గోపాలరావు వైద్యాధికారులు డాక్టర్ పి.ఎ.ప్రియాంక డాక్టర్ కార్తీక్ లుపరిశీలించారు. ఈ సందర్భంగా స్టాల్‌లో ప్రదర్శించిన పౌష్టికాహారముకు సంబంధించిన సెనగచక్కీలు, బెల్లం అరిసెలు, బాలామృతం తో చేసినలడ్డూలు, నువ్వు ఉండలు, కూరగాయలు, ఆకుకూరలను పరిశీలిం చారు. అనంతరం ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ గర్భిణీలు బాలింతల్లో రక్తహీనతను నివారిం చేందుకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారమును ప్రతి ఒక్కరు తీసుకోవాలని కోరారు. అంగన్వాడీ కేంద్రా ల ద్వారా వైయస్సార్ సంపూర్ణపోషణ మరియు వైయస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ కార్యక్రమం కింద గర్భిణీలు బాలింతలకు ఇంటింటికి రేషన్ పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ.ఓ.పి.ఆర్. డి.ఎల్.గోపాలరావు,ఎంపిడిఓకార్యాలయం ఏ. ఒ.నాలి. అర్జునరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శులుసూరు. శ్రీనివాసరావు, నీరస.రవికుమార్, ఎం.పీ. డీ.వో కార్యాలయ సిబ్బంది గులిపల్లి.ప్రవీణ్ కుమార్, గుంట్రెడ్డి.కృష్ణప్రసాద్, రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది గుంట్రెడ్డి.సురేష్ కుమార్, అంగన్వాడి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## యలమంచిలి నియోజకవర్గంలో రోజు రోజుకు మారుతున్న రాజకీయ పరిణామాలు

**- సుందరపు ఆధ్వర్యంలో జనసేన పార్టీలోకి చేరికలు**




**అచ్చుతాపురం, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలంలో ఆర్ ఆర్ పూడి కాలనీ నుంచి వైయస్సార్సీపి పార్టీ నుంచి పైల బాను, పైల ప్రసాద్, పైల అప్పారావు, రాజాన చంటి, రాజాన రాజు, గోరంట్ల దేవుడు, గోరంట్ల రమణ, చందక చంటి వీరితోపాటు సుమారు 100 మంది గ్రామస్తులు జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు లాలం చందు గారి ఆధ్వర్యంలో నియోజకవర్గ ప్రధాన కార్యాలయం నందు జనసేన పార్టీలోకి చేరారు వీరికి జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎలమంచిలి నియోజకవర్గం ఇంచార్జ్ సుందరపు విజయ్ కుమార్ గారు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు చేరిక అనంతరం విజయకుమార్ గారు మాట్లాడుతూ ఈ రాక్షస పాలన నుంచి కాపాడాలని వైయస్సార్సీపి పార్టీ నుంచి స్వచ్ఛందంగా తరలివస్తున్నారని అన్నారు ఈ యొక్క కాలనీలలోని రోడ్లు పరిస్థితి అధ్వానంగా ఉందని ఎవరికైనా అనారోగ్యం ఏర్పడితే వెంటనే ఆస్పత్రికి తీసుకువెళ్లే పరిస్థితి లేదని స్థానిక ఎమ్మెల్యే కన్నబాబు రాజు మాత్రం తన లేఔట్లకు రాత్రికి రాత్రి పెద్ద పెద్ద రోడ్లు నిర్మించుకుంటాడని వారిపై నిప్పులు చెరిగారు నేను శాసనసభ్యులుగా గెలిచిన వెంటనే ఈ యొక్క కాలనీలపై పూర్తిగా దృష్టి పెట్టి రోడ్లను మిగిలిన వాటిని మెరుగుపరుస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు జనపరెడ్డి శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు బయలపూడి శ్రీరామదాసు, వీర మహిళ మోటూరు శ్రీవేణి, సర్పంచ్ కరెడ్ల సూర్య ప్రకాష్, సమన్వయ కమిటీ సభ్యులు పవన్ విజయ్, రుత్తల శ్రీను తదితరులు పాల్గొన్నారు

## పాఠశాల స్థాయి నుండే సమానత్వ భావన పెంపొందించాలి



**తగరపువలస, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** బంగ్లామెట్ట ప్రధానోపాధ్యాయులు రెడ్డిపల్లి అప్పలరాజు స్థానిక ఒకటవ వార్డు జి వి యం సి ప్రాథమిక పాఠశాల బంగ్లామెట్ట నందు ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం ర్యాలీ, అవగాహన సదస్సు నిర్వహించారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబరు 11న నిర్వహించబడుతోందని బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను, అనర్థాలను నివారించి, వారి హక్కులను తెలియజేసేం దుకు ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని ప్రకటించిందని మహిళల ఆత్మగౌరవం కాపాడడం కోసం పోరాటం చేసిన ఎలానార్ రూజ్‌వెల్ట్ పుట్టిన రోజైన అక్టోబరు 11ను అంతర్జాతీయ బాలికా దినోత్సవంగా ఐక్యరాజ్య సమితి గుర్తించిందని 2012, అక్టోబరు 11న తొలిసారిగా ఈ దినోత్సవం జరుపబడిందని తెలియజేశారు. ప్రపంచవ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు (విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, హింస, బలవంతపు బాల్య వివాహం)పై, వివక్షతపై అవగాహన పెంచడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యమని బాలికలు, యువతులు వారివారి రంగాలలో ప్రచారం, పరిశోధనలకు సంబంధించి సాధించిన అభివృద్ధిని ప్రతిబింబించేలా ఈ దినోత్సవ వేడుకలు జరుగుతాయని విద్యార్థులకు ఉపాధ్యాయులకు వివరించారు. పాఠశాల స్థాయి నుండే బాల బాలికల మధ్య సమానత్వ భావన పెంపొందించాలని తెలియజేశారు. ఉపాధ్యాయులు తల్లి దండ్రులు చిన్నప్పటినుండే తగు సూచనలు ,సలహాలతో అన్ని విషయాలను కూలంకషంగా చర్చించాలని తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగాలలోనూ, బాలికలు అన్ని రంగాలలోనూ బాలురకు దీటుగా ముందుకు దూసుకుపోతున్నారని తెలియజేశారు. బాలిక విద్యపై ఒకటవ వార్డులో ర్యాలీ చేసి ఇంటింటి కెళ్ళి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరహరశెట్టి రమేష్, బుగత మల్లిక, పిన్నింటి నాగమణి , పేరెంట్స్ ఇంటి శాంతి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## అక్కడ అడ్మినే అన్ని పనులు!



(మొదటి పేజీ తరువాయి)

చాలు అన్ని నిర్మాణాలు చకచగా జరిగిపోతున్నాయి. ఆ సచివాలయానికి అడ్మిన్ అతనే ప్లానింగ్ సెక్రెటరీ, వెల్ఫేర్, వీఆర్వో తదితర సెక్రటరీ విధులు కూడా అతనే నిర్వహించడం గమనార్హం. సచివాలయం ఉద్యోగులను డమ్మీ చేసి అడ్మిన్ కన్ను సన్నాళ్లలోనే మిగతా ఉద్యోగులందరూ పనిచేయాలని ఆయన హుకుం జారీ చేయడంతో అక్కడ ఉన్న మిగతా సెక్రెటరీలందరు డమ్మీగా ఆ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. వివరాల్లోకి వెళితే జీవీఎంసీ 73 ,74 వార్డుల ఉమ్మడి సచివాలయం అయిన నెహ్రూ నగర్ లో పనిచేస్తున్న అడ్మిన్ అన్ని తానే నడిపిస్తూ అడిగిన వారికి తన ప్రతాపం చూపిస్తున్నాడు. ఇంటి నిర్మాణం నిర్మించుకోవాలంటే ఆయన కలిస్తే చాలు ఇంటి నిర్మాణానికి అనుమతులు రాకపోయినా ఇంటి నిర్మాణాన్ని చకచగా నిర్మించుకునే విధంగా అక్కడ ప్లానింగ్ సెక్రటరీని తన చెప్పు చేతల్లో పెట్టుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం సాగిస్తున్నాడు. ఇక్కడతో ఆగకుండా ప్రతినెల వృద్ధులకు పంపిణీ చేయవలసిన పెన్షన్ డబ్బులను కూడా అతనే బ్యాంకు కి వెళ్లి డ్రా చేసుకొని వచ్చి మరి వెల్ఫేర్ అందించడం మరో విశేషం. వీఆర్వో నిర్వహించవలసిన విధులను కూడా ఈ అడ్మిన్ నిర్వహిస్తున్నాడు. ఈ వార్డులో ఎవరికైనా ఎటువంటి పని కావలసి వచ్చిన అడ్మిన్ కలిసి ఆయన చేయి తడిపితే చాలు ఎంతటి వారికైనా పనిలో క్షణాల్లో చెక్కబట్టేసే చాకచక్యం ఉండడం వలన ఆ సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ డమ్మీగా ఉంటున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు. అడ్మిన్ సచివాలయం ఉద్యోగిగా విధులు నిర్వహిస్తూ మరోపక్క రియల్ ఎస్టేట్ వ్యాపారం అవార్డులోనే చేస్తున్నారు. 73, 74 వార్డులకు నెహ్రూ నగర్ చివరి ప్రాంతం కావడంతో అధికారులు, కార్పొరేటర్లు పర్యవేక్షణ ఎప్పటికప్పుడు లేకపోవడంతో అడ్మిన్ తన చేయివాటం అధికంగా ఎక్కువగా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్, గాజువాక జోనల్ కమిషనర్ ,ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి అడ్మిన్ పై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఈ సచివాలయం పై నిఘా పెట్టడం వల్ల మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు, పలువురు కోరుతున్నారు.

## సంక్షేమం,అభివృద్ధి,ఆరోగ్యమే సీఎం జగన్ ధ్యేయం

**- డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు**

**దేవరాపల్లి, అక్టోబర్ 18 మేజర్ న్యూస్ :**పేదలకు మెరుగైన అరోగ్య సేవల అందించాలని, అందుకే గ్రామగ్రామాలలోనీ ప్రజానీకానికి అవసం ౹మైన మందులు, వైద్య పరీక్షలు ఉచితంగా అందిస్తూ సంక్షేమం, అభివృద్ధి, ఆరోగ్యమే ధ్యేయంగా ప్రభుత్వం కొనసాగుతుందని డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు తెలిపారు. మండలంలోని రైవాడ గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న అరోగ్య సురక్ష శిబిరాలను మంత్రి పరిశీలించారు. ఈ కార్య క్రమంలో జెడ్పీటీసీ కర్రీ సత్యం, ఎంపిపి కిలపార్తి రాజేశ్వరి భాస్కరరావు, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర రావు తదితరుల పాల్గొన్నారు.

## కడారి రమణను పరామర్శించిన డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు



**దేవరాపల్లి,అక్టోబర్ 18 మేజర్ న్యూస్ :**మండలంలోని నాగయ్యపేట గ్రామ మాజీ ఉపసర్పంచ్ కడారి రమణను ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పరామర్శించారు క్యాన్సర్ వ్యాధితో అనారోగ్యం పాలైన రమణ ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిపై మంత్రి ఆరా తీశారు. త్వరగా కోలుకుని మనోధైర్యంగా ఉండాలని, వైద్య పరమైన సేవలు అందిస్తామని, కుటుంబ సభ్యులకుతెలిపారు. ఆయన వెంట వంటాకు శ్రీను, కొమ్మినేని సన్యాసిరావు, శంభునాయుడు మండల కన్వీనర్ రమణ ఉన్నారు.

## వెంగళరాయసాగరం రిజర్వాయర్ లో 2లక్షల చేపపిల్లల విడుదల



**పార్వతీపురం మన్యం, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** మత్స్య కారులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు వీలుగా రిజర్వాయలలో చేపపిల్లల పెంపకాన్ని ప్రభుత్వం చేపడుతున్నదని విజయనగరం జి ల్లా మత్స్య శాఖ ఉప సంచాలకు లు ఎన్.నిర్మలకుమారి పేర్కొన్నారు. బుధవారం విజయనగరం ఫిష్ సీడ్ ఫారం నుంచి 2లక్షల చేపపిల్లలను తీసుకొని వెళ్లి పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మండలం అన్నమరాజువలసలోని వెంగళరాయ సాగరం రిజర్వాయర్ లో విడుదల చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, రిజర్వాయర్ లలో పెంచుతున్న చేపపిల్లలు మత్స్యకారులకు ఎంతగానో ఉప యోగపడతాయన్నారు. 8 ఎంఎం ఫిష్ పింగర్ లింక్స్ ను విడుదల చేసినట్టు చెప్పారు. లైసెన్స్ సిస్టమ్ ఉన్న ఈ రిజర్వాయర్ లో 412 మంది మత్స్యకా రులు ఆధాపడి జీవిస్తున్నారని ఆమె తెలియజేశారు. వారందరికీ ప్రస్తుతం విడుదల చేసిన చేపపిల్లలు అందివస్తాయని అన్నారు. వైస్ ఎంపిపి సురేష్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం మత్స్యకారుల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు చిన్నప్పన్న, ఉపా ధ్యక్షులు లక్ష్మణరావు, డైరెక్టర్ వెంకటరావు, మన్యం డిఎఫ్ఓ తిరపతయ్య, ఎంపీడీఓ, ఎఫ్డీఓలు శ్రీనివాసు, శ్రీదేవి, గ్రామ సర్పంచ్, జెడ్పీటీసిలు, ఎంపిటిసిలు, మత్స్యశాఖ సిబ్బంది, మత్స్య సహకార సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా 'శ్రీఎరుకుమాంబ' ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారోత్సవం



దొండపర్తి, అక్టోబర్ 13, మేజర్‌న్యూస్: విశాఖ దక్షిణ నియోజకవర్గం, 27వ వార్డు పరిధి దొండపర్తి ప్రాంతంలో శ్రీఎరుకుమాంబ అమ్మవారి ఆలయం ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం బుధవారం ఉదయం అంగరంగ వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ సమక్షంలో ఆలయం ఈఓ రమాబాయి ధర్మకర్త మండలి సభ్యులుతో ప్రమాణస్వీకారం చేయించారు. నీలాపు సర్వేశ్వర రెడ్డి, కె.బ్రహ్మాజీ, పిల్లి స్వాతి, పిల్లి దుర్గ, దళాయి అన్నపూర్ణ, శరగడ నరసింగరావు, బంటుపల్లి సూర్యనారాయణ(చిన్న), పి.లక్ష్మి నారాయణమ్మ, పి.రమణమ్మ, ఎక్స్ ఆఫీసియో మెంబర్‌గా గంగవరపు శ్రీనివాసరావులు ధర్మకర్త మండలి సభ్యులుగా ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం పాలక మండలి సభ్యులందరూ చైర్మన్‌గా నీలాపు సర్వేశ్వర రెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ, మన సంస్కృతి, సంప్రదాయాలను, ఆలయ విశిష్టతను కాపాడుతూ ఆలయాభివృద్ధికి నూతనంగా ఏర్పడిన పాలకమండలి కృషిచేయ్యాలని స్థానిక ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ సూచించారు. భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లిగా గొప్ప పేరు గాంచిన శ్రీఎరుకుమాంబ అమ్మవారి దేవాలయానికి పాలకమండలి లో స్థానం సాధించుకోవడం పూర్వ జన్మ సుకృతంగా భావించాలన్నారు. ఆలయ చైర్మన్ నీలాపు సర్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ, అమ్మవారి సేవ చేసుకొనే భాగ్యం కల్పించిన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, ఇతర వైసీపీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ మైనారిటీ చైర్మన్ జాన్ వెస్లీ, కార్పొరేటర్లు ఆళ్ల లీలావతి శ్రీనివాస్, కోడూరు అప్పలరత్నం, మండల ప్రెసిడెంట్ దొడ్డి బాపు ఆనంద్, వార్డ్ ప్రెసిడెంట్స్ మూలే రామిరెడ్డి, మైఖేల్ రాజు, స్టేట్ డైరెక్టర్లు సకాలభక్తుల ప్రసాద రావు, సనపల రవీంద్ర సనపల భరత్, మాజీ కార్పొరేటర్ రాము, శ్రీనీలమ్మవేపచెట్టు ఆలయ చైర్మన్ బొర్రా విజయలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు పెంటపల్లి సత్యనారాయణ, ఆడివిష్ణు, రమణా రెడ్డి, లండా రమణ, బోణి దేవా, నాయీ బ్రాహ్మణ ప్రెసిడెంట్ త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

# చినపూడి గ్రామాన్ని తరలించాలని గ్రామస్తుల ధర్నా



**అచ్చుతాపురం, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** పరిశ్రమల మధ్యనున్న చినపూడిని తరలించాలని బుధవారం అచ్యుతాపురం ఎపిఐఐసి జెడ్‌ఎం కార్యాలయం వద్ద గ్రామస్తులు ధర్నా చేశారు. నివాసయోగ్యంలేని, కాలుష్యంతో బాధపడుతున్న చినపూడి తరలించి పునరావాసం కల్పించా లని సిపిఎం అచ్చుతాపురం మండల కన్వీనర్ ఆర్. రాము డిమాండ్ చేశారు. ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పరిశ్రమలకు భూములిచ్చిన గ్రామాన్ని తరలించకుండా, పరిశ్రమల్లో ఉపాధి కల్పించకుండా విస్మరించడం విచారకరమన్నారు. గ్రామాన్ని ఆనుకొని ఏసియన్ పెయింట్స్ పరిశ్రమ, సమీపంలో రోడ్డు అవతల ఈటిపి ప్లాంట్ ఉండడంతో తీవ్రమైన కాలుష్యంతో బాధపడుతున్నారని అన్నారు. రాత్రి వేళల్లో వాయు కాలుష్యంతో వాసన భరించలేక తలుపులు వేసుకొని నిద్ర పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. తాగునీరు కలుషితమైందన్నారు. ఏషియన్ పెయింట్ యాజమాన్య ఏర్పాటు చేసిన ఆర్ ఓ ప్లాంట్ నీరు తాగడానికి బాగోలేక రోజుకి 20 రూపాయలు పెట్టి 20 లీటర్లు కొనుక్కొని తాగుతున్నారని తెలిపారు. తరచూ అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని అన్నారు. భూములు తీసుకున్నప్పుడు వృద్ధులకు గేదెలు, ప్రతి కుటుంబానికి ఆర్ కార్డులు, చదువుకున్న యువతకు ఉద్యోగం ఇస్తామన్న ప్రభుత్వ హామీ అమలు కాలేదన్నారు. చినపూడి గ్రామాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించాలన్నారు. విద్యార్హత కలిగిన యువతకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. 2013 భూ సేకరణ చట్ట ప్రకారం పునరావాసం కల్పించి గ్రామాన్ని తరలించాలన్నారు. ధర్నా అనంతరం 2013 ప్రకారం పునరావాసం కల్పించి గ్రామాన్ని తరలించాలని జెడ్ ఎం త్రినాథరావు కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొండ్రపు సోమనాయుడు, ఎస్ఇజెడ్ నిర్వాసితుల సంక్షేమ సంఘం నాయకులు బుద్ధ రంగారావు, గ్రామస్తులు జయమ్మ, నూకరత్నం, అప్పలనరస తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లిలో వెయిట్ లిఫ్టింగ్ పోటీలు ప్రారంభం

**- జ్యోతి ప్రజ్వలన చేసిన రాష్ట్ర ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సత్యనారాయణ**



**అనకాపల్లి, అక్టోబర్ 11, మేజర్ న్యూస్:** అనకాపల్లి వేల్పుల వీధి ఎస్.కే.పి జిమ్ ప్రాంగణంలో బుధవారం విశాఖ ఉమ్మడి జిల్లా స్కూల్ గేమ్స్ సమాఖ్య ఆధ్వర్యంలో వెయిట్ లిఫ్టింగ్ పోటీలను రాష్ట్ర ఉత్తమ వ్యా యామ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, సీనియర్ రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యా యులు కె.ఎన్.వి సత్యనారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉన్న క్రీడలను ఎన్నుకొని ఖాళీ సమయాన్ని వృధా చేయకుండా ఏదో క్రీడలో నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకొని భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలన్నారు. సీనియర్ వెయిట్ లిఫ్టర్ రిటైర్డ్ సౌత్ సెంట్రల్ రైల్వే క్రీడాకారులు శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రీడాకారులు అభివృద్ధి పథంలో పయనిస్తే తమలాగే అనేక ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందని అందుకు తగ్గట్టుగా వ్యాయామ ఉపాధ్యాయులు చెప్పినట్టుగా నడుచుకొని అభివృద్ధి చెందాలని అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు సీనియర్ వెయిట్ లిఫ్టర్ సౌత్ సెంట్రల్ రైల్వే రమణ మాట్లాడుతూ క్రీడాకారులకు ఎంతో మంచి భవిష్యత్తు ఉంటుంది కాబట్టి క్రమశిక్షణతో క్రీడల్ని నేర్చుకొని తద్వారా భవిష్యత్తుని నిర్మించుకోవాలని తెలియజేశారు. అలాగే స్కూల్ గేమ్స్ కార్యదర్శి మోటూరు వెంకట నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ జిల్లా పోటీలు ఇక్కడ నిర్వహించడం దానికి సహకరించినందుకు వైఎస్సార్ సీపీ నాయకులు జానకిరామరాజు, రమేష్ సహకారాలు అందించినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఎస్.వి నరసింహం నిర్వహణలో ఈ కార్యక్రమం జరుగుతుందని మోటూరి నాగేశ్వరరావు తెలిపారు. జిల్లా నుంచి నలుమూలల నుంచి నలభై మంది వ్యాయామ ఉపాధ్యాయులు, నూట యాభై మంది క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అండర్-19లో విజ్‌డమ్ విద్యార్థులు



**అచ్చుతాపురం, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** చిట్టీవలస బొగ్గు రోడ్డు లో ఉన్న విజేడమ్ కాలేజీ విద్యార్థులు సబ్బవరం లో 10-10-2023న జరిగిన సాఫ్ట్ బాల్ పోటీలో విజయం సాధించి రాష్ట్ర స్థాయి కి చేరుకున్నారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులు బి. సుఖీష్ మరియు కె. యస్వంత్ లను ఆ కళాశాల యాజమాన్యం అయినటువంటి పి. అనుపమా జ్యోతిర్మయి, ఎస్. చంద్రమౌళి, ప్రిన్సిపాల్ పి. డి. లక్ష్మణరావు మరియు కళాశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు. గుంటూరులో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు వేరు పాల్గొంటారు అని కళాశాల యాజమాన్యం తెలియజేశారు.

# నేడు రావుపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

**- ఎంపిడిఓ పైడితల్లి వెల్లడి**



**గరుగుబిల్లి, అక్టోబర్ 11, మేజర్ న్యూస్:** ప్రభుత్వంఎంతో ప్రతిష్టాత్మకం గా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సుర క్ష కార్యక్రమమును రావు పల్లి గ్రామంలో బుధవారం నిర్వహిస్తున్నామని ఎం.పి.డి.ఓజి. పైడితల్లి తెలిపారు. ఈ మేరకు స్థానికవి లేఖరులతో మాట్లా డారు. ఈ కార్యక్రమము ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించడం జరుగుతుం దని పేర్కొ న్నారు. ముందుగా నిర్దేశించిన ప్రకారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబి రం నిర్వహిం చేందుకువారం రోజులు ముందు ఇంటింటికీ వెళ్లి ప్రజల ఆరోగ్య అవసరాలను గుర్తించడం, అవసరమైనవారికి గ్రామాల్లోనే ఆరోగ్య శిబిరాలు నిర్వహించి వైద్యం అందించడం,పెద్ద ఆస్పత్రులకు సిఫా రుసు చేయడం లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని రూపకల్పన చేశారని వెల్లడించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా గ్రా మ సచివాలయాల పరిధిలోని వాలంటీర్లు వారిపరిధిలోని అన్ని కుటుంబా లను సందర్శించాలన్నారు. ఇంట్లో ఆరోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించి ఎఎన్ ఎంలు, క్లస్టర్ హెల్త్ ఆఫీసర్లకు సమాచారం అందజేయనున్నారని చెప్పారు. ఈ శిబిరాలు జరిగే సమయానికి అందరి ఆరోగ్యని వేదికలను ఏఎన్ ఎంలు, సీహెచ్‌వోలు సిద్ధం చేస్తారని ఎం.పి.డి.ఓపైడి తల్లితెలిపారు.

# కస్టమర్ టచ్ పాయింట్స్ చేరుకున్న స్కోడా ఇండియా

విశాఖపట్నం ,అక్టోబర్ 18, మేజర్‌న్యూస్ – స్కోడా ఇండియా తమ ఉత్పత్తులతో వినియోగదారుల నమ్మకాన్ని గెల్చుకుని ఇప్పుడు తాజాగా తన ఉత్పత్తి వ్యూహాలను ప్రారంభించిందని మీడియా ప్రతినిధి తెలిపారు. ఇందుకోసం ఈ స్పెషల్ పండుగ సీజన్ ను ఉపయోగించుకుని ఆఫర్లను ప్రకటించిందని . తద్వారా తన నెట్వర్క్ ను భారతదేశం అంతటా 250 కస్టమర్ టచ్ పాయింట్ లకు విస్తరించే మైలురాయిని సాధించిందన్నారు కంపెనీ యొక్క డ్రైవింగ్ కార్లు అయినటువంటి – కుషాక్ (ఎస్ యు వి) , స్లావియా సెడాన్ భారతదేశంలో స్కోడా బ్రాండ్ను మరింతగా పెంచడంలో, విస్తరించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు . దీంతో పాటుగా కస్టమర్ సెంట్రిసిటీపై లేజర్ షార్ప్ ఫోకస్ ఉందని దీనిలో నెట్వర్క్ విస్తరణ కీలక పాత్ర పోషిస్తుందన్నారు స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ నిపెట్రో సాల్క్ మాట్లాడుతూ ఉత్పత్తి వ్యూహాలు వినియోగదారులకు మరింత సన్నిహితంగా, అందుబాటులో ఉండేలా చూసుకోవాలని 250వ కస్టమర్ టచ్ పాయింట్ అనేది దేశవ్యాప్తంగా మేం చేరుకున్న ఒక మైలురాయని నెట్వర్క్ ను విస్తరించడం, కస్టమర్లకు యాజమాన్య అనుభవాన్ని మెరుగుపరచడం మరింతగాకొనసాగిస్తామన్నారు . కర్ణాటకలోని గుల్బర్గాలో సేల్స్ అవుట్లెట్ ప్రారంభోత్సవం ద్వారా 250వ కస్టమర్ టచ్ పాయింట్ ల్యాండ్ చేరుకుందని తెలిపారు.

# చిట్టివలస ఫుట్ బాల్ స్టేడియం అభివృద్ధి చేయాలి

**- జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వినతి**




**అచ్చుతాపురం, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** భీమిలి జోన్ 1వ వార్డు చిట్టివలసలో బంతి ఆట మైదానంను యాథావిధిగా కొనసాగించాలని బుధవారం జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె విశ్వనాథన్ కు శ్రీ పోలమాంబ ఫుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు అక్కరమాని చినబాబు వినతిపత్రం అందజేశారు. ఈ వినతిలో చిట్టివలసలో క్రీడామైదానంగా ( స్టేడియంగా) అభివృద్ధి చేయాలని కోరారు. చిట్టివలస గ్రామ పరిధిలో సర్వే నెం. 35లో 12.30 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉన్నాదని. ఆ భూమి చిట్టివలస జ్యూట్ మిల్లు యాజమాన్యం అనుభవంలో ఉండేదని. ఆ జ్యూట్ మిల్లును పూర్తిగా తీసివేశారని. దానిని అప్పటి నుండి నేటివరుకు క్రీడా మైదానంగా ప్రజలు ఉపయోగిస్తున్నారు. దానిని ప్రజల అవసరార్థం స్టేడియంగా అభివృద్ధి చేసి ప్రజలకు మరిన్ని సౌకర్యాలు కల్పించగలరని స్థానికులు కోరుతున్నారని ఆయన తెలిపారు.

# చిత్తశుద్ధి కలిగిన నాయకుడు గుడివాడ గురునాథరావు



**విశాఖపట్నం, అక్టోబర్ 11, మేజర్‌న్యూస్:** చిత్తశుద్ధి, నిబద్ధత కలిగిన నాయకుడు గుడివాడ గురునాథరావు అని తెలుగు శక్తి అధ్యక్షుడు బి. వి. రామ్ అన్నారు. 68వ జయంతి సందర్భంగా బుధవారం ఉదయం ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనం తరం మాట్లాడుతూ ఆ మహనీయుడు భౌతికంగా దూరమై రెండు దశాబ్దాలు గడిచిపోయినా ఉత్తరాంధ్ర ప్రజల గుండెల్లో ఇప్పటికీ చిరస్మరణీయుడుగా మిగిలిపోయారన్నారు. అందుకు కారణం ఒకటే సిద్ధాంతం, ఒకటే పార్టీ అనే నైజం కలిగిన వ్యక్తిత్వం గుడివాడ గురునాథ రావుది కీర్తించారు. కానీ గుడివాడ అమర్నాథ్ మాత్రం ఎటువంటి సిద్ధాంతాలు లేకుండా ఊసరవెల్లిలా రంగులు మారుస్తూ.. పార్టీలు మారుతున్నారని వ్యాఖ్యానించారు. ముందు కాంగ్రెస్ పార్టీలో రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన అమర్నాథ్ ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారన్నారు. నారా చంద్రబాబు నాయుడు పెట్టిన భిక్షతో తెలుగుదేశం పార్టీలో రాజకీయంగా కార్పొరేటర్గా ఎదిగిన అమర్.. ఆ తర్వాత అవకాశవాదిగా మారిపోయి వైసీపీలో చేరారన్నారు. ప్రస్తుతం వైయస్ జగన్మోహన్ రెడ్డికి బంట్రోతుగా మారిన గుడివాడ అమర్ అని ఎద్దేవా చేశారు. నాతో ముఖాముఖి చర్చికి 15వ తేదీ లోపల మంత్రి అమర్నాథ్ కు దమ్ముంటే రావాలని రామ్ సవాల్ చేశారు.

# జీ లో దసరా కలిసుందాం రా

విశాఖపట్నం, 18 అక్టోబర్: జీ తెలుగు సంప్రదాయం, సంస్కృతిని ప్రతిబింబించే ఉత్సవాలు, వేడుకులను మరింత వినోదంగా మార్చేందుకు దేవీ నవరాత్రులు సందర్భంగా ప్రముఖ నటీనటులతో సంప్రదాయం, సంస్కృతి ఉట్టిపడేలా ఈ దసరా పండుగకి 'దసరా కలిసుందాం రా' అనే ప్రత్యే కార్యక్రమంతో ప్రేక్షకుల ముందుకు వచ్చేస్తోందని మీడియా ప్రతినిధి తెలిపారు. మైమరపించే వినోదం నిండిన దసరా కలిసుందాం రా అక్టోబర్ 22 ఆదివారం, సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానున్నదని వెండితెర, బుల్లితెర ప్రముఖ నటీనటులంతా ఒకేచోట చేరి జరుపుకున్న ఈ ఉత్సవం విజయానికి ప్రతీక అయిన విజయదశమి మరింత ప్రత్యేకంగా మారుస్తుందన్నారు హీరో రవితేజ ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమం ఆద్యంతం తెలుగు ప్రేక్షకులను అలరించనుందని . కార్యక్రమంలో పాల్గొన్న నటీనటులతో రవితేజ సరదా సంభాషణలు ఆద్యంతం అలరిస్తాయన్నారు. ఈ కార్యక్రమానికి జయప్రద, రాశి, సంఘవి, ప్రేమ, యమున, ఆమనివంటిప్రముఖనటీమణులుకూడా హాజరై ప్రేక్షకులకు వినోదం పంచేందుకు సిద్ధమయ్యారన్నారు.

# సిరిదేవిపురంలో బురద కంపు..!

**-మురుకు కూపాలుగా వీధులు..!**

**-వ్యాధులు ప్రబలితే ఎవరు బాధ్యులు**

**-పాలకులారా స్పందించండి. గ్రామస్థులు వేడుకోలు..!**

మెరకముడిదాం అక్టోబరు 18 (మేజర్ న్యూస్) మెరకముడిదాం మండలం సిరిదేవి పురం గ్రామపంచాయతీలో వీధి కాలవలు లేక పారిశుధ్యం విలయతాండవం చేస్తోంది. జగనన్నకు చెబుదాం,గడప గడపకు వంటి



కార్యక్రమాలతో గ్రామాలకు మహర్దశ పడుతుందని పాలకులు చెప్పే మాటలు సిరిదేవిపురం విషయానికొస్తే ఆ మాటలు నీటి మూటలుగానే మిగిలాయని చెప్పకు తప్పదు. తమ గ్రామానికి కాలువలు లేవని గగ్గోలు పెడుతున్న గ్రామస్తులకు వృధా ప్రయాసే మిగిలింది. పాలకులు మాటల్లో చెప్పేది చేతల్లో చేయలేదని విమర్శలు వస్తున్నాయి. దీంతో విసిగి వేసారిన గ్రామస్తులు పాలకులారా స్పందించండి అని వేడుకుంటున్నారు. వీధి కాలవలు యమకూపాల్లా దర్శనమిస్తున్నాయి. కాలువల్లోనూ వీధుల్లోనూ, పేరుకుపోయిన చెత్త మూలంగా ఎప్పుడు ఏ వ్యాధి వస్తుందో తెలియక గ్రామస్తులు భయపడుతున్నారు. "పేరు గొప్ప ఊరు దెబ్బ" అన్న సామెత చందాన కొత్తగా ఏర్పడిన పంచాయితీ అని చెప్పుకోవడానికి తప్ప ప్రజారోగ్యానికి అవసరమైన ఏ ఒక్కఅభివృద్ధి పని ఇక్కడ జరగలేదనే చెప్పాలి. తాగునీటి కోసం రెండు బోర్లు వేయిస్తే ఒక బోరు బావే వాడుతుండటం ఇంకొక బోరు బావిని గాలికి వదిలేయడం వల్ల గ్రామస్తులు కు తాగునీటి వెతలు తీరక అంతంత మాత్రంగానే ఉన్నాయి.ఈ తాగునీటి విషయమై "సూర్య దినపత్రిక"లో అప్పట్లో కొన్ని విమర్శనాత్మక కథనాలు ప్రచురితమైన సంగతి పాఠకులకు తెలిసిందే. దీనికి తోడుఇప్పుడు ప్రజా ఆరోగ్యానికి సంబంధించిన పనులు లేకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు అన్ని ఇన్నీ కావు."కరవమంటే కప్పకు కోపము. విడువమంటే పాముకు కోపము" అన్నట్లు గ్రామస్తులు తమ బాధలు లు ఎవరికైనా చెబుదామనుకుంటే ఏమవుతుందో అని భయపడిపోతున్నట్లు తెలుస్తోంది. ఏమైందో ఏమో గానీ ఈ గ్రామంలో కాలువలు నిర్మాణం నా చేపట్టుటకు "రాజకీయ గ్రహణం "అడ్డు తగులుతుందని గుసగుసలు వినిపిస్తున్నాయి.ఈ కారణంగానే కాలువలు నిర్మాణం ఆగిపోయిందని వినికిడి.ఇల్లలనుండి వెళ్లే మురుగునీరు కు సరైన కాలువలు లేకపోవడంతో ఆ నీరు వీధుల గుండా ప్రవహిస్తుంది. దీంతో వీధులన్నీ బురదతో మురుకు కూపాలుగా మారిపోయాయి. వీధుల గుండా నడిచే వారికి అయ్యో ఈ పంచాయతీకి ఏమిటి ఖర్మ అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు."అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని" ఉందన్నట్లు కొత్తగా ఏర్పడిన ఈ పంచాయతీకి మహర్దశ పడుతుందని ఆశించిన గ్రామస్థులు ఆశలు అడియాసలగానే మిగిలాయి. ఈ పంచాయతీలో ఐదారు నెలల కిందట గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా ఐదు లక్షల రూపాయలు నిధులు వెచ్చించినట్లు4 సమాచారం. అయినా కాలువ పనులు జరగకపోవడం పై గ్రామస్తులు మండిపడుతున్నారు."పేరు గొప్ప ఊరు దిబ్బ" అనే సామెత చందాను పాలకులు మాటల్లో చెప్పే పనులు చేతల్లో చేయడము లేదని, చెప్పడానికి ఈ సిరిదేవపురం ఉదంతమే ఉదాహరణగా చెప్పవచ్చు.



పోనీ అధికారులు స్పందించి సమస్యలను తీరుస్తారంటే అది కూడా కనుచూపుమేరలో కానరావడం లేదు. శివుడు ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు అన్నట్లు పాలకులు పర్మిషన్ లేనిదే అధికారులు మాత్రం ఏం చేయగలరని పలువురు వ్యాఖ్యానించడం కొసమెరుపుగా చెప్పుకోవచ్చు. ఇకనైనా పాలకులు అధికారులు ఏం చర్యలు తీసుకుంటారో వేచి చూద్దాం.

## ఓఎఫ్‌సి కేబుల్ నిర్మాణానికి అటవీ అనుమతులు మంజూరు

పార్వతీపురం, అక్టోబర్18: జిల్లాలో మొబైల్ టవర్ల ఓఎఫ్ సి కేబుళ్లు వేయుటకు అటవీ అనుమతులు మంజూరు చేస్తూ జిల్లా స్థాయి కమిటి నిర్ణయం తీసుకుంది. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటి




జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుదవారం సమావేశం జరిగింది. పాచిపెంట మండలము తోటవలస నుండి మోతుమూరు వరకు ఓ.ఎఫ్.సి కేబుళ్ళ వేయుటకు 0.66 హెక్టార్ ల స్థలం ఇవ్వడం జరగింది. పాలకొండ, భామిని,సీతంపేట, వీరఘట్టం మండలము లలో ఉన్న 55 మంది కి ఆర్.ఓ.ఎఫ్ ఆర్ పట్టలకు గాను 61.34 ఎకరాల స్థలంకు అటవీ అనుమతులు ఇవ్వడం జరగింది. ఇందులో పాలకొండ మండలంలో 8 క్లైమ్ లకు గాను 11.14 ఎకరాలకు, భామిని మండలంలో 11 క్లైమ్‌లకు గాను 11.57 ఎకరాలకు, సీతంపేట మండలంలో 25 క్లైమ్ లకు గాను 27.17 ఎకరాలకు, వీరఘట్టం మండలంలో 11 క్లైమ్ లకు గాను 11.46 ఎకరాలకు ఆర్. ఓ. ఎఫ్.ఆర్ అనుమతులు మంజూరు చేశారు. రెవిన్యూ, అటవీ , గిరిజన సంక్షేమ శాఖలు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి, మంజూరు చేయుటకు సిఫారసులు చేసింది. ప్రభుత్వం ఇచ్చిన సూచనలను అనుగుణంగా, గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి, సామాజిక మార్పుకు, వైద్య అత్యవసర పరిస్థితులు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని అధిక ప్రాముఖ్యత దృష్ట్యా వీటిని మంజూరు చేసినట్లు కమిటీ తీర్మానించింది. ఈ కమిటీ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట రావు,జిల్లా అటవీ అధికారి జి.ఏ.పి.ప్రసూన, పార్వతీపురం ఐటిడిఎ సహాయ ప్రాజెక్టు అధికారి ఏ.మురళీధర్, గుమ్మలక్ష్మీ పురం జిల్లా ప్రాదేశిక సభ్యులు ఎం.రాధిక,జియో ప్రతినిధులు పాల్గొన్నారు.

## నిలిచిన విద్యుత్ సరఫరా

**ఆందోళనలో ప్రజలు...**

వంగర అక్టోబర్ 18 (మేజర్ న్యూస్) మండలంలో బుధవారం సాయంకాలం 6 గంటల నుంచి గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచపోవడంతో గ్రామాల్లో సర్వత్రా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కారణమెంటన్నది పక్కన పెడితే గ్రామాల్లో ఇల్లకు,గ్రామాల్లో వీదుల్లో కరెంట్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో రెండు విద్యుత్ సబ్ స్టేషన్ లున్నాయి.రెండు సబ్ స్టేషన్



పరిధిలో 29 గ్రామ పంచయతీల్లో గల 38గ్రామాలకు విద్యుత్ సరఫరా లేక ప్రజలు విద్యార్థులు,అంతే కాకుండా కేజీ బీవీ,మడ్డువలస బీ అర్ అంబేద్కర్ గురుకుల కాలేజీ విద్యార్ధులకు నీరు లేకఇబ్బందులు పడుతున్నారు. ఈరెండుకాలేజీలకు విద్యుత్ సరఫరాలేక పోవటం వల్ల మంచినీటి మోటార్లుపనిచేయక పోవటంతో మంచినీటి కోసంఇబ్బందులు వర్ణతీతంగా ఉన్నాయి. పాలకొండ నుండి వస్తున్న ప్రధానలైన్33 కేవి ఫాల్ట్ వల్లసరఫరా నిలిచి నట్లుసంభందిత సిబ్బంది సమాచారం.

## ప్రజాదరణచూసి ఓర్వ లేకనే తప్పుడు కేసులు,అరెస్టులు

**కక్ష సాధింపు రాజకీయలు ఎన్నాళ్లు !**

వంగర,అక్టోబర్18(మేజర్‌న్యూస్)రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీకి పెరుగుతున్న ప్రజాదరణను చూసిఓర్వలేకనే చంద్రబాబు తదితర దేశం నాయకులపై తప్పుడు కేసులు పెట్టించి,జైల్లో పెట్టించి, మహనీయుడు చంద్ర బాబు నాయుడు ను ఇబ్బందుల్లో ఇరికించారని తెలుగు దేశం నాయకులు మండిపడ్డారు.మాజీ ఏఎంసీ మాజీ చైర్మెన్,తెలుగు దేశంపైల వెంకట రమణ,రాజాం నియోజక వర్గ తెలుగు దేశం పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షు గంటపద్మ, సీనియర్ దేశం నాయకులు మాజీ మండల పార్టీ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు బెజ్జిపురపు త్రినాదులు, లెంక సింహాలు, గంటెడ అప్ప ల నాయుడు మండిపడ్డారు.జగన్ చేస్తున్నఅక్రమాలకు,దోపిడీ విధానాలు,దౌర్జన్యంపాలన,అభివృద్ధి నిరోదకుడైన జగన్ రెడ్డి,ప్రభుత్వంపై ప్రజల్లో తిరుగు బాటు మొదలైందని వారు ధ్వజమెత్తారు. రాష్ట్రంలోఇలాంటి పాలన కు ప్రజలు విసిగి ప్రజల్లో తిరుగు బాటు మొదలైందనివారు తీవ్ర విమర్శలుగుప్పించారు.రానున్నఎన్నికల్లో చిత్తుగా ఓటమి భయంతో తప్పులు చేయని,14 ఏల్లు ముఖ్య మంత్రిగా చేసి అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన ఆయన్ను, జగన్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు చేపట్టి రాజకీయంగాఎదుర్కొనే దమ్ములేక అధికారులు అడ్డుపెట్టుకొని నీతి,నిజాయతీకి మారుపేరైన మా నాయకుడు చంద్రబాబు నాయుడు పై అక్రమకేసులు,అరెస్టులు వైసీపీ ప్రభుత్వం చేయిస్తుందనివారు మండిపడ్డారు. నీతి, నిజాయతీపరులురాష్ట్ర అభివృద్ధి ప్రదాత,చంద్ర బాబు నాయుడు,తెలుగు దేశం పార్టీ వారి పై అక్రమంగా వేధింపులకు పాల్పడికేసులు,బెదిరింపులతో ఎన్నాలిలా రాజకీయాలు చేస్తారని వీరు జగన్ రెడ్డి పై తీవ్రస్థాయిలో ధ్వజ మెత్తారు. రాష్ట్రంలోచంద్ర బాబు నాయుడు, నారాలోకేస్‌తదితరులు పర్యటిస్తున్నప్పుడు వస్తున్న జనాలును, తెలుగుదేశం పార్టీకి పెరుగు తున్న జనాదరణ చూసి,ఓటమి భయంతో వైసీపీ ప్రభుత్వం జగన్ రెడ్డికి భయంపట్టుకుందన్నారు,దీంతో ఎటువంటి తప్పు చేయని,మచ్చలేని మణిహారం పై,అధికారదాహంతో, జగన్ మోచేతి నీల్లు తాగు తున్న అధికారులు తో తప్పుడు కేసులు బానా యిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేసున్నారని మండిపడ్డారు.యెటువంటి తప్పు చేసినట్లుగత 40 రోజులుగా ఎటువంటి తప్పును బయట పెట్టని జగన్‌రెడ్డి అధికార దాహంతో తప్పు చేస్తున్నారని వారు మండిపడ్డా న్నారు.అక్రమ కేసులుపెట్టించిన జగన్ రెడ్డి,పెట్టిన అధికారులుఅందరూ మూల్యం చెల్లించు కోక తప్పదనివారు ధ్వజమెత్తారు.రాష్ట్రాన్ని జగన్ రెడ్డి పూర్తిగా నాశనం చేశారని ధ్వజమెత్తారు. పరిపాలన చేత కాని ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అదోగతి పట్టేశారని, ఎక్కడా రోడ్లు కానీ, ఎటువంటిఅభివృద్ధి చేయలేదనిఆయన పై విమర్శలు గుప్పించారు.నాడు జైలు కి పోయాడు - కాంగ్రెస్ మీదకి తోసేశాడనీ, కత్తి పెట్టి పొడిపించు



కున్నాడు అభిమాని మీదకి తోసేశాడనీ ధ్వజమెత్తారు. బాబాయిని చంపారు - చెల్లి మీదకి తోశాడనీ ఆరోపణలు గుప్పించారు.చేస్తున్న అరాచకాలు - వాలెంటీర్స్ మీదకి తోసేస్తున్నారని అభివృద్ధి శూన్యం కరోనా మీదకి తోశాడని వారు మండిపడ్డారు. రోడ్లు లేవు, పరిశ్రమలు లేవు వీటిని కేంద్రం మీదకి తోశాడనీ, పోలవరం ప్రాజెక్టు నుపూర్తిచేయలేక కేంద్ర మీదకితోసేస్తున్నాడని ధ్వజ మెత్తారు.క కరెంట్ ఇవ్వలేక పోయినా ఎ నిమిది పర్యాయాలు పెంచి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పుడొచ్చి ఇంకోసారి ఓట్ వెయ్యండి నెనేంటో చూపిస్తా అంటున్నాడనీ అవన్నీదోపిడీ,దొంగ నాటకాలని వారు విరుచుకుపడ్డారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ ఏ ఒక్క ఆధారం లేకుండా ఆయనను 40రోజులుగా జైల్లో ఉంచారని మండిపడ్డారు.ఆయన నిరంతరం రాష్ట్ర విద్యార్థుల, నిరుద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసే వారన్నారు.రాష్ట్రంలో జగన్ రెడ్డి గత 2019 ఎన్నికల ముందు రెండు లక్షల జాబ్ క్యాలెండర్ అన్నారు, కనీసం లక్ష ఉద్యోగాలు అయిననూ ఈ ప్రభుత్వం భర్తీ చేయలేదన్నారు. జగన్ రెడ్డి అధికారం చేపట్టిన తరువాత రాష్ట్రంలో ఉన్న కంపెనీలు పోయి నిరుద్యోగులు పక్క రాష్ట్రాలకు వలస వెళ్లిపోతున్నారని ధ్వజ మెత్తారు.ఈ ప్రభుత్వం కక్ష సాధింపు రాజకీయం చేస్తుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగులు,తగిన బుద్ధి చెప్తారని వ్యాఖ్యానించారు. అక్రమంగా అరెస్ట్ చేసిన చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వారి వెంట మరి కొంతమంది పాల్గొన్నారు.

ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి వేదిస్తుందని ప్రజలంతా గమనించి వచ్చే ఎన్నికల్లో వైసిపికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కాగా చంద్రబాబు విడుదల అయ్యేవరకు పోరాటం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలోజిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, తెలుగు యువత అధ్యక్షులు నల్లం శ్రీను,యువ నాయకులు అట్టాడ శ్రీధర్,పంచాది జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణలో ప్రతిభ కనబర్చిన
# పోలీసు డాగ్ హ్యాండ్లర్ జగదీష్
### - విజయనగరం జిల్లా ఎస్పీ ఎం.దీపిక



**విజయనగరం క్రైమ్, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసుశాఖ ఇంటిలిజెన్సు సెక్యూరిటీ విభాగం ఆధ్వర్యంలో మంగళగిరి సి.టి.సి. శిక్షణ కేంద్రంలో తొమ్మిది మాసాల శిక్షణలో విజయనగరం జిల్లాకు కేటాయించిన ట్రాకింగ్ డాగ్ "లవ్ లీ" స్పేర్ హ్యాండ్లర్ బి. జగదీష్ ఉత్తమ ప్రతిభ కనబర్చి, రాష్ట్ర హోంశాఖ మంత్రివర్యుల చేతుల మీదుగా బహుమతిని పొందినట్లుగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక అక్టోబరు 18న తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలకు చెందిన పోలీసు డాగ్స్ మరియు వాటి హ్యాండ్లర్లు మంగళగిరి సి.టి.సి. శిక్షణ కేంద్రంలో 9 మాసాల శిక్షణను ఇటీవల పూర్తి చేసుకొన్నారు. అనంతరం, జిల్లాకు కేటాయించిన ట్రాకింగ్ డాగ్ "లవ్ లీ" మరియు డాగ్స్ హ్యాండ్లర్స్ శిక్షణ ముగించుకొని జిల్లా కేంద్రంకు చేరుకొని, జిల్లా ఎస్పీ ఎం. దీపికను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం. దీపిక తొమ్మిది మాసాల శిక్షణ తీరును, "లవ్ లీ" ఆరోగ్యం, శిక్షణ నైపుణ్యం ను అడిగి తెలుసుకున్నారు. 9మాసాల శిక్షణలో జిల్లాకు చెందిన డాగ్ హ్యాండ్లర్ బి. జగదీష్ "స్పేర్ హ్యాండ్లర్" విభాగంలో విశేష ప్రతిభ కనబర్చి, ట్రోఫీని రాష్ట్ర హోంశాఖ మంత్రివర్యులు శ్రీమతి తానేటి వనిత గారి చేతుల మీదుగా ట్రోఫీ ని అందుకున్నారన్నారు. ప్రతిభ కనబర్చిన డాగ్ హ్యాండ్లర్స్ బి. జగదీష్ మరియు జె. కిషోర్ కుమార్ లను జిల్లా ఎస్పీ ఎం. దీపిక అభినందించి, రివార్డును అందజేసారు. డాగ్ 'లవ్ లీ' ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, క్రమానుగుణం వైద్య పరీక్షలు నిర్వహించాలని డాగ్ హ్యాండ్లర్లు జిల్లా ఎస్పీ ఎం. దీపిక సూచించారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టరు ఎన్. గోపాల నాయుడు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీలపై కక్షసాధిపు చర్యలకు
# పాల్పడుతుండటం వైసీపీ ప్రభుత్వానికి తగదు
### టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకులు



**యలమంచిలి, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** బీసీలపై కక్షసాధిపు చర్యలకు పాల్పడుతండటం వైసీపీ ప్రభుత్వానికి తగ దని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకులు అన్నారు. బుధవారం హరిపురంలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించి రంగనాయకులు మాట్లాడారు వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిననాటి నుంచి బీసీలను అణగద్రొక్కడే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ప్రభుత్వ వైఫ ల్యాలను, ప్రజా వ్యతిరేఖ విధానాలను ప్రశ్నించే బీసీ నేతలుపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అక్రమ కేసులు బనాయిస్తూ పోలీసుల చేత ఇబ్బందులు పెట్టిస్తుండటం బాధాకరమన్నారు. ప్రజాస్వా మ్యాన్ని ఈ ప్రభుత్వం పూర్తిగా తుంగలోకి తొక్కిందని ఆయన ఆరోపించారు. రాజ్యాంగ బద్ధంగా పాలన చేయకుండా అరాచకపాలన సాగిస్తూ రాష్ట్ర ప్రజలను అందకారంలోకి నేట్టేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. వైసీపీ ప్రభుత్వం తీరుపై విసుగు చెందిన ప్రజలు తెలుగుదేశం పార్టీ పాలన కోసం ఎదరు చూస్తున్నా రన్నారు. రాష్ట్రభవిష్యత్తు, విజనరీ అయిన చంద్రబాబుకు ప్రజలు బ్రహ్మర ధం పడుతుండటంతో భయంతో దుర్మార్గంగా వైసీపీ ప్రభుత్వం పలు వ్యవస్థ లను అడ్డుపెట్టు కొని ఎటువంటి ఆధారాలు చూపకుండా అక్రమ కేసులు బనాయించి జైలుపాలు చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం తీరును చూసి ప్రజ లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇటువంటి దుర్మార్గ పాలన చేస్తున్న పాలకుకు జగన్ మాకొద్దని, చంద్రబాబే మాకు కావాలని ఆయనను ముఖ్యమంత్రిని చేసుకొని రాష్ట్రాన్ని కాపాడుకుంటామని ప్రజలు ఆశతో ఎదు రు చూస్తున్నారన్నారు. మచ్చలేని వ్యక్తి ప్రపంచంలో తెలుగువారు గర్వి చగ ద్గ గొప్ప నాయకుడు చంద్రబాబు నాయుడని, ఆయనని వైసీపీ ప్రభు త్వం ఏమి చేయలేదని, కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. వైసీపీ పత నానికి రోజులు దగ్గరపడ్డారని, మూలముళ్ళు సర్దుకొని ఆపార్టీ పాలకు లు ఇళ్ళకు చేరడం తధ్యమని, ఆరోజులు దగ్గరలోనే ఉన్నాయని టీడీపీ రాష్ట్ర నే త కార్యదర్శి రంగనాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎన్ఎన్జు, ధూళి అప్పారావు పాల్గొన్నారు.

# 51వ వార్డులో జగనన్న సురక్ష మెడికల్ క్యాంప్



**మద్రిపాలెం, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** ప్రతి పేదవాడికి ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి రూపకల్పన చేశా రని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కే.కే రాజు అన్నారు. ఈ మేరకు జీవీఎంసీ 51వ వార్డు పరిధి మాధవస్వామి కళ్యాణ మండపంలో బుధవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఐసిడిఎస్ స్టాల్స్ ను పరిశీలించారు.

# బాబుతో నేను కార్యక్రమంలో అశోక్ గజపతి రాజు



**విజయనగరం టౌన్, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా బుధవారం సాయంత్రం "బాబుతో నేను" కార్యక్రమంలో భాగంగా పి.డబ్ల్యు.డి. మార్కెట్ లో 1 టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా "బాబుతో నేను" కరపత్రాల పంపిణీ కార్యక్రమం విజయనగరం నియోజకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులుపూసపాటి అశోక్ గజపతి రాజు పాల్గొని ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ.వి.పి.రాజు, పట్టణ పార్టీ అధ్యక్షుడు ప్రసాదుల వర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఆల్తి బంగారుబాబు, మండల పార్టీ అధ్యక్షుడు బొద్దుల నరసింగ రావు, ప్రధాన కార్యదర్శి గంటా పొలినాయుడు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడమే
# జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం
### డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



**విజయనగరం బ్యూరో, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** ప్రజలకు ఆరోగ్య సేవలను మరింత చేరువ చేసేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించి అమలు చేస్తుందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని కమ్మ వీధి ప్రాంతంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన ప్రతి శిబిరాన్ని పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. శిబిరానికి విచ్చేసిన ప్రజలతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత సరళతరమైన ఆరోగ్య సేవలు అందుతున్నాయన్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ కూడా చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఆరోగ్య సేవలను కూడా విస్తృత పరిచేందుకు ప్రజల వద్దకే ఆరోగ్య సేవల కార్యక్రమాలను తీసుకొచ్చినట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొని అవసరమైన వైద్య సేవలు పొందాలని సూచించారు.స్థానిక కార్పొరేటర్ గుజ్జల నారాయణరావు మాట్లాడుతూ నగరంలో ఇప్పటివరకు ఏడు చోట్ల జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు జరిగాయని ఎనిమిదవ శిబిరం తమ డివిజన్లో జరుగుతోందని చెప్పారు. ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి వైద్య సేవలను పొందుతున్నారన్నారు. ఉచిత మందుల పంపిణీ మాత్రమే కాకుండా అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు కూడా జరిపేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఎంతో ఉపయోగంగా ఉండే ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అందుతున్నాయన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ ప్రసాద్ రావు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే కార్మికులకు బోనసులు..



**విశాఖపట్నం, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** రైల్వే కార్మికులకు కేంద్ర ప్రభుత్వం బోనసులను ప్రకటించింది. ఈ సందర్భంగా ఆల్ ఇండియా ఓ బి సి రైల్వే ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పెద్దిరెడ్డిల రాజశేఖర్ ప్రభుత్వాన్ని కృతజ్ఞతలు తెలిపారు. 78 రోజుల బోనస్ వస్తుందని అందరూ ఎదురు చూశారని కానీ కొంత మొత్తంలోనే బోనసలు రావడం కొంత నిరాశ గురయ్యావని తెలిపారు.

# ఆకట్టుకున్న సురభి శ్రీ కృష్ణ లీలలు నాటిక ప్రదర్శన

**అనకాపల్లి, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** స్థానిక గవరపాలెం రైతు భారతి హాల్ లో సురభి వారి శ్రీ కృష్ణ లీలలు నాటక ప్రదర్శన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీ కామాక్షమ్మ అమ్మవారి దసరా నవరాత్రుల మహోత్సవ భాగంగాఉత్సవ కమిటీ చైర్మన్ కోటిపల్లి శ్రీను ఆధ్వర్యంలో ముత్తుర్తి సూర్యారావు శ్రీనివాసరావు ఆర్థిక సహకారంతో ఈ నాటకం నిర్వహించారు.

శ్రీకృష్ణ లీలలు రచయిత పండిత బళ్ళారి కే సుబ్రహ్మణ్య శాస్త్రి, కథా సారాంశం: దేవతలంతా కలిసి శ్రీమహావిష్ణువుని ప్రార్థించుగా అందులో భూదేవి వచ్చి కంసుడు చేయనున్న దురాగాదాలను చెప్పి విలపించగా, శ్రీ మహావిష్ణువు త్వరలోనే నేను భూలోకమున దేవకీదేవి అష్టోగర్భమున జన్మించి వ్రేపల్లెగా యశోదా దేవి ఇంట పెరిగి, త్వరలో కంసుని వధించెదను అని చెప్పి పంపివేయును. తర్వాత కంసుడు తన చెల్లిని దేవకిని వసుదేవునికి ఇచ్చి వివాహం గావించి, వసుదేవునింట దేవకీకి పుట్టబోవు అష్టమ గర్భం వలన తనకు మరణం కలుగునని తెలిసి, దేవకి వసుదేవులను కారా గృహమున బంధించెను, ఒక శుభముహూర్తమున శ్రీ మహా విష్ణువు శ్రీకృష్ణుని దేవకి గర్భమున జన్మించి వసుదేవుని ఇచ్చే రేపల్లెకు గొనివచ్చి యశోద ముద్దులు పట్టిక పెరుగుచుండును. బాల్యమున శ్రీకృష్ణుడు యాదవులు ఇంట వెన్న దొంగతనం చేయుట, యమునా నదిలో దూకి కాళీయుని గర్వం అణచివేయుట, గోపాలురతో ఆటలాడుతూ గోపికల కలహములతో యశోదా దేవి శ్రీకృష్ణ దండించగా విశ్వరూపమున నోరు తెరిచి బ్రహ్మాండమును నా తల్లికి చూపించును. ఆ తర్వాత అక్రురుడు వచ్చి తన మేనమామ ధనుర్ యాగం చేయున్నాడని, తనను తొడ్కొని తెమ్మనమనిచెప్పగా శ్రీకృష్ణుడు అక్రూరునితోమధురకు బయలు దేరి తన మేనమామ అగు కంసుని వధించి తన తల్లిదండ్రులకు చెర విడిపించడంతో కథ సుఖాంతమైంది. అంతకుముందు వైసిపి పార్లమెంట్ పార్టీ పరిశీలకులు దాడి రత్నాకర్ నాటక నిర్వాహకులు సంతోష్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శౌంఠ్యాణ సతీష్, కోశాధికారి తణుకు రవి, పట్టణ సంఘం అధ్యక్షులు కోటిపల్లి జేజిబాబు, కార్యదర్శి కొమ్మోజు గోవిందరాజు, కోశాధికారి పొన్నాడ నరసింహ చారి, అడ్వైజర్ కడియం శివాచారి, పందూరి సత్యనారాయణ ఉత్సవ కమిటీ సభ్యులు పొన్నాడ లచ్చబాబు, అకోజు వాసు , పెదపాటి గిరి , గొల్తి అప్పారావు , ద్వారపూడి కృష్ణ , పెదపూడి రమేష్ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు ఆరోగ్య రక్ష

**ఆరోగ్య సురక్షలో 421 కేసులు పరిష్కారం..**

వెరకముడిదాం,అక్టోబరు18(మేజర్‌న్యూస్) జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలందరుకు "ఆరోగ్య రక్ష" అని జిల్లా వైయస్సార్ పార్టీ



మాజీ ప్రధాన కార్యదర్శి బూర్లె. నరేష్ కుమార్, వైయస్సార్ మండల పార్టీ అధ్యక్షులు కోట్ల. వెంకటరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు తాడ్డి వేణుగోపాలరావు అన్నారు. బుధవారం కొర్లాం గ్రామ పంచాయతీలో జరిగిన జగనన్న "ఆరోగ్య సురక్ష," గడప గడపకు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజల కోసం వైయస్సార్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో నిర్వహిస్తున్న "ఆరోగ్య సురక్ష" ను ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కొర్లాం గ్రామంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం అధికారులు ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను పరిశీలించారు. కొర్లాం గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ఐదుగురు సభ్యులతో కూడిన డాక్టర్ల బృందము వైద్య సేవలను అందించారు. ఈ వైద్య శిబిరంలో ఒక గైనకాలజిస్ట్,ఒక అప్తమాలిస్టు ముగ్గురు జనరల్ ఫిజీషియన్లు పాల్గొన్నారు. డాక్టర్ వినోద్ వర్ధన్ రెడ్డి జనరల్ ఫిజీషియన్ శిబిరంలో 80 కేసులు, డాక్టర్ కె విజయలక్ష్మి గైనకాలజిస్ట్ శిబిరంలో 41 కేసులు, డాక్టర్ అనిల్ రామకృష్ణారెడ్డి జనరల్ ఫిజీషియన్ 160 కేసులు, బి రమేష్ అప్తమాలజిస్ట్ 90 కేసులు. డాక్టర్ అజయ్ కుమార్ జనరల్ ఫిజీషియన్ 140 కేసులు ఓ.పి చూసి అవసరమైన మందులను పంపిణీ చేశారు. వీరితోపాటు కొర్లాం ఎం ఎల్. హెచ్. పి ప్రశాంతి ఎ.ఎన్. ఎం రామలక్ష్మి, చెల్లాపురం ఎం ఎల్ హెచ్ పి పావని పాల్గొన్నారు. జగనన్న "ఆరోగ్య సురక్ష" ప్రత్యేక అధికారి, మండల రెవెన్యూ అధికారి విజయభాస్కర్ పర్యవేక్షణలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సరయ్యవలస సురేష్ కుమార్ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని కొనసాగించారు.

**కొర్లాం లో గడప గడపకు మన ప్రభుత్వం**

కొర్లాం లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల సమస్యలను తెలుసు కుంటూ సమస్యలు ఉంటే పరిష్కరించాలని అధికారులకు వైయస్సార్ పార్టీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి నరేష్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు కోట్ల వెంకటరావు మాజీ మండల పార్టీ అధ్యక్షులు తాడ్డి వేణుగోపాలరావులు అధికారులకు సూచించారు. జగనన్న రాసిన లేఖను చూపిస్తూ



ప్రతి కుటుంబం నాలుగున్నర ఏళ్లలో పొందిన లబ్ధిని గణాంకాలతో వివరించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళలా ముందుకు సాగుతున్నారని ముఖ్యమంత్రి అధికారం చేపట్టిన నాటి నుండి నేటి వరకు ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. సంక్షేమ పాలన దిశగా పనిచేస్తున్న వైఎస్సార్ ప్రభుత్వం మరలా గెలిపించుకోవాల్సిన బాధ్యత ఆవశ్యకత అవసరము ప్రజలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కొర్లాం గ్రామపంచాయతీ వైఎస్ఆర్ పార్టీ నాయకులు బూర్లె సురేష్, మజ్జి వెంకటి జమ్ము భాస్కరరావు రామస్వామి కళ్యాణం శ్రీనివాసరావు గొర్లె తవిటినాయుడు సర్పంచలు దేవా, ఈశ్వరరావు, యస్ రమేష్ ,వెంకన్న , తమ్మి నాయుడు, సరిది రమేష్ సత్య నారాయణ తదితరలు పాల్గొన్నారు.

# ఆరోగ్య సురక్షతో అందరికీ వైద్య సేవలు-ఎంపీపీ సురేష్ ముఖర్జీ

వంగర,అక్టోబర్18(మేజర్‌న్యూస్)జగనన్నఆరోగ్య సురక్ష తో అందరికీ, ఇంటింటికి వైద్య సేవలు అందజేయడం జరుగుతుందని ఎంపీపీ ఉత్తరవల్లి .సురేష్ ముఖర్జీఅన్నారు.బుధ వారం నాడు మండలం మద్దువలస గ్రామంలో



నిర్వహించిన జనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ సురేష్ ముఖర్జీ ప్రారంభించారు.ఈసందర్భాంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు వైద్య సేవలు అందరికీ అందించాలన్న సంకల్పంతో నే ఈ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారన్నారు. గ్రామాల్లో ఇంటింటికి వైద్యులను పంపించి వైద్య సదుపాయాలు కల్పించారని అన్నారు.ఈ ఆరోగ్య సురక్ష కార్యక్రమం పూర్తి స్థాయిలో విజయవంతం అవుతోందని అన్నారు.ప్రజలంతా గ్రామాల్లో నిర్వహిస్తున్న సురక్ష కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా వైద్య శిబిరాన్ని,అంగన్వాడీస్టాల్స్ ను ఎంపీపీ సురేష్, ముఖర్జీ పరిశీలించారు. ముందుగా ఆ గ్రామంలో 328 మందిని వైద్యులు సిరికి జ్యోతి,ఈశ్వరరావు,సీహెచ్వో చొక్కాపురామారా రావులు పరిశీలించారు.ఇందులో 37 మందికి కేటరాక్టు పరీక్షలు చేశారు.పరీక్షలు చేసినవీరికి అవసరమైన మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ ఇ వో మిరియాల నర్సింగరావు,గంట తవిటమ్మ, హెల్త్ అస్సిటెంట్ వెంకన్న డిప్యూటీతహ శీల్దార్ బి.సుందరరావు ఎంపిడిఓ శశిబూషనరావు, పంచాయతీ ఆఫీసర్ గొబ్బూరి విజయ్ కుమార్, సర్పంచ్ ప్రతినిధి బూరాడ వెంకట్రావు, అంగన్వాడీకార్యకర్త, వైఎస్ఆర్సీపీ నాయకులు, వైద్య శాఖ సిబ్బంది, ఆశ వర్కర్లు అంగన్వాడి కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, పంచాయతీ సెక్రెటరీ వలంటీర్లు, పాల్గొన్నారు.

## 480కి వైద్య పరీక్షలు

తెర్లం,అక్టోబర్18(మేజర్‌న్యూస్)మండలంలో గలవి.చిన్నయ్యపేట గ్రామ సచివాలయ పరిధిలోగల పాములవలస ఎం.బి. వలస చుక్క వలస చిన్నయ్య పేట వెంకటాపురం గ్రామాలనుంచి విచ్చేసిన రోగులకు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు బుధవారం విజయవంతంగా జరిగింది. వైస్ ఎంపీపీ చేపిన సత్యనారాయణ పర్యవేక్షణలో తాసిల్దార్ రత్నకుమార్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య పరీక్షలు ఏర్పాట్లు సంతృప్తికరంగా చేశారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా ఆటో వాహనాల ద్వారా రోగులను తెప్పించి వైద్యం కోసం సకల ఏర్పాట్లు ఆయా గ్రామ సర్పంచులు తీసుకున్న శ్రద్ధ చూపిన చొరవ అభినందనీయం .కొంతమంది రోగులు ఇంటిదగ్గర



ఇచ్చిన స్లిప్పులు గాని ఆధార్ కార్డు లేకున్నా అలాంటి వారికి కూడా వైద్య సేవలు అందించారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు లో మిమ్ స్ నుంచి వైద్య నిపుణులు డాక్టర్ మౌనిక డాక్టర్ సౌజన్య డాక్టర్ కే మాధవి ఆయుష్ డాక్టర్ శెట్టి శ్రీనివాసరావు డాక్టరు వెంకటేష్ లు ఏ విభానికి చెందిన రోగులకు చికిత్సలు అందించారు.అలాగే డాక్టర్ విజయ ప్రియ జనరల్ సర్జన్ తనిఖీలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఇదిలఉండగా బా డంగి ఐసిడిఎస్ సిడి పివో రాజ్య లక్ష్మి ఆదే నుసారం నేమాలాం సెక్టార్ సూపర్వైజర్ వెంకటలక్ష్మి.కే. తెర్లాం సెక్టార్ సూపర్వైజర్ ఉషారాణి లు అంగన్వాడి స్టాల్ ఏర్పాటు చేసి చిరుధాన్యాలు వైయస్సార్ మహాపోషణ వైయస్సార్ వంటకాలు తయారు చేసుకుని ప్రదర్శన ఏర్పాటు చేసి రోగులకు అవగాహన కల్పించారు. విచిన్నయ్యపేట సచివాలయం పరిధిలో గల 5అంగన్వాడి కార్యకర్తలు అమారపు సుజాత కే.లక్ష్మి దివ్య భారతి మినీ అంగన్వాడీ కార్యకర్త రాధ అవ గాహన కల్పించిన వారిలో ఉన్నారు. అలాగే జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు ను ఎంపిపి ఉమా లక్ష్మి ఎంపీడీఓ ఎస్ రామకృష్ణ లు వచ్చి ఏర్పాట్లు పైనచూసి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వారితో పాటు పంచాయితీ సెక్రటరీ లు కే. అప్పల నాయుడు రమణ వీఆర్వో గణపతి తెర్లాం పె రుమాలి పీ. ఎచ్.సి ల వైద్య సిబ్బంది సి.హెచ్. ఓ. పుష్పాలత సూపర్ వైజ్ ర్ శ్రీనివాస రావు సచివాలయం ఉద్యోగులు ప్రజాప్రతినిధులు చప్పఈశ్వర రావు చప్ప ఈశ్వర రావు ఛింత ఆదినారాయణ అలుగుబిల్లి వేణు తదితర నాయకులు అధికారులు అనధికార లు వాలెంటీర్లు ఆశావర్కర్లు హరిత రాయబారులు తదితరులు పాల్గొన్నారు.

## అరికతోట లో పాలురికి ఘనస్వాగతం...



రామభద్రపురం, అక్టోబర్ 18 (మేజర్‌న్యూస్)మండల పరిధిలోని ఆరికతోట్ గ్రామంలో బుధవారం జనసెన రాష్ట్ర కార్యనిర్వహన కర్యదరి బాబు పాలురుకి ఘనస్వాగతం పలికారు.. మండల జనసేనా నాయకులు కనకాల శ్యామ్..అల్లు రమేష్ ఆధ్వర్యం లో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాటలు ఆడుతూ గ్రామాలు లో జన సేనకు మంచి ఆదరణ వస్తుంది అని అన్నారు.రాష్ట్ర %శీ% ను అన్ని రంగాలు లో అభివృద్ధి చేయాలి అంటే పవన్ కళ్యాణ్ నాయకత్వం ఎంతైనా అవసరం ఉందని అన్నారు.. యువత... రైతులకు,పేదలకు సేవచెయ్యటమే జేనసేన ముఖ్య ఉద్దేశం అని అన్నారు.ఈ కార్యక్రమం లో వందలాది జెనసేన కార్యకర్తలు..టీడీపీ నాయకులు కునిసెట్టి భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు బియ్యం పంపిణీ...

వంగర,అక్టోబర్18(మేజర్‌న్యూస్)ఎట్టకేలకు నిత్యవసరసరుకుల్లో భాగంగా బియ్యం పంపిణీ మొదలయ్యింది.ప్రతీ నెలలో ఆనెల ఫస్ట్,రెండవ తేదీల్లో బియ్యం,తదితర నిత్యవసర సరుకులు పంపిణీ చేసేవారు.అక్టోబర్ నెలకు సంబంధించి అన్ లైన్ సిస్టమ్స్ (సర్వర్) పనిచేయక పోవటం వల్ల ఇంత వరకూ బియ్యం పంపిణీ చేపట్ట లేదు. ఈ నెలకు సంబంధించి పంచదార పంపిణీచేపట్టటం లేదు.పంచదార ఇంత వరకూ రాకపోవటంతో పంపిణీ చేయటం లేదు.అంతేకాకుండా కందిపప్పుగత కొన్ని నెలలుగా వైటు కార్డు హొల్డర్లకుపంపిణీ చేయటం లేదు. కంది పప్పు రాకపోవటంతో ఇంతవరకూ ప్రభుత్వం సరఫరా చేయక పోవటం తో కార్డు దారులకు కందిపప్పుసరఫరా చేయటం లేదని తెలిసింది.నవంబర్ నెల నుండి కందిపప్పుపంపిణీ చేపట్ట నున్నట్లు అధికారుల సమా చారం.ప్రస్తుతం కంది పప్పు మార్కెట్ లో రూ.180 నుండి రూ 200 లు పలుకు తుంది. ప్రభుత్వం సక్రమంగా సరుకులు పంపిణీ చేపట్టకపోవడంతో కార్డు హొల్డర్స్ బయటన కొని తినలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.

## వల్లూరు, మాల్యాడలో బాబుతో నేను



నెల్లిమర్ల,అక్టోబర్18(మేజర్‌న్యూస్):వల్లూరు,మల్యాడగ్రామాల్లో బాబుతో నేను కార్యక్రమం జరిగింది.బుధవారం టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు అక్రమ అరెస్టుకు నిరసనగా జిల్లా సీనియర్ నాయకులు సువ్వాడ రవి శేఖర్ ఆధ్వర్యంలో నియోజక వర్గం ఇంఛార్జి కర్రోతు బంగార్రాజు ముఖ్య అతిథిగా చంద్రబాబు అక్రమ అరెస్టు పై కర పత్రాల ద్వారా అవగాహన కల్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ చంద్ర బాబు పై వైసిపి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి వేదిస్తుందని ప్రజలంతా గమనించి వచ్చే ఎన్నికల్లో వైసిపికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.కాగా చంద్రబాబు విడుదల అయ్యేవరకు పోరాటం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలోజిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు ,టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, తెలుగు యువత అధ్యక్షులు నల్లం శ్రీను, యువ నాయకులు అట్టాడ శ్రీధర్ , పంచాది జగన్నాధం తదితరులు పాల్గోన్నారు.

## బొత్స, వై.విలకు ఆత్మీయ పలకరింపు

నరసన్నపేట అక్టోబర్ 18 (మేజర్ న్యూస్): ఇచ్ఛాపురం నుండి సాయంత్రం నరసన్నపేట పట్టణం మీదుగా శ్రీకాకుళం వైపు వెళ్తున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, మాజీ టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి లను నరసన్నపేట సత్యవరం జంక్షన్ వద్ద పార్టీ శ్రేణులతో కలిసి ఆత్మీయంగా పలకరించి శాలువులతో సత్కరించిన మాజీ ఉప ముఖ్యమంత్రి నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణ దాస్. ఈ కార్యక్రమంలో నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళీధర్, ,డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు , సుడా ఛైర్మెన్ ప్రతినిధి కోరాడ గుప్తా, నరసన్నపేట మేజర్ పంచాయితీ సర్పంచ్ బూరల్లి శంకర్, వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## కొత్తమ్మ తల్లిని దర్శించుకున్న జనసేన నాయకులు



కోటబొమ్మాళి, అక్టోబర్ 18, మేజర్ న్యూస్:కోటబొమ్మాళి లో ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం, శ్రీ. శ్రీ. శ్రీ క్రొత్తమ్మ తల్లి వార్షిక మహోత్సవ జాతర కార్య క్రమంలో ఆలయ అధికారులు స్వాగతన%శీ%తరం ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వారి ఆశీర్వాదం తీసుకున్న టెక్కలి నియోజవర్గ ఇంచార్జ్ శ్రీ కణితి కిరణ్, ఆముదాలవలస ఇంఛార్జి శ్రీ పెడా డ రామ్మోహన్ ,ఎచ్చర్ల నాయకులు భూపతి అర్జున్, బొంతు విజయకృష్ణ, దన్నాన ఈశ్వర్ ,భాస్కర్, కోటబొమ్మాళి మండల అధ్యక్షుడు ఇలపండ రమేష్ , అట్టాడా శ్రీధర్ గవరయ్య, కుమారస్వామి,అబోతు వెంకటరమణ,గడ్డాయ్ భాస్కర్, వినోద్, శ్రీను, ప్రశాంత్ , ,ఎంపీటీసీ అభ్యర్థులు,సర్ప%శీ%చ్ అభ్యర్థులు, మరియు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## కృష్ణ తేజ ఆధ్వర్యంలో బ్లడ్ వింగ్

నరసన్నపేట అక్టోబర్ 18 (మేజర్ న్యూస్): రక్త దాతలుగా పేరు నమోదు చేసుకుని అవసరమైనప్పుడు రక్తదానం చేయాలనుకునే వారి కోసం "బ్లడ్ వింగ్ "ను (స్టూడెంట్ ఫెడరేషన్ అండ్ సర్వీస్ ఆర్గనైజేషన్ ) ఎస్ ఎఫ్ ఎస్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసినట్లు ముద్దాడ కృష్ణ తేజ తెలియజేశారు. రక్త దాతలు ప్రాణదాతలు, సమయానికి రక్తం అందించడం ద్వారా మరొకరికి ప్రాణం పోసిన వారవుతారు. అందువల్ల రక్తం అవసరమైన వారి కోసం వెంటనే స్పందించేందుకు రక్త దాతలు తమ పేరు, బ్లడ్ గ్రూపు, ఫోన్ నెంబరు తమ వద్ద నమోదు చేసుకుంటే రక్తము ఇంకొకరికి అవసరమైనప్పుడు సమాచారం అందించడం జరుగుతుందని, తద్వారా ఆపదలో ఉన్న వారికి ఆదుకునే అవకాశం, సమయాభావం లేకుండా కలుగుతుందని, నిండు ప్రాణాన్ని నిలబెట్టే అవకాశం మనకు లభిస్తుందని రక్తదాతలు తమను ఫోన్ నెంబర్ 90009 51525 ద్వారా సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కృష్ణ తేజ విజ్ఞప్తి చేశారు.



## ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా..

**-ప్రజల ముంగిటికే మెరుగైన వైద్యం**

**-మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్**

నరసన్నపేట అక్టోబర్ 18 (మేజర్ న్యూస్):నరసన్నపేట మండలం మడపాం గ్రామంలో బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రజల ముంగిటికే మెరుగైన వైద్యాన్ని అందించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 63 రకాల వైద్య పరీక్షలు, 112 రకాల మందులు పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రజలందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని కృష్ణదాస్ సూచించారు. ఈకార్యక్రమంలో నరసన్నపేట మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు, మండల అధికారులు, డాక్టర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# పొనుటూరు కేంద్రంగా వంశధారలో ఇసుక దోపిడీ

**-పొనుటూరు ఇసుక రీచ్ కు ఎటువంటి అనుమతులు లేవు**

**-ఒడిశా కు భారీ గా తరలిస్తున్న ఇసుక**

కొత్తూరు,అక్టోబర18(మేజర్న్యూస్) కొత్తూరు మండలం పొనుటూరు గ్రామం వద్ద ఇటీవల భారీగా ఇసుక అక్రమ రవాణా సాగుతోంది. రోజు కు సుమారువంద నుంచి 150 ట్రాక్టర్లు వరకు



ఇతర ప్రాంతాలకుతరలిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. ఇసుక తరలింపుకు ఎటువంటి అనుమతులు లేవు. ఇసుకఅక్రమ రవాణా గుట్టు చప్పుడు కాకుండా భారీ ఎత్తునఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు.బహిరంగంగాట్రాక్టర్ కు మూడు వేల రూపాయలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వివిస్తున్నాయి.అధికారికంగానే ఇసుక తరలి స్తున్నట్లు ప్రజలకు నమ్మించేందుకుఅక్రమ రవాణా ముసుగులో నకిలీ బిల్లులు ఇస్తున్నట్లు సమా చారం. గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు సిండికేట్ గా ఏర్పడి ఇసుక దోపిడీజరుగు తున్నట్లు బయట పడింది.సిండికేటైన గ్రామస్తుల్లో విభేదాలు రావడంతో అక్రమ రవాణాబయట పడింది.అక్రమ వ్యాపారులు రోజుకు రెండు నుంచి మూడు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు విన్పిస్తున్నాయి.యస్ ఇ బి,పోలీస్ శాఖలు ఉన్నా ఇసుక దోపిడీ నిరాటం కంగాసాగుతుండడం గమనార్హం. ఇంత భారీ ఎత్తున ఇసుక త్రవ్వకాలు జరుగుతున్నా సచివా లయ సిబ్బంది ఉన్నతాధికా రులకు తెలియ జేసిన దాఖలాలు కన్పించడం లేదు. ఈ విషయం పై తహసీల్దార్ యం చక్రవర్తి దృష్టికి తీసుకొని రాగ పొనుటూరు గ్రామం వద్ద ఇసుక త్రవ్వకాలకు



ఎటువంటి అనుమతులు మంజూరు చేయలేదని ఇసుక త్రవ్వకాలు జరిపితే చర్యలు తీసుకొంటా మనివెల్లడించారు. యస్ ఇ బి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర రావు వద్ద ప్రస్థావించగా కొత్తూరు మండ లంలో ఆకులతంపర, నివగాం రీచ్ లకు తప్ప వేరే చోట్ల ఎక్కడ ఇసుక త్రవ్వకాలకు అనుమతులు లేవన్నారు.

## కంబకాయ లో "బాబుతో నేను "...

నరసన్నపేట,అక్టోబర్ 10 (మేజర్ న్యూస్):నరసన్నపేట మండలం కంబకాయ గ్రామంలో "బాబుతో నేను" కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రజా వేదిక రచ్చ బండ కార్యక్రమంలో పాల్గొని చంద్రబాబు అక్రమ అరెస్టు ప్రజలకు వివరించిన మాజీ శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని, అభివృద్ధి లేకుండా రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నేడుతున్నారని, నరసన్నపేట నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులను నిలిపివేసి నియోజకవర్గ అభివృద్ధికి అడ్డంకి కలిగించారని రాబోయే తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నిలిచిన అభివృద్ధి పనులను పూర్తిచేసే అవకాశం తనకు కల్పించాలని రమణమూర్తి అన్నారు. తెలుగుదేశానికి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక అక్రమ కేసులు బనాయించి చంద్రబాబుని రిమాండ్ లో ఉంచారని, కక్షపూరిత కేసులన్నీ తొలగిపోయి చంద్రబాబు కడిగిన ముత్యంలా వస్తారని, రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని రమణ మూర్తి వక్కాణించారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు, కంబకాయ గ్రామపంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.



# జగనన్న సురక్షను ప్రజలందరూ వినియోగించుకోండి

**స్థానిక శాసన సభ్యురాలు రెడ్డి శాంతి**

మెలియాపుట్టి అక్టోబర్ 18 మేజర్ న్యూస్) ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలందరూ వినియోగించుకోవాలని పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి అన్నారు. బుధవారం మెలియాపుట్టి మండలం బాణాపురం గ్రామ సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని వారు సందర్శించారు. వైద్య ఆరోగ్యశాఖ ఏర్పాటు చేసిన వివిధ విభాగాలు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి వారి సమస్యలు నయం అయ్యేదాకా ప్రభుత్వమే చికిత్య మందులు పంపిణీ చేస్తుందని ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే రాష్ట్రం బాగుంటుందని ప్రజారోగ్యంపై జగన్మో హన్ రెడ్డి పూర్తి బాధ్యత తీసుకోవాలని ఆలోచనతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ప్రభుత్వ ఆసుపత్రిలో ఇప్పటికీ గ్రామాల్లోకి వెళ్లి వైద్య సేవలు అందజేసే విధంగా స్పెషలిస్టు వైద్యులను కూడా ఏర్పాటు చేయడం జగన్మోహన్ రెడ్డి గొప్పతనం అని అన్నారు. పూర్తిస్థాయిలో వైద్య



ఆరోగ్య శాఖ సిబ్బంది గ్రామాల్లో పర్యటించి ప్రతి ఒక్కరూ హెల్త్ ప్రొఫైల్ ను తయారు చేసి వారికి కావలసిన వైద్యాన్ని అందజేసి వారిని ఆరోగ్యవం తులుగా తయారు చెయ్యడమే ధ్యేయం అన్నారు. వైయస్సార్ కంటి వెలుగు ద్వారా వృద్ధులకు కళ ్లద్దాలు పంపిణీ చేశారు. అనంతరం మహిళా శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శనశాలను పరిశీలించారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమం చేశారు. ప్రతి ఒక్కరూ వైద్య శిబిరాలకు వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో పి. చంద్రకుమారి, తాసిల్దార్ పి.సరోజినీ, డాక్టర్ గ్రీష్మ, డాక్టర్ హేమంత్ లక్ష్మి, డాక్టర్ అలేఖ్య, డాక్టర్ పావని, ఎంఈఓ 2 మల్లారెడ్డి పద్మనాభం, ఎంపీపీ ప్రతినిధి బైపోతు ఉదయ్ కుమార్, జెడ్పిటిసి గూడ ఎండయ్య, పిఎసిఎస్ అధ్యక్షులు ఉర్లానా బాలరాజు, మండల కన్వీనర్ పల్లి యోగి, కరణం శశిభూషణ్ రెడ్డి, పోలాకి జై ముని రావు, స్థానిక సర్పంచ్ పెద్దింటి చంద్రరావు, వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు, వైకాపా నేతలు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో యూనివర్సిటీ గుర్తింపు తీసుకురావాలి

**నేషనల్ యోగాకి ఎంపికైన విద్యార్థులను అబినందించిన ఐఐఐటి డైరెక్టర్ ఆచార్య జగదీశ్వర్ రావు**

శ్రీకాకుళం మేజర్ న్యూస్ అక్టోబర్ 18: జాతీయ స్థాయిలో యూనివర్సిటీ గుర్తింపు తీసుకురావాలి అని ఐఐఐటి డైరెక్టర్ ఆచార్య జగదీశ్వర్ రావు అన్నారు. రాజీవ్ గాంధీ యూనివర్సిటీ విద్యార్థులు నేషనల్ యోగాఎంపికైన సందర్భంగా ఐఐఐటి డైరెక్టర్ ఆచార్య జగదీశ్వర్ రావు అబినందించారు. పశ్చిమగోదావరి జిల్లా బీమవరంలో జరిగిన రాష్ట్ర స్థాయి యోగా పోటీలలో విజయం సాధించిన ఐఐఐటి విద్యార్థులు ను అబినందించారు. డిసెంబర్ 27, 28 తేదీల్లో పచ్చిమ బెంగాల్లో జరగనున్న జాతీయ యోగా పోటీలలో హాజరు అవుతారు. రాజీవ్ గాంధీ యూనివర్సిటీ విద్యార్థులు జాతీయ యోగా పోటీలో ఇ. భరత్ సాయి 3వ స్థానం (నేషనల్), పి . రజిత 4వ స్థానం వై . నళిని 6వ స్థానం, %వీ%. విజయ్ 6వ స్థానం, పి .తవిటి నాయుడు 7వ స్థానం, వి. మనోజ్ తరుణ్ 9వ స్థానం, కె .నరసింగరావు 10వ స్థానం సాధించిన వీరు జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ చూపించి విజయం సాధించి రాజీవ్ గాంధీ యూనివర్సిటీకి ప్రథమ స్థానం కైవసం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఓ.ఎస్.డి సుధాకర్ బాబు, పరిపాలన అధికారి మునిరామకృష్ణ, డీన్ కోర్లమోహన్ కృష్ణ చౌదరి, ఫైనాన్స్ ఆఫీసర్ సల్లా ఆసిరినాయుడు,యోగా విబాగపతి డాక్టర్ ఈశ్వరరావు,యోగా అధ్యాపకులు అర్చన,ధనంజయ రావు వెల్ఫేర్ డీన్ గేదెల రవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# రాజరాజేశ్వరి దేవిగా కన్యకా పరమేశ్వరి

## 200మంది మహిళలతో దిశా గౌరీ పూజలు



విశాఖపట్నం, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్ : కురుపాం మార్కెట్‌లోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం రాజరాజేశ్వరి దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారని ఆలయ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆరిశెట్టి దినకర్, గ్రంధి రామకృష్ణారావులు ఓ ప్రకటనలో తెలిపారు. తెల్లవారుజామున మూలవిరాట్‌కు పాలు, పెరుగు, గంధం, తేనె వంటి 108 రకాల ద్రవ్యాలు, పండ్ల రసాలతో దేవికి ప్రత్యేక అభిషేకం చేయించారు. వివిధ రకాల పూలతో పాటు 108స్వర్ణ పుష్పాలతో నివేదన గావించారు. ఆస్థాన మండపంలో సుమారు 200మంది మహిళలతో ప్రధాన అర్చకులు ఆర్‌బీబీ కుమార్ శర్మ సామూహిక దిశా గౌరీ పూజలు జరిపించారు. భక్తులకు అవసరమైన పూజా సామగ్రిని దేవస్థానమే ఉచితంగా అందజేసిందని, మధ్యాహ్నం భోజన ప్రసాదం సమకూర్చినట్టు ఆలయ సంఘం కోశాధికారి సుగ్గు శివకుమార్ తెలిపారు.

అమ్మవారికి కీర్తనలు

బుధవారం సాయంత్రం ఆలయ మండపంలో ప్రత్తి విజయ గౌరీ..భక్తి సంగీతం, సాయి భారతి కూచిపూడి నాట్య అకాడమీ వారిచే కీర్తనల కార్యక్రమాన్ని కడు రమ్యంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్లు పూసర్ల సురేష్ కుమార్, సుగ్గు అరుణ్ కుమార్, దోమా వెంకట సతీష్ కుమార్, కంకటాల సతీష్‌తో పాటు దేవస్థాన మహిళా విభాగ సభ్యులు కట్టమూరి ప్రసన్న, కుంచం సత్యవతి, పి. సుజాత, ఎస్.శైలజ తదితరులు ఎవరికీ ఇబ్బందుల్లేకుండా చేశారు. గురువారం ధనలక్ష్మి రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

# విలువలు పాటిస్తే యువతకు భవిత

## అక్షయపాత్ర ఫౌండేషన్ అధ్యక్షులు ప్రభు భక్తదాస



విశాఖపట్నం,విశాఖపట్నం, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్ : యువత విలువలు పాటిస్తూ ఉన్నత వ్యక్తిత్వంతో ఆదర్శంగా నిలవాలని, తద్వారా ఉజ్వల భవిష్యత్తుకు అవకాశం ఉంటుందని అక్షయ పాత్ర ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ ప్రభు భక్తదాస సూచించారు. గీతం విశ్వవిద్యాలయంలోని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ విభాగం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. మనిషిలో రావణుడు వంటి రాక్షస ప్రవృత్తి ఉంటుందని, అది జీవితంలో ఎదగకుండా అడ్డు పడుతుందన్నారు. ఆ ప్రవృత్తిని సంహరించి, విజయం సాధించడమే దసరా పండగ అంతరార్థం అన్నారు. డీన్ ప్రొఫెసర్ రాజా ఫణిపప్పు మాట్లాడుతూ భారతీయ సంప్రదాయాలు మంచిని ప్రోత్సహించడం, విలువలు పాటించడం, సమాజ హితాన్ని కోరుకోవడం గురించి చాటుతాయన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో%--% ఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ షంషుద్దీన్ షేక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

# ఉత్సవాల్ని గాలికొదిలేస్తున్న ప్రభుత్వం!

విశాఖపట్నం,విశాఖపట్నం, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్ : హిందూ ఉత్సవాలు, పండగల్ని ఏపీ ప్రభుత్వం గాలికొదిలేస్తోందని ఏపీ సాధుపరిషత్ అధ్యక్షులు శ్రీనివాసానంద సరస్వతి స్వామీజీ ఆరోపించారు. తిరుపతిలోని బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులు పడిన ఇబ్బందుల్ని దృష్టిలో పెట్టుకొన్కైనా విజయవాడలోని కనకదుర్గమ్మ నవరాత్రి ఉత్సవ ఏర్పాట్లపై దృష్టి పెట్టలేకపోయిందన్నారు. హిందూ ఆలయాల డబ్బును ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలకు వినియోగించేస్తోందని మండిపడ్డారు. నేతలకే దేవుడి దర్శనాలు చేయిస్తూ అధికార పార్టీ నాయకులు హడావుడి చేస్తూ, భక్తుల్ని మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. హిందువుల్ని ఈ ప్రభుత్వం అన్ని విధాలా ఇబ్బందులు పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు

# దూకుడు పెంచిన సీపీ

## పీఎస్‌ల ఆకస్మిక తనిఖీ-తప్పు చేసిన వారికి సస్పెన్షన్ బహుమతి

## చార్జిమెమోలతో కొరడా-ట్రాఫిక్ క్రమబద్ధీకరణపైనా దృష్టి



విశాఖపట్నం, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్ : విశాఖ పోలీస్ కమిషనర్ డాక్టర్ రవిశంకర్ అయ్యనార్ దూకుడు పెంచారు. సీపీగా ఆయన బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నగర పోలీస్ శాఖను ప్రక్షాళన చేస్తూ వచ్చారు. పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీలు చేపట్టడమే కాకుండా విజిబుల్ పోలీసింగ్‌కు కూడా ఆయన ప్రాధాన్యం ఇస్తున్నారు. సిబ్బంది అలసత్వం, అవినీతి ఆరోపణలొచ్చిన వారిపై తక్షణం వేటు వేస్తున్నారు. దీంతో ఇప్పటి వరకు మొక్కుబడిగా విధులు నిర్వహించేందుకు అలవాటు పడిన సిబ్బంది గుండెల్లో ఆయన రైళ్లు పరిగెట్టిస్తున్నారు.

**నెలరోజుల వ్యవధిలోనే..**

సీపీగా రవిశంకర్ గత నెల 14న బాధ్యతలు చేపట్టారు. నెలరోజుల వ్యవధిలోనే ఐదుగురిపై చర్యలు చేపట్టారు. మరో ఇద్దర్ని ఆర్మ్‌డ్ రిజర్వుకు పంపించారు. అంతేనా..వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాల్ని పరిశీలించి వాటి రికార్డుల్నీ చూశారు. పద్మనాభం పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక నిమజ్జనం సందర్భంగా అశ్లీల నృత్యాలు జరిగితే పట్టించుకోలేదనే కారణంతో సీఐ సన్యాసి నాయుడుతో పాటు ఆ రోజు రాత్రి డ్యూటీలో ఉన్న హెడ్ కానిస్టేబుల్‌కు కూడా సీపీ చార్జిమెమో ఇచ్చారు. అనంతరం విశాఖ నగరంలో చోరీలు, మహిళలపై వేధింపుల నియంత్రణకు విజిబుల్ పోలీసింగ్ పేరుతో పోలీసులంతా ఉదయం, సాయంత్రం కచ్చితంగా రోడ్లపైనే విధులు నిర్వహించాలంటూ ఆదేశించారు. స్టేషన్‌లో సెక్షన్ బాధ్యతలు చూసేందుకు ఒక కానిస్టేబుల్, ఒక హోంగార్డు మాత్రమే ఉండాలని స్పష్టం చేశారు. విజిబుల్ పోలీసింగ్ సమయంలో రద్దీ ప్రాంతాల్లో వాహనాల తనిఖీలు, అనుమానితుల్నిట గుర్తించి విచారించాలని సూచించారు. దీనివల్ల చైన& స్నాచింగ్‌లు, గంజాయి రవాణాకు అడ్డుకట్ట పడుతుందన్నది సీపీ భావన. విజిబుల్ పోలీసింగ్ ఎలా జరుగుతుందనేది ఏరోజుకారోజు స్టేషన్ల వారీ నిఘా పెట్టి నివేదిక ఇవ్వాలని ఎస్బీ సిబ్బందిని ఆదేశించారు. దీంతో పోలీసుల్లో మరింత బాధ్యత పెరిగింది.

ట్రాఫిక్ రద్దీపై కసరత్తు

నగరంలో ట్రాఫిక్ విపరీతంగా పెరిగింది. నెలకు కనీసం 9వేల కొత్త వాహనాలు రోడ్లపై పరుగులు తీస్తున్నాయి. దీంతో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, రోడ్డు ప్రమాదాల నివారణకు సీపీ ప్రత్యేక దృష్టి సారించారు. ఒకవైపు నేర నియంత్రణతో పాటు మరోవైపు ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు అనుసరించాల్సిన వ్యూహాల అమలుకు ఉన్నతాధి కారులతో బృందాల్ని ఏర్పాటు చేశారు. ప్రధాన ప్రాంతాలు, జంక్షన్లలో ట్రాఫిక్ పరిస్థితులను డీసీపీ-1 కె. శ్రీనివా సరావు, డీసీపీ-2 కె.ఆనందరెడ్డి, ఏడీసీపీలు మద్దిలపాలెం, గాజువాక, ఇతర ప్రాంతాల్లో పర్యటిస్తూ ట్రాఫిక్ సిబ్బందికి సీపీకి తగిన సూచనలు చేశారు. ఉదయం, సాయంత్రం సమయాల్లో అనేక ప్రాంతాల్లో ట్రాఫిక్ ఎక్కువగా ఉంటోంది. ఉద్యోగులు, విద్యార్థులు ఆఫీస్‌లు, కాలేజీలకు వెళ్లే సమయంలో సహజంగానే రద్దీ ఏర్పడుతోంది. ఈ పరిస్థితుల దృష్ట్యా ట్రాఫిక్ క్రమబద్ధీకరణతో పాటు మరోవైపు రోడ్డు ప్రమాదాల నివారణపైనా సీపీ కసరత్తు ప్రారంభించారు. గతంలో జరిగిన రోడ్డు ప్రమాదాల తీరును పరిశీలించారు. ఆయా ప్రాంతాల్ని బ్లాక్ స్పాట్లుగా గుర్తించి అక్కడ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయిస్తున్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవని డీసీపీ%--%2 ఆనందరెడ్డి స్పష్టం చేశారు.

# 'మంకీస్ ప్లే ల్యాండ్'ను ప్రారంభించిన మేయర్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్, అక్టోబర్ 18: పిల్లల్లో వినోదం, విజ్ఞానం కోసం ప్లే ల్యాండ్ అవసరం అని మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అభిప్రాయపడ్డారు. బుధవారం ఆమె ఎండాడ సమీప శ్రీనివాస నగర్‌లో నిర్వాహకురాలు మీనా ఏర్పాటు చేసిన మంకీస్ ప్లే ల్యాండ్‌ను, తూర్పు వైసీపీ సమన్వయకర్త, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇక్కడ వినోదం, విజ్ఞానానికి సంబంధించి ఎన్నో పరికరాలున్నాయన్నారు. అందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# పండగొస్తోంది..జీతాలియ్యన్నా!

## బాబు హాయంలో పండగల ముందే జీతాలు

## ..ఇప్పుడు మాత్రం బతిమాలుకోవాల్సి వస్తోంది

## ఏపీ ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి గంటా ట్విట్టర్‌లో మండిపాటు



విశాఖపట్నం, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్ : చంద్రబాబు హయాంలో దసరా, దీపావళి, రంజాన్ లాంటి పండగలొస్తే వారం ముందే జీతాలిచ్చేసేవారని, జగన్ హయాంలో మాత్రం బతిమాలుకోవాల్సి వస్తోందని మాజీ మంత్రి, విశాఖ ఉత్తర ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దుయ్యబట్టారు. జగనన్నా పండగొస్తోంది..మా జీతాలన్నా..మమ్మల్ని కరుణించన్నా అనే రోజులొచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. అమ్మో ఒకటో తేదీ అన్నది పాత మాట అని, ఇప్పుడు ఆ తేదీనే మర్చిపోయిన రోజులొచ్చాయన్నారు. రాష్ట్ర విద్యావంతులంతా ఆలోచించాలని, విజన్‌కు ఉన్న విలువ..విధ్వంసం తెచ్చే వినాశనం మధ్య తేడాల్ని గుర్తించాలని కోరారు. 2024లో ఈ రాష్ట్ర భవిష్యత్‌కు మీరే దిక్సూచి కావాలని, ముందుండి రాష్ట్రాన్ని రక్షించాలంటూ ట్విట్టర్ వేదికగా విద్యావంతుల్ని గంటా కోరారు. అరుదేవైసీపీ అధికారంలోకి వచ్చాక ఒకటో తేదీన జీతాలు పడిన సంఘటనలు అరుదేనని గంటా ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఉద్యోగుల జీతాల అంశమై ఒకటో తేదీ ఉదయాన్నే జీతం మెసేజ్‌తో ఫోన్ టంగ్‌న మోగేదని, పెన్షన్‌దీ అదే లెక్కని గంటా గుర్తు చేశారు. జగనన్న వచ్చాక ఈ లెక్క మారిపోయిందని, జీతం ఎప్పుడు వస్తుందో తెలియడం లేదని, ఏ తేదీన వస్తుందో చెప్పలేకపోతున్నారని, అంతా అయోమయం జగన్మయంగా మారిపోయిందని గంటా పేర్కొన్నారు. నెలనెలా ఈఎంఐలు ఎలా చెల్లించాలో తెలియక ఉద్యోగులు లబోదిబోమంటున్నా పట్టించుకునే నాథుడే లేకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. 2019 నుంచి జరగకూడని నష్టమే జరిగిందని, ఏపీ ఉద్యోగుల పరిస్థితి కక్కలేక, మింగలేని పరిస్థితి ఉందన్నారు. రాష్ట్ర విద్యావంతులంతా ఈ విషయాన్ని మరో సారి ఆలోచించాలని, విజన్‌కు ఉన్న విలువ, విధ్వంసం తెచ్చే వినాశనం ఏంటో అర్థం చేసుకోవాలని కోరారు. 2024లో మన రాష్ట్ర భవిష్యత్‌కు విద్యావంతులే దిక్సూచిలా మారి రాష్ట్రాన్ని రక్షించాలన్నారు.

# గాయానికి మించిన ప్రమాదం..ట్రామా!

## అధిక శాతం గాయాలకు కారణం రోడ్డు ప్రమాదాలే

## వరల్డ్ ట్రామా డే సందర్భంగా డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు సూచనలు

విశాఖపట్నం, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్ : ప్రపంచ వ్యాప్తంగా నిత్యం జరుగుతున్న ప్రమాదాల కారణంగా ఎంతోమంది గాయపడడం, అంగవైకల్యం పొందుతుండడం మనకు తెలిసిందే. అయితే గాయం అంటే కాలిన గాయం, కింద పడిపోవడం, రోడ్డు ప్రమాదాలు, భూ కంపాల్లాంటి ప్రకృతి విపత్తుల వల్ల శరీరానికి జరిగే హానినే శరీర గాయాలంటారు. ప్రపంచ వ్యాప్తంగా గాయాలకి ప్రధాన కారణం మాత్రం రోడ్డు ప్రమాదాలేనని వైద్య నిపుణులు చెబుతున్నారు. వరల్డ్ ట్రామా డే సందర్భంగా ప్రజా వైద్యులు, ది పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ కన్వీనర్ డాక్టర్ సురేష్‌బాబు కుప్పిలి పలు సూచనలు చేశారు.

**ట్రామా అంటే..**

ప్రమాదాలతో పాటు ఆకస్మికంగా ఎదురయ్యే ఒక అపాయకర సంఘటననే ట్రామా అంటారు. భారత్‌లో ఏటా 15లక్షల మంది గాయాల కారణంగా మృతి చెందుతున్నారని అంచనా. అదే విధంగా ప్రపంచ వ్యాప్తంగా నిత్యం ఈ పరిస్థితిపై పౌరుల్లో అవగాహన పెంచి తక్షణ గాయాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల్ని తెలియజేసేందుకే ఏటా ట్రామా డే జరుపుతాని సురేష్ బాబు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనల్ని పాటించకపోవడం, రోడ్లు బాలేకపోవడం, హెచ్చరికలు పాటించకపోవడం, వాహనం నడిపేటప్పుడు మొబైల్ మాట్లాడడం, నిద్ర /మద్యం మత్తులో వాహనాలు నడపడం, కంటిన్యూగా డ్రైవింగ్ చేయడం, విశ్రాంతి తీసుకోకుండా నడపడం, వాహనాల నిర్వాహణ సరిగా లేకపోవడం కారణంగా బళ్లను నడపడం, బ్రేక్ వ్యవస్థ పాడవ్వడం, లైటింగ్, టైర్లు పాడవ్వడం, గతుకుల రోడ్ల కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని వైద్యులు చెబుతున్నారు.

**ఇదిగో నివారణా మార్గం**

రోడ్ల నిర్వాహణపై ప్రత్యేక శ్రద్ధ పాటిస్తే ప్రమాదాల్ని నివారించొచ్చని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అదే విధంగా రహదారుల వెంట ట్రామా సెంటర్లను ఏర్పాటు చేయడం అధికశాతం ప్రాణాల్ని కాపాడుకోవచ్చని, వాహనాల్లో ప్రాథమిక చికిత్స బాక్సులేర్పాటు చేయించాలని, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో ప్రజల్లో చైతన్య తెప్పించాలని నిపుణులు సూచిస్తున్నారు.